సంపుటి : 78 సంచిక : 03 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు కార్తిక శుద్ధ త్రయోదశి
వెల : ₹20/-
03-09 నవంబర్ 2025



## డేటా భారత్





## కేరళ హిందూ దేవాలయాలలో 'ఎర్ర' బందిపోట్లు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

# అయ్యప్ప సన్నిధానంలో రాష్ట్రపతి ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన నాలుగు రోజుల కేరళ పర్యటనలో భాగంగా అక్టోబర్ 22న శబరిమల పర్వతక్షేత్రంపైన కొలువైన అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఆమె తలపైన ఇరుముడిని ధరించి, పవిత్రమైన 18 మెట్లను అధిరోహించి మూలవిరాట్టును చేరుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. శబరిమలను సందర్శించిన తొలి మహిళా రాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా వినుతికెక్కారు.





# కుటుంబ విలువలే భారతీయతకు ప్రాణాధారం

వేల సంవత్సరాలుగా కుటుంబ విలువలే సనాతన ధర్మానికి భారతీయతకు ప్రాణాధారంగా నిలుస్తున్నాయని, ప్రపంచంలో అత్యంత పురాతనమైనటువంటి సంస్కృతి భారతీయులది అని సనాతన ధర్మానికి మూలాధారమైనటువంటి చెంచు గిరిజన తెగ సామూహిక వివాహాలకు హాజరవ్వడం పట్ల చాలా సంతోషంగా ఉందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. వనవాసి కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో అక్టోబర్ 26న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట, చంద్రారెడ్డిగార్డెన్‌లో జరిగిన చెంచు సామూహిక వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రసంగించారు.

జిష్ణుదేవ్ ప్రసంగిస్తూ వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఒకేసారి 108 జంటలకు వివాహాలు జరపడం చాలా గొప్ప సమాజ కార్యమని అన్నారు. దేశవ్యాప్తంగా పరిషత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాయని భవిష్యత్తులో మరింతగా సేవలు విస్తరించాలని తెలిపారు.

హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలోని చెంచులకు సంప్రదాయబద్ధంగా సామూహిక వివాహాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని, కుటుంబ విలువలకు ప్రాధాన్యమిస్తూ సుఖసంతోషాలతో జీవించాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాధవి మాట్లాడుతూ తాను ఈ ప్రాంత బిడ్డనేనని, తనది పదర మండలం ఉడిమిళ్ల స్వగ్రామం, తన ప్రాంత చెంచులు తన బిడ్డలని, వారి వివాహ వేడుకలకు హాజరవ్వడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తనకు ఆడపిల్లలు లేరని ఇక్కడ వచ్చినటువంటి చెంచుబిడ్డలు అందరూ తన సొంత బిడ్డలని వారికి ఏ కష్టం వచ్చినా తనకు తెలపాలని కోరారు. పరిషత్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో జరిగే మరిన్ని కార్యక్రమాలకు తాను తప్పకుండా హాజరవుతానని అన్నారు. నారాయణపేట జిల్లా అంబాత్రేయ క్షేత్ర పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ స్వామి ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ అమ్మవారి ఆశీస్సులతో దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని, ధర్మాన్ని ఎన్నడూ విడువ రాదని ఆ ధర్మమే ఈ వివాహ బంధానికి మూలాధారమని ప్రబోధించారు. పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన 108 చెంచు జంటల సామూహిక వివాహ వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, అశేష ప్రజానీకం స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. పాలమూరు విభాగ్ సంఘచాలక్ ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోండి భాషలో 'సుందరకాండ' ఆవిష్కరణ

రామాయణం ఈ జాతి మొత్తానికి ఆరాధనీయ గ్రంథమని మరొకసారి రుజువైంది. గోండి భాషలో తొడసం కైలాస్ చేసిన రామాయణ అనువాదంలోని సుందరకాండ భాగాన్ని అక్టోబర్ 26న మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన భారీ సాంస్కృతిక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. వనవాసీ కల్యాణాశ్రమం ఈ కార్యక్రమం నిర్వహించింది. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కైలాస్ తెలుగు లిపితో గోండి భాషలోకి అనువదించారు. గోండి భాషలో సుందరకాండకు ఆయన పెట్టిన పేరు 'శోభత కాది'. ఇది 37 పాటల సమాహారం. ఈ పనిని ఆయన 45 రోజులలో పూర్తి చేశారు. కైలాస్ పియానో వాద్య నిపుణులు కూడా. ఎంఎస్ రామారావు గానం చేసిన సుందరకాండ ఆయనకు ఎంతో ప్రేరణ కలిగించింది.



Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**విడి ప్రతి రూ.20**

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532 5, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

అర్హులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలి. చట్టబద్ధంగానే ఓటింగ్ జరగాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి రక్షణ. ఈ ధ్యేయంతో సాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రెండో దశకు కేంద్ర ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. ఈ శుభ వార్తను అక్టోబర్ 27న కేంద్ర ఎన్నికల సంఘం దేశానికి తెలియచేసింది. తొలిదశలో బిహార్‌లో ఎస్ఐఆర్‌ను దిగ్విజయంగా పూర్తి చేశారు. కాంగ్రెస్, ఆర్‌జేడీ, కమ్యూనిస్టులు, డీఎంకే ఇతర అమాంబాపతు రాజకీయ పార్టీలు ఇందుకు ప్రతిబంధకాలు కల్పించాలని చూసినా, కోర్టుల జోక్యంతో బిహార్‌లో ఎస్ఐఆర్ పూర్తయి, ఇప్పుడు ఎన్నికలు కూడా జరగబోతున్నాయి.

రెండవదశలో తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఎస్ఐఆర్‌ను ఎన్నికల సంఘం చేపట్టబోతున్నది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, చత్తీస్‌గఢ్, గోవా, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలు అండమాన్ నికోబార్, పుదుచ్చేరి, లక్షద్వీప్‌లలోను ఎస్ఐఆర్ కొన్ని రోజులలోనే ప్రారంభం కాబోతున్నది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల సవరణ కార్యక్రమం చేపడతారు. డిసెంబర్ 9న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్టు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలియచేశారు. అస్సాంలోను ఈ సవరణ చేపట్టవలసి ఉన్నది. కానీ అక్కడ పౌరసత్వానికి సంబంధించి కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉంటాయి. ఈ పౌరసత్వ గుర్తింపు ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. కాబట్టి అక్కడ ఈ పని వాయిదా పడింది. రెండోదశ చేపట్టిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తారు. మొత్తం 51 కోట్ల మంది ఓటర్లు ఈ సవరణ ప్రక్రియ పరిధిలోకి వస్తారు. వచ్చే సంవత్సరమే శాసనసభ ఎన్నికలకు వెళ్లబోతున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరిలలో కూడా ఎస్ఐఆర్ చేపట్టబోతున్నారు. ఆ మూడు రాష్ట్రాలు కూడా ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగానే ఉన్నాయి.

బీజేపీ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఐఆర్ ప్రక్రియ కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించడం లేదు. ఇది 1951 నుంచి అమలవుతున్నది. 1952లో జరిగిన

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు కార్తీక శుద్ధ త్రయోదశి**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

**కేరళ హిందూ దేవాలయాలలో 'ఎర్ర' బందిపోట్లు**

ధారావాహిక నవల

**గణపతిదేవుడు**

– మత్తి భానుమూర్తి



20లో

ప్రత్యేక వ్యాసం

**కార్తీక పున్నమి దీపం ముక్తికి సోపానం**



26లో

# జాగృతి

## సంపాదకీయం

మొట్టమొదటి సాధారణ ఎన్నికల కోసం దీనిని చేపట్టారని అనుకోవాలి. అంటే అంతకు ముందు జరిగిన ఓటర్ల నమోదును ఆనాడు కూడా సవరించారనే అర్థం. ఆ ప్రకారం స్వతంత్ర భారతదేశంలోనే ఎనిమిది పర్యాయాలు ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ జరిగింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం దీనిని దాదాపు అన్ని విపక్షాలు వివాదాస్పదం చేశాయి. కానీ ఇది రాజ్యాంగం నిర్దేశించిన ప్రక్రియ. అర్హులకు ఓటు హక్కు స్థిరపరచడం, అనర్హులను జాబితాల నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యమని ఎన్నికల కమిషన్ ఆది నుంచి చెబుతూనే ఉన్నది.

## ఎస్ఐఆర్ రెండోదశ

కానీ భారత విపక్షాల వైఖరికి కుక్క తోక కంటే వంకర ఎక్కువ. రాజకీయ పార్టీ వలె కాకుండా రాజకీయ నిరుద్యోగుల ఆవాసంగా ఉన్న కాంగ్రెస్ ఎస్ఐఆర్ విషయంలో మితిమీరి రగడ సృష్టించే ప్రయత్నం చేస్తున్నది. ప్రథమ దశలో మాదిరిగానే రెండో దశలోను రగడ సృష్టికి ప్రయత్నం చేసే సూచనలే కనిపిస్తున్నాయి. తొమ్మిది రాష్ట్రాలలో, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఓట్ చోరీకి ఎన్నికల సంఘం మళ్లీ సన్నాహాలు చేస్తున్నదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పవన్ ఖెరా అప్పుడు నోరు పారేసుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అయితే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమంటూ కాంగ్రెస్ పాటకే వంత పాడుతున్నారు. బీజేపీకి సాయపడే క్రమంలోనే ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను చేపడుతోందని స్టాలిన్ తేల్చి పారేశారు.తొలిదశ ఎస్ఐఆర్ వేళ బిహార్‌లో మహిళలు, మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీల ఓట్లను అడ్డంగా తొలిగించేశారని ఆయన ఆరోపణ. మరి దీని పై కోర్టుకు ఎందుకు వెళ్లలేదు? మొదట ఎన్నో డాంబికాలు పలికినా ఎస్ఐఆర్ ఆగదని తెలిసిన తరువాత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్క కలం పోటుతో 500 మంది అధికారులను బదలీ చేశారు. వీరంతా టీఎంసీ రాక్షస పాలనకు అనుకూలురు. కాబట్టి బదలీ ఉద్దేశం అనూహ్యమేమీ కాదు.

ఎస్ఐఆర్ ప్రజాస్వామ్యానికి జవజీవాలను ఇస్తుంది. రాజ్యాంగం ప్రకారం ఈ దేశ ప్రజాప్రతినిధులను ఎన్నుకునే హక్కు ఎవరికి ఉన్నదో, వారి ఓటు హక్కుకు రక్షణ కల్పించడమే ఎస్ఐఆర్ ధ్యేయం. కానీ కుటుంబ పాలనను స్థిరపరుచుకోవాలన్న కోరికతో, చిరకాలం పదవిలో తిష్ట వేయడమే ధ్యేయంగా ప్రజాస్వామ్యాన్ని చెప్పులా వాడుకుంటున్న ప్రబుద్ధులే ఎస్ఐఆర్ మీద విమర్శలు గుప్పించడం పెద్ద వైచిత్రి. అసలు ఎస్ఐఆర్ ప్రక్రియ మీద తామంతా చేసిన అల్లరి కేవలం తమాషా అని, రకరకాల విన్యాసాలతో బీజేపీని ఇబ్బంది పెట్టడమే తమ ధ్యేయమని, అందులో ఎస్ఐఆర్ వ్యతిరేక అల్లరి ఒకటి మాత్రమేనని స్వరాజ్ ఇండియా పార్టీ పేరుతో బతికేస్తున్న యోగేంద్ర యాదవ్ ఒక ఇంటర్వ్యూలో గుట్టు విప్పేశారు. అయినా వీళ్ల మాటలు జనం నమ్మవలసిన అవసరం ఉందా? టూల్‌కిట్ ముఠా అంతా కలసి ఈ తమాషా సృష్టించారని తేలిపోయింది. అందులో రాహుల్‌ది కీలకపాత్ర. వీళ్లు మాట్లాడుతున్నది అక్రమ వలసదారుల ఓట్ల గురించే. అంటే రోహింగ్యాలు, పాకిస్తాన్ నుంచి చొరబడినవారే. నాడు అంత రగడ సృష్టించి, తీరా ఎన్నికల వేళ బిహార్ వైపు కన్నెత్తి చూడకపోవడం రాహుల్ వంటి చిల్లర నాయకుడికే చెల్లుతుంది. కుటుంబ పాలన, దేశ విచ్ఛిన్నం, వేర్పాటువాదం ఆసరాగా పబ్బం గడుపు కుంటున్న శక్తులు, పార్టీలే ప్రజాస్వామ్య ప్రక్రియ పునరుద్ధరణకు అడ్డు పడుతున్నాయి. దీనిని జాతి గమనించాలి. ఎస్ఐఆర్ రెండోదశ దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించాలి. ★

03 నవంబర్ 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

**మణికా అనే నేను...**

– డా. ఎం. ప్రణతి





| | | |
|---|---|---|
| 'కమల' వికాస విస్తరణలకు వ్యూహాత్మక.. (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| జ్ఞానం ఎలా లభిస్తుంది? (మార్పిజం-శ్రీరామరాజ్యం-8) | - | 18 |
| పసిడి మహా ప్రియం...సామాన్యుడికి తీరని కల (అంతర్జాతీయం) | - | 24 |
| సేవానిరతి... శాశ్వతస్ఫూర్తి (మహిళ) | - | 28 |
| మోహిని చేతికి భిక్షాపాత్ర (గళమెత్తిన గతం) | - | 30 |
| నిబంధనలకు నీళ్లు..గాలిలో ప్రాణాలు (తెలంగాణ) | - | 32 |
| డాక్టర్‌జీ లేఖలు | - | 34 |
| ఫలితమివ్వని గ్రీన్ క్రాకర్స్ (జాతీయం) | - | 38 |
| తెలుగు మహిళా క్రికెట్ దిగ్గజాలకు అరుదైన గౌరవం! (క్రీడ) | - | 42 |
| భయపెట్టబోయి భంగపడ్డ 'థామా'! (సినిమా) | - | 50 |

భారత్ సెక్యులర్ దేశమని రాజ్యాంగం చెబుతుంది. కానీ అక్కడ అధిక సంఖ్యాకులైన హిందువులకు రక్షణ లేదు. వారి విశ్వాసాల పట్ల మైనారిటీలకు మర్యాద లేదు. చిరకాలంగా పాలిస్తున్న రెండు రాజకీయ పార్టీలకు గౌరవం లేదు. ఇక హిందూ దేవీదేవతలకు భద్రత ఎక్కడిది? ఒక మసీదుకో, చర్చ్‌కో నష్టం జరిగితే రాజకీయ పక్షాలు, మీడియా అక్షరాలా వీరంగం వేస్తాయి. ఈ పరిస్థితికి మొదటి కారణం ఇస్లాం మతోన్మాదులు. తరువాతి స్థానం కాంగ్రెస్, కమ్యూనిస్టులదే. ముస్లింలను బుజ్జగిస్తూ ఆ రెండు పార్టీలే గుత్తాధిపత్యంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే హిందువులకు, హిందూ దేవస్థానాలకు కనీస రక్షణ ఉంటుందా? ఆ రెండు పార్టీలు అధికారం దగ్గర మాత్రమే విరోధులు. హిందువుల హక్కులను భగ్నం చేయడంలో దేని రికార్డు దానిదే. ముస్లిం మతోన్మాదం, కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఏలుబడి తిష్టవేసినదే కేరళ అనే దేవభూమి బిరుదాంకిత రాష్ట్రం. అక్కడి రెండు ప్రధాన దేవాలయాలు అయ్యప్ప, కృష్ణుడి దేవాలయాలలో ప్రస్తుతం అధికారంలో ఉన్న సీపీఎం నాయకులు బందిపోట్లతో దీటుగా కోట్లు కోట్లు కొల్లగొట్టారు. బీజేపీ వంటి 'హిందువుల పార్టీ', విశ్వహిందూ పరిషత్ వంటి పోరాట సంస్థ నినాదాలు, ఘోష తప్ప మరెవ్వరూ నోరెత్తడం లేదు.

# కేరళ హిందూదేవాలయాలలో 'ఎర్ర' బందిపోట్లు

కేరళలోని పురాతన ఆలయాలు దేవసం బోర్డు అనే వాటి పరిధిలో ఉంటాయి. దేవసాల చేతిలో గుళ్లు ఉంటే, దేవసాలు ప్రభుత్వం చేతిలో ఉంటాయి. అధికారంలోకి వచ్చిన పార్టీ వీటిని రాజకీయ నిరుద్యోగులతో నింపుతుంది. అందుకే దేవసాలు అవినీతి నిలయాలుగా ఉన్నాయి. ఈ సెప్టెంబర్ 20న శబరిమలై, పంపా తీరంలో కేరళ సీపీఎం అంతర్జాతీయ అయ్యప్ప భక్తుల సదస్సు నిర్వహించింది. కానీ అప్పటికి అయ్యప్ప ఆలయంలో చోటా మోటా సీపీఎం నాయకులు బందిపోట్లను తలపిస్తూ ఆస్తులు కాజేశారు. హిందూ పురాణాలే ఇతివృత్తంగా కళా ప్రదర్శనలు జరగవలసిన దేవాలయ ఉత్సవాలలో ఎర్రజెండాలను ఎగరేసి, సుత్తులూ, కొడవళ్లూ, పిడికిళ్లు చిత్రించిన వేదికల మీద కమ్యూనిస్టు గీతాలను పాడే నీచ సంప్రదాయం ప్రవేశ పెట్టారు.

అయ్యప్ప, గురువాయూర్ ఆలయాలలో తాజాగా బయటపడిన బంగారం, వస్తువులు, పద్దులు, ఏనుగు దంతాల అక్రమాలు దిగ్భ్రాంతి గొలుపుతున్నాయి. ఆ రెండు ఆలయాలలోనే రూ. 25 కోట్లు విలువ చేసే బంగారాన్ని కమ్యూనిస్టుల పాలనలోని దేవస్థానం బోర్డులు, ఉద్యోగులు మేసేశారు. న్యాయస్థానాలు రంగంలోకి దిగితే తప్ప వీటి అసలు రహస్యం బయటకు రాలేదు. శబరిమలై ఆలయంలో జరిగిన బంగారం గోల్‌మాల్ మీద వేగంగా దర్యాప్తు చేయడానికి కేరళ హైకోర్టు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) నియమించింది. శబరిమలై ఆలయంలో దొంగతనం వెనుక పెద్ద కథే ఉంటుందని సాక్షాత్తు కేరళ హైకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. ఇది విస్తృతమైన పెద్ద ప్రణాళికతో చేసిన దొంగతనమని భావించవలసి ఉంటుందని కూడా



అభిప్రాయపడింది. అందుకే ఇంతకు ముందు ఉన్న స్పెషల్ కమిషనర్ పెట్టిన విధానాలను పక్కన పెట్టి కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు సాగే విధంగా ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించింది.

## శబరిమలై బంగారం దోపిడీ

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1200 దేవాలయాలు ట్రావెన్కూర్ దేవసం బోర్డు అధీనంలో ఉన్నాయి. శబరిమలై గుడి బంగారం వ్యవహారం ఏమిటి? గర్భగుడికి ఇరువైపులా ఉండే ద్వారపాలకుల విగ్రహా లకు తాపడం చేయించిన (రాగి మీద) బంగారుపూత ఉండేది. 30 కిలోల 24 కేరెట్ల బంగారంతో ఆ పూత పూశారు. వీటిని మరమ్మతుల పేరుతో బయటకు తీసుకువెళ్లారు. కానీ తిరిగి బంగారుపూత రాగిరే కులు దేవస్థానానికి తిరిగి వచ్చేసరికి 4.5 కిలోలలకు పైగా బంగారు తగ్గినట్టు బయటపడింది. ఇవన్నీ నిబంధనలకు విరుద్ధంగానే జరిగాయి. శబరిమలై స్పెషల్ కమిషనర్, న్యాయస్థానాల అనుమతితో మరమ్మతులు జరగాలి. కానీ ఈ ప్రధాన నియమాన్ని దేవసం ఉల్లంఘించింది. శబరిమలై స్పెషల్ కమిషనర్ సెప్టెంబర్ 10న రాష్ట్ర హైకోర్టుకు ఇచ్చిన ఫిర్యాదు ఇవ్వడంతో ఇవన్నీ బయట పడ్డాయి. ప్రధాన ఆలయం గర్భగుడికి ఇరువైపులా ఉండే పీఠాలు, ద్వారపాలకు లకు చేసిన బంగారు తాపడం రేకులు మరమ్మతు పేరుతో తొలగించారని, ఆ విషయం తనకు తెలియ కుండానే జరిగిందని స్పెషల్ కమిషనర్ ఫిర్యాదులో తెలియచేశారు. అదృష్టం ఏమిటంటే, నీవు వెళ్లి ఈ విషయం అయ్యప్పకు చెప్పుకోమని న్యాయస్థానం అనలేదు. కమిషనర్ ఫిర్యాదుతో హైకోర్టు తనకు తానే దర్యాప్తు ప్రక్రియను ప్రారంభించింది. 2019లో జరిగిన మరమ్మతులనూ, ఇప్పుడు జరిగిన మరమ్మతులలోనూ సరిచూసుకుని తూకంలో వచ్చిన తేడాను గమనించింది. కోర్టు కూడా నిర్ఘాంతపోయేటంత దారుణం బయట పడింది. దర్యాప్తు చేయవలసిందిగా అక్టోబర్ 6న ఇచ్చిన ఆదేశాలలో కోర్టు ఆ విషయం స్పష్టం చేసింది కూడా. మరమ్మతుకోసమంటూ ట్రావెన్కూర్ దేవసం బోర్డు 2019లో రాగి రేకులుగా పేర్కొన్నది. నిజానికి 1999లో ద్వారపాలకుల విగ్రహాలను, పీఠాలను బంగారంతో తాపడం చేశారు. ఎలాంటి శషభిషలు లేకుండా కోర్టు దేవసం బోర్డును నిలదీసింది. బంగారు తాపడాన్ని మీరు రాగిరేకులు మాత్రమే అన్నట్టు రాసి, ఎలా బయటకు పంపారు? ఒక నమ్మదగని స్పాన్సరర్కు ఎందుకు ఇచ్చారు? అసలు ఈ మొత్తం వ్యవహారంలో సరైన రికార్డులు ఎందుకు లేవు? ఇవి కోర్టు వేసిన ప్రశ్నలు. ఆ తరువాతే న్యాయమూర్తి కేటీ శంకరన్ నాయకత్వంలో ఆలయంలో విలువైన వస్తువుల స్థితిగతులపై దర్యాప్తు సంఘాన్ని నియమిస్తున్నట్టు కోర్టు ప్రకటించింది. ఈ మొత్తం అవినీతి వ్యవహారమంతా సీపీఎం పదేళ్ల హయాంలోనే జరిగింది. ట్రావెన్కూర్ దేవసం బోర్డు అధ్యక్షుడు, సభ్యులు అంతా అధికార పార్టీ వారే. అంటే సీపీఎం సభ్యులే. దోపిడీ అయిన బంగారాన్ని కోర్టు



అయ్యప్ప ఆలయంలో బంగారు తొడుగుతో ద్వారపాలకుడి విగ్రహం

నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం కర్ణాటకలోని బళ్లారిలోని ఒక బంగారం దుకాణం నుంచి స్వాధీనం చేసుకున్నది. బంగారం తస్కరణలో దేవసం శాఖ మంత్రి వీఎన్ వాసవన్ హస్తం ఉందని కేరళ బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు.

శబరిమలై ఆలయంలో గర్భగుడికి ఇరువైపులా ఉండే ద్వారపాలకులు, సన్నిధానంలో కొన్ని భాగాలు, శ్రీకోవిల్ ప్రవేశద్వారం, పైకప్పులకు బంగారు తాపడం కోసం 1998లో ఒక దాత విరాళం ఇచ్చాడు. ఆయనే యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ అధ్యక్షుడు విజయ్ మాల్యా. అప్పుడు ఆయన ఇచ్చినది రూ. 18 కోట్లు. అయితే వాటి మీద ఉన్న బంగారం తాపడం సంగతి ప్రస్తావించకుండా రాగిరేకులని రాశారు. రాగి రేకుల మీద పూత రూపంలో ఉన్న ఆ బంగారాన్ని దోచేయడానికే ఇదంతా జరిగింది. బంగారం తాపడం కోసం 30.291 కిలోల బంగారం ఉపయోగించినట్టు ఆ గ్రూప్ తెలియ చేసింది. ఈ తాపడం రేకుల మరమ్మతు పనిని బెంగళూరుకు చెందిన మలయాళీ వ్యాపారవేత్త ఉన్నికృష్ణన్ పుట్టికి అప్పగించారు. ఆదరాబాదరా ఈ పని కోసం, అంటే తాపడం రేకులను మళ్లీ తయారు చేయడానికి తాను చెన్నయ్ లోని స్మార్ట్ క్రియేషన్స్ అనే సంస్థకు అప్పగించానని పుట్టి తెలియచేశాడు. కానీ ఇలా బంగారు తాపడం చేసే సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు ఆ సంస్థ వద్ద లేవు. మరి దానికి ఎందుకు ఎంపిక చేశారు? ఇదే అసలు ప్రశ్న.

ఎవరీ ఉన్నికృష్ణన్ పుట్టి? దేవుడికి ఇంత ద్రోహానికి ఒడిగట్టిన ఈ వ్యక్తి ఒకప్పుడు దేవస్థానం లోని వాడేనంటే నమ్మక తప్పదు. పరికార్మి అనే బాధ్యతను నిర్వహించేవాడు. అంటే ప్రధాన అర్చకుడు (మేల్‌శాంతి) కింద సహాయకులలో చిట్టచివరివాడు. ఇప్పుడు వ్యాపారవేత్త అవతారం ఎత్తాడు. మనీ లాండరింగ్ ఆరోపణలు కూడా ఉన్నాయి. అధిక వడ్డీరేట్లకు రుణాలు ఇస్తాడని పేరు ఉంది. ఆలయం ద్వారా వెనకేసిన సొమ్ముతో రియల్ దందా కూడా నడుపుతున్నాడు. ఈ నిర్వాకమంతా కేవలం పుట్టి ఘనతేనని అనుకోరాదని, వెనుక ట్రావెన్కూర్ దేవసం బోర్డు పెద్ద తలలే కాకుండా, రాజకీయ పార్టీల పెద్దమనుషులూ ఉన్నారని మాజీ ప్రధాన అర్చకుడు జయరామన్ నంబూద్రి ఆరోపించారు. నిజానికి పుట్టి చేసిన దోపిడీ గతంలో దేవసం బోర్డు అధికారులు, మంత్రులు చేసిన దోపిడీతో పోలిస్తే పెద్ద ఎక్కువేమీ కాదని ప్రధాన భద్రతాధికారి గోపాలకృష్ణ చెప్పారు. ఈ బందిపోటుతనంలో కేరళ ఆలయాల మాజీ మంత్రి కడకంపల్లి సురేంద్రన్, ట్రావెన్కూర్ దేవసం బోర్డు మాజీ అధ్యక్షుడు ఏ. పద్మకుమార్ కీలకమని చెబుతున్నారు. ఇప్పుడు దోషులు ఎంతవారైనా శిక్షిస్తాం, బాదేస్తాం అని సీపీఎం ప్రభుత్వం చెప్పడానికి కారణం– పుట్టి చాలా పేర్లు బయటపెట్టే అవకాశం ఉందని భయపడడమే.

నిజానికి ఇలా శబరిమలై నుంచి స్వామివారి ఆస్తులను బయటకు తీసుకువెళ్లడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. ఆ నిబంధనలను కూడా తిరువాన్కూర్ దేవసం బోర్డే తయారు చేసింది. ఈ మరమ్మతు అయినా ఆలయ ప్రాంగణంలోనే చేయించాలి. దేవసం బోర్డు సభ్యులు బయటకు పంపించినవి బంగారు తాపడం రేకులు. కానీ రాగిరేకులను పంపినట్టు రాశారు. మొత్తం 42.8 కిలోల బరువు ఉన్న12 రాగిరేకులట.ఇదీ ఇచ్చిన సమాచారం. మరమ్మతులు అయ్యాక తిరిగి వచ్చాయి. అప్పుడు వాటి బరువు 38.258 కిలోలని తేలింది. అంటే 4.541 కిలోలు ఎక్కడో కరిగిపోయాయి. అయితే తూకంలో దాదాపు ఐదు కిలోలు ఎందుకు తగ్గిందని అడిగినవాడు ఎవడూ లేడు. ఇంత బంగారం నొక్కేసినా 2025లో విగ్రహాల పునఃప్రతిష్ఠ పనిని ఆ ఉన్నికృష్ణన్‌కే అప్పగించారు. అయితే సరిగ్గా హైకోర్టు అడ్డుపడింది. 2019లో మరమ్మతులకు


శబరిమలై

# హిందూద్వేషులే ఆలయాల

కేరళలో ఐదు దేవసం బోర్డులు ఉన్నాయి. ఒక బోర్డు పరిధిలో అనేక ఆలయాలు ఉంటాయి. ట్రావెన్కూర్ (1249 ఆలయాల మీద అజమాయిషీ), మలబార్ దేవసం బోర్డు (1401 ఆలయాలు), కొచ్చిన్ బోర్డు (ఒకనాటి కొచ్చిన్ రాష్ట్రంలోని అన్ని ఆలయాలు), గురువాయూర్ (12 ఆలయాలు), కూడల్‌మానిక్కం (ఒకే ఆలయం ఉంది. కానీ ఐదు దేవసాలలోను సభ్యత్వం ఉంది) అనే ఐదు బోర్డులు అక్కడ హిందూ దేవుళ్ల సంపదను అడ్డంగా బొక్కుతున్నాయి. కానీ తిరువనంతపురం పద్మనాభస్వామి దేవస్థానం స్వతంత్రంగా ఉంది. ఆ దేవస్థానాన్ని కూడా కబ్జా చేయాలని కమ్యూనిస్టు ప్రభుత్వం చాలా ఎత్తులే వేసింది. కానీ అర్చక స్వాముల పట్టుదల, స్థానికుల పోరాటం, వంశ పారంపర్య ధర్మకర్తల ఆశయం కమ్యూనిస్టుల ఆటలు సాగనివ్వడం లేదు. మొత్తంగా ఆ ఐదు దేవసాల పరిధిలో 3000 దేవాలయాలు ఉన్నాయి. కానీ తాజాగా బయటపడిన అక్రమాలు కేవలం రెండు ముఖ్య ఆలయాలకు సంబంధించినవే.

దేవసం బోర్డులు పెద్ద సంఖ్యలో ఆలయాలను అజమాయిషీ చేస్తాయి. దేవసం బోర్డులను రాష్ట్ర ప్రభుత్వం అజమాయిషీ చేస్తుంది. ఆ బోర్డుల అధ్యక్షులుగా, సభ్యులుగా అధికార పార్టీ సభ్యులనే నామినేట్ చేస్తారు. ప్రతి బోర్డుకు ఒక మంత్రి పర్యవేక్షకునిగా ఉంటాడు. కేరళలో హిందూ ఆలయాలను కమ్యూనిస్టులు జాతీయ చేశారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఇందు మల్హోత్రా వ్యాఖ్యానించారు కూడా. దీనితో ట్రావెన్కూర్ దేవసం బోర్డు మాజీ చైర్మన్ కె. అనంతగోపన్ మండిపడ్డారు. కోర్టులు కూడా చాలాసార్లు సీపీఎం సర్కారు దుందగిడుతనం మీద ఘాటుగానే స్పందించాయి. ట్రావెన్కూర్ దేవసం బోర్డు కమిషనర్‌గా సీఎన్ రామన్ అనే అతడిని కేరళ ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైకోర్టు రద్దు చేసింది. ఎందుకంటే అతడు సీపీఎం నాయకుడు. డిసెంబర్ 14, 2023న అతడిని నియమించారు. కానీ పదవీ విరమణ రోజునే ఈ తీర్పు వచ్చింది.

ప్రభుత్వాలు మారిన ప్రతిసారి వీటి అధ్యక్షులు, సభ్యులు మారుతూ ఉంటారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల రాజకీయ నిరుద్యోగులకు ఇవి పునరావాస కేంద్రాలుగా ఉపయోగపడుతూ ఉంటాయి. కాబట్టి సభ్యులు మారినప్పుడల్లా కొత్త దోపిడీ మొదలవుతూ ఉంటుంది. వీళ్ల ఘనకార్యం ఒక్కటే దేవస్థానాల ఆస్తులను పీకల దాకా బొక్కడం. కానీ కేరళలో ప్రభుత్వం అధీనంలో కాకుండా వ్యక్తులు, కుటుంబాలు, ఇతర సంస్థలు నడుపుతున్న దేవాలయాలు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, ముఖ్యంగా అవినీతి లేకుండా సజావుగా సాగుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో మోటారు

ఇచ్చినప్పుడు ఆ పనిచేసిన వాళ్లు ఇచ్చిన వారంటీ 40 ఏళ్లు. మరి 2025లో మళ్లీ ఎందుకు మరమ్మ తులు? ఇదే న్యాయస్థానం ప్రశ్న.

తరువాత పోయిన బంగారు వస్తువులన్నీ ఉన్నికృష్ణన్ సోదరి మిని ఇంటిలో చీఫ్ విజిలెన్స్ అధికారి, సెక్యూరిటీ అధికారి కనుగొన్నారు. అయితే ఆ వస్తువులను తన సోదరుడే తెచ్చి పెట్టాడని ఆమె చెప్పారు. ఉన్నికృష్ణన్ కూడా చాలాసార్లు మాట మార్చాడు. తాను మరమ్మత్తు కోసం స్పాన్సర్ చేసిన పీఠాల మీది రేకులు కనిపించడం లేదని మొదట అన్నాడు. తరువాత అవి రాగి రేకులని, బంగారం మాత్రం కాదని చెప్పాడు. మరమ్మతుల పేరుతో తతంగం పూర్తి చేసిన తరువాత వాటిని విరాళాల సేకరణ కోసం ఉన్నికృష్ణన్ బెంగళూరు, తమిళనాడు లలో ప్రదర్శనకు పెట్టాడు. అప్పుడు మాత్రం బంగారు తాపడం రేకులనే ప్రదర్శనకు పెట్టాడు.

అక్టోబర్ 23న ప్రత్యేక దర్యాప్తు బృందం శబరిమలై పరిపాలనాధికారి మురారిబాబును అరెస్టు చేసింది. ద్వారపాలకులకు చేసిన బంగారు తాపడం సంగతి దాచి అవన్నీ రాగిరేకులంటూ 2019 లోను, 2025లోను కూడా రాసింది ఇతడే. 1998–99 సంవత్సరాలలో విజయ్ మాల్యా ఇచ్చిన బంగారాన్ని దొంగిలించడానికే ఇదంతా జరిగిందని దర్యాప్తు అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. ఉన్నికృష్ణన్‌తో పాటు దేవసం మాజీ అధ్యక్షుడు ఏ పద్మాకర్, మరొక ఇద్దరు సభ్యులను, తొమ్మిదిమంది అధికారులను కూడా అరెస్టు చేశారు. ఈ పద్మాకర్ సీపీఎం సీనియర్ సభ్యుడే. ఈ నేరమంతా నా మీదే మోపితే ఎలా? ఇంకా జవాబుదారులు చాలా మంది ఉన్నారు కదా అని అమాయకంగా అడుగుతున్నాడు పాపం. ఈ బంగారం దొంగతనానికి, ప్రస్తుత బోర్డుకు ఎలాంటి సంబంధం లేదని అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ చెప్పాడు. కాబట్టి తమ మీద ఆరోపణలు చేయడం తగదని అంటున్నాడు. కమ్యూనిస్టు కాబట్టి దోషం అంటగట్టక్కరలేదు. కానీ జరిగిన అవకతవకలను ఎందుకు పట్టించుకోలేదు? ప్రభుత్వం దృష్టికో, కోర్టు దృష్టికో ఎందుకు తీసుకువెళ్లలేదు. తన పార్టీ అడ్డంగా సాగించిన దోపిడీ బయటపడుతుందనే కావచ్చు.

ఈ మధ్య అయ్యప్ప భక్తుల మీద, అయ్యప్ప మీద ఆపేక్ష పెరిగిపోయిన సీపీఎం ప్రభుత్వంలో భాగమైన బోర్డు ఇంకొక మాట కూడా చెబుతోంది. ఈ ఆరోపణల నేపథ్యంలో త్వరలో జరగబోయే అయ్యప్ప దీక్షకు ఎలాంటి విఘాతం కలిగించరాదని కోరుతున్నట్టు కూడా ప్రశాంత్ ఆశాభావం వ్యక్తం చేశాడు. అరవై లక్షలమంది అయ్యప్ప భక్తులు శబరిమలై వస్తారు. వారి గురించి ప్రశాంత్ ఇప్పటి నుంచి గుబులు పడుతున్నాడని మనం నమ్మక తప్పదు. అయితే ఇదంతా దొంగతనం కంటే తక్కువ దేమీ కాదని కేరళ ఆలయాల మంత్రి వీఎన్ వాసవన్ ఒక మాటయితే అన్నారు. ఇక నిజాయితీకీ నీతికీ, పాలనా దక్షతకీ నిలువెత్తు రూపమని మేధావులు, పురోగమన వాదులు చిత్రించే ముఖ్య మంత్రి పినరయి విజయన్ అయితే అక్రమాలకు పాల్పడేవారిని తమ ప్రభుత్వం ఏనాడూ విడిచిపెట్టదని తేల్చి పారేశారు. ఇది జోక్ కంటే తక్కువేమీ కాదు.

**గురువాయూర్ ఆలయంలో**

నిజానికి శబరిమలై గుడిలో బంగారం అవకతవ కల మీద గగ్గోలు మొదలయిన నేపథ్యంలో గురు వాయూర్ రగడ వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం గురువాయూర్ దేవసం ఆస్తుల మీద 2019–2020, 2020–2021 ఆర్థిక సంవత్సరాలలో జరిపిన ఆడిట్‌లో ఈ విషయాలు బయటపడ్డాయి.



గురువాయూర్

# ధర్మకర్తలు

వాహనాల శాఖ, వాటి రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, తాలూకా ఆఫీసులు ఉంటాయి. వీటిలాగే దేవస్థానాలు కూడా అవినీతి మయమైపోయాయి. దేవసం బోర్డులను తక్షణం రద్దు చేయాలని బీజేపీ కోరుతోంది.

ఈ మకిలి దేవసాలన్నీ 2023లో పెద్ద ఘనకార్యం చేయబోయాయి. దేవసం బోర్డుల అంటే ప్రభుత్వ అధీనంలో ఉన్న ఆలయ ప్రాంగణాలలో ఆర్‌ఎస్‌ఎస్ శాఖలు నిర్వహించరాదని, శిక్షావర్గలు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేసింది. ఇదే పని ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం చేసింది. అయ్యప్ప ఆలయంలో బంగారం కాజేసిన ట్రావెన్కూర్ దేవసం బోర్డు గుళ్లలో ఆర్‌ఎస్‌ఎస్ శాఖలు నడిపితే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించడమే వింత. శాఖల నడపడం వల్ల ఆలయాల పవిత్రతకు భంగం వాటిల్లుతున్నదని భక్తులు గగ్గోలు పెట్టారని దేవసం ఆరోపణ. అయితే క్రైస్తవులను, ముస్లింలను రోజువారీ కూలీలు కింద ఈ ఆలయాలలో పని చేయడానికి నియమించడానికి ఈ బోర్డులు ప్రయత్నించాయి.

దేవాలయాలలో జరిగే ఉత్సవాలను కమ్యూనిస్టులు పార్టీ ప్రచార కార్యక్రమాలుగా తయారు చేవారు. గడచిన ఐదేళ్లలో ఈ ధోరణి బాగా ముదిరింది. హిందూ దేవాలయంలో జరిగిన ఒక ఉత్సవం వీడియో ఆ మధ్య బయటపడింది. కానీ అది ఎక్కడా హిందూ ఆలయంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలా లేదు. వేదిక వెనుక డీవైఎఫ్ఐ (సీపీఎం విద్యార్థి విభాగం) పేరు రాశారు. అదొక సంగీత కార్యక్రమం. అందులో కమ్యూనిస్టు లను ఆకాశానికి ఎత్తేస్తూ పాట ఉంది. కడక్కల్ దేవి (కొల్లాం జిల్లా) ఉత్సవాలలోను ఇదే జరిగింది. ఇదే ఆలయంలో ఏడాది క్రితం నవ కేరళ ఉత్సవం జరపతలపెట్టారు. కానీ హైకోర్టు జోక్యంతో వేరే చోటికి వేదిక మారింది. ఆలయ ప్రాంగణాలు రాజకీయ ప్రచారానికి కాదని కోర్టు గుర్తు చేయవలసి వచ్చింది. హిందువులు జరుపుకునే ప్రతి పండుగను కమ్యూనిస్టులు హేళన చేస్తారు. కానీ ఆ పండుగలను, ఆలయాలలో జరిగే ఉత్సవాలను తమ పార్టీ ప్రచారానికి ఉపయోగించుకోవ డానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని జార విడుచుకోరు. కడక్కల్ దేవి ఆలయం గొడవ సద్దుమణగక ముందే ప్రముఖ గాయని గౌరీలక్ష్మి ఒక ఆలయంలో పాడిన విప్లవగీతం మళ్లీ రగడ రేపింది. గౌరీలక్ష్మి అక్కడ ఒక్కచోటే కాదు, ఎక్కడ హిందూ ఆలయంలో ఉత్సవం జరిగినా ఆ పాటే పాడుతుందని తరువాత బయటపడింది.


హిందూ సంఘటన నిర్మాణం ద్వారా దేశం సురక్షితంగా
ఉంటుందని తలచి డా॥ కేశవరావ్ 1925లో
విజయ దశమి నాడు ఆర్‌ఎస్‌ఎస్‌ను స్థాపించాడు.
అది దిన దిన ప్రవర్ధమానమై నలుదిశల వ్యాప్తి చెంది
శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా
సంఘ స్వయంసేవకులకు హిందూ బంధువులకు
సంఘ శతాబ్ది
శుభాకాంక్షలు..
భుజంగరావు న్యాయవాది, హైదరాబాద్

# తీర్పులే ఆసరాగా రెచ్చిపోయిన కామ్రేడ్లు

కేరళలో వరసగా రెండు పర్యాయాలు కమ్యూనిస్టు ప్రభుత్వం ఎన్నిక కావడం హిందూ ఆలయాలకు, ధర్మానికి పెద్ద ముప్పుగానే పరిగణించిందంటే అసత్యం కాదు. కొన్ని కొన్ని సమయాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులు కూడా ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లే విధంగానే ఉంది. భక్తుల మనోభావాలను, ఆలయ సంప్రదాయాలకు, విశ్వాసాలకు విలువ ఇవ్వకుండా కోర్టులు వ్యవహరించాయి. ఇది అత్యంత దురదృష్టకరం. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశం గురించి సుప్రీంకోర్టు 2018లో హిందువులను తీవ్ర మనస్తాపానికి గురి చేస్తూ తీర్పు ఇచ్చింది. అది అయ్యప్ప ఆలయం సంప్రదాయానికి పూర్తిగా విరుద్ధమైనదని చెప్పడానికి ఎవరికీ సందేహం లేదు. రుతుస్రావం మొదలు కాని, లేదా ముగిసిన స్త్రీలకే అయ్యప్ప దర్శనానికి అనుమతి ఉంది. కాబట్టి అయ్యప్ప దర్శనం స్త్రీలకు లేనేలేదని చెప్పడం, దానిని వివక్షగా చిత్రించడం శుద్ధ అబద్ధం. కానీ అన్ని వయసుల వారిని ప్రవేశపెట్టవలసిందేనని సమాన హక్కు పేరుతో సుప్రీంకోర్టు ఆదేశించింది. నిజానికి ఇప్పటికీ మసీదులలో స్త్రీలకు ప్రవేశం లేదు. కానీ దాని గురించి ఏ మహిళా సంఘం ఇంతవరకు కోర్టుకు వెళ్లలేదు. ముస్లిం మహిళల సమాన హక్కు కోసం ఏ కోర్టూ సుమోటొగా



కేరళ ముఖ్యమంత్రి పినరయి



దేవాలయాల మంత్రి వీఎన్ వాసన్

తీసుకోనూలేదు. సుప్రీం కోర్టు ఆదేశాలను కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆగమేఘాల మీద అమలు చేశాడు. ఆ వ్యాజ్యం వేసినదే హిందూత్వానికి ఎలాంటి సంబంధం లేని, నీతి నియమాలు లేని, సెక్యులరిస్టులమని చెప్పుకునే కొందరు స్త్రీలు. ఇంకా చెప్పాలంటే అమ్ముడుపోయిన మేధావులు. అయితే కోర్టు ఆదేశం తరువాత ఆ వ్యాజ్యం నడిపిన వారిలో చాలామంది అసలు అయ్యప్ప దర్శనానికి రాలేదు. కానీ ముగ్గురు కరుడగట్టిన హిందూ వ్యతిరేకులైన మహిళలను పినరయి విజయన్ ప్రభుత్వం ఏరుకొచ్చి మరీ లోపలికి ప్రవేశపెట్టదలిచింది. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తుతో ఆ పనిచేసింది కూడా. కనకదుర్గ, రహన్ ఫాతిమా, బిందు అమ్మిణి అనే ఆ ముగ్గురుని పవిత్ర అయ్యప్ప గుడిలోకి తీసుకువెళ్లే ముందు ఓ అతిథిగృహంలో పెట్టి గొడ్డుమాంసం, పరాటాలతో మేపారు. ఆ తరువాతే గుడిలోకి (సన్నిధానం) తీసుకువెళ్లారు. ఈ సంగతి కొందరు ప్రముఖులు పోలీసులు ఇచ్చిన సమాచారంతోనే ఇటీవల బయట పెట్టారు. కాగా, హిందూ ద్వేషులను ఆచారానికి విరుద్ధంగా గుడిలోకి ప్రవేశపెట్టాలని ఉవ్విళ్లూరిన ప్రభుత్వం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులను రద్దీ పేరుతో తిప్పి పంపడం, మెడలోని రుద్రాక్షలను తొలగించమని ఆదేశించడం వంటి నీచమైన పనులు చేయడానికి మాత్రం చాలా సందర్భాలలో వెనకాడడం లేదని విమర్శలు ఉన్నాయి.

హిందూ ద్వేషులైన మహిళల ప్రవేశాన్ని హిందూ సంఘాల వారు తీవ్రంగా వ్యతిరేకించారు. వీరిలో స్త్రీలు కూడా ఎక్కువే. అయితే మహిళలు అని కూడా చూడకుండా పినరయి విజయన్ పశుబలం ప్రదర్శించి, తనలోని ఎర్రపశువును లోకానికి ప్రదర్శించారు. అప్పుడు కేరళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కె. సుధాకరన్ పినరయి చర్యకు నిరసనగా ఆమరణ దీక్ష చేపడతానని హెచ్చరించారు. కానీ ఢిల్లీలోని టెన్ జనపథ్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఆయన వెనక్కి తగ్గిపోయారని చెబుతారు. ఈ కాంగ్రెస్ ఇప్పుడు బంగారం దొంగతనం గురించి ఘోషిస్తున్న అయ్యప్ప భక్తులకు మద్దతు అంటూ బయలు దేరింది. మద్దతు ఇవ్వవచ్చు. కానీ సనాతన ధర్మం వంటి మాటలు ఏ సభలలోను వినిపించరాదని టెన్ జనపథ్ నుంచి ఆదేశాలు మళ్లీ వచ్చాయని కూడా చెబుతున్నారు.

మరమ్మతుల పేరుతో, మెరుగుల పేరుతో బయటకు పంపించిన బంగారు, వెండి వస్తువులు తిరిగి యథాతథంగా ఆలయానికి చేరాయా లేదా అన్న ఆరా దేవసం చేయలేదని ఆడిట్‌లో వెల్లడయింది. దేవసం ఏలుబడిలో బంగారు, వెండి వస్తువుల విషయంలో అశ్రద్ధగా ఉండడమే కాదు, ఆదాయ వ్యయాల మధ్య పెద్ద అగాథమే ఉందని, పద్దులు కూడా ఏమాత్రం సజావుగా లేవని ఆడిట్ గుట్టు విప్పింది. గురువాయూర్ ఆలయంలో జూలై 2012 తరువాత జరిగిన నిర్ణయాలను ఆడిట్‌కు తెలియ కుండా దాచారని కూడా నివేదిక వెల్లడించింది. తాము ఆ కాలంలో తీసుకున్న ఏ నిర్ణయాలను ఆడిట్‌కు సమర్పించరాదని 2015లోనే దేవసం సభ్యులు నిర్ణయించుకున్నారు. ఇది కదా కమ్యూనిస్టు నిజాయితీ!

2019-2020 సంవత్సరంలో ఆడిట్ చేసిన వారికి ఇంకొన్ని విస్తుపోయే విషయాలు కూడా తెలిశాయి. బడ్జెట్‌కూ, వాస్తవంగా వచ్చిన ఆదాయానికి, వ్యయానికి మధ్య పొంతన లేదు. మదుపు చేసిన మొత్తాల మీద వచ్చిన ఆదాయం, విరాళాలు, కేపిటల్ రిసీట్లు, పన్ను చెల్లింపులకు సంబంధించి పొంతన లేని లెక్కలే ఉన్నాయి. ఇవన్నీ కూడా నిబంధనలకు విరుద్ధమని వేరే చెప్పక్కరలేదు. గురువాయూర్ దేవసం నిబంధనలు 1980 ప్రకారం గుడి నిర్వహణాధికారి అన్ని విలువైన వస్తువులకు సంబంధించిన జాబితాను దగ్గర ఉంచుకోవాలి. మేనేజ్‌మెంట్ కమిటీలు ఆ జాబితానూ, అందులో నమోదు చేసిన వస్తువులనూ ప్రతి ఏటా తనిఖీ చేయాలి. దీనికి సంబంధించిన నివేదికను దేవసం కమిషనర్‌కు నివేదించాలి. కానీ ఇలాంటి పనేదీ కూడా ఆ నిబంధనలు అమలులోకి వచ్చిన 1980 నుంచి ఏ ఒక్క ఏడాది జరగలేదు. గురువాయూర్ ఆలయానికి సంబంధించిన విలువైన వస్తువులకు సంబంధించిన పత్రాలను 2019లో ఆడిటర్లు కోరితే వాటి ఊసే ఎత్తలేదు. చట్టబద్ధమైన అకౌంటింగ్ విధానం కూడా ఆలయంలో లేదు. బంగారు, వెండి కానుకలకు తప్ప, మిగిలిన వాటికి ఎలాంటి రసీదులు ఇవ్వలేదు. 2020-2021లో అయిన వ్యయం రూ 25 కోట్లుగా చూపించారు. అయితే అది ఆదాయానికి కంటే చాలా ఎక్కువ. దాని పరిధిలోని ఆలయాల వ్యయం వాటి ఆదాయం కంటే మూడు రెట్లు కనిపించింది.

2019 సంవత్సరం ఆదాయ వ్యయాల మీద జరిపిన ఆడిట్ ప్రకారం గురువాయూర్‌లో కొన్ని ఆస్తులకు కాళ్లు వచ్చాయని తేటతెల్లమయింది. బంగారంతో పాటు, ఏనుగు దంతం కూడా మాయ మయింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న బంగారం పథకంలో పెట్టుబడుల వల్ల రూ. 79 లక్షల నష్టం వాటిల్లింది. గురువాయూర్ దేవసం పరిధిలో 12 ఆలయాలు ఉన్నాయి. ఆ ఆలయాలలో

చాలా ఆస్తులకు జవాబుదారీ లేదు. రెండువేల కిలోల బరువైన వంట పాత్రలు పోయాయి. వీటి విలువ రూ. 15 లక్షలు. ఇవేమీ ఆడిట్ అధికారుల దృష్టికి తీసుకురాలేదు. ఈ వంట పాత్రలు పాలక్కాడ్‌కు చెందిన ఒక వ్యక్తి విరాళంగా ఇచ్చారు. పున్నాథూర్ ఏనుగుల కోట నుంచి 530 కిలోల ఏనుగు దంతాల లెక్క లేదు. కానీ ఈ తేడాపాడాలన్నీ సరిచూసి హైకోర్టుకు నివేదిక ఇచ్చామని దేవసం చెబుతోంది. 2020-2021 ఆడిట్‌లో ఆలయాల అతిథి గృహాలు సహా ఇతర అన్ని వ్యవస్థల మీద చేసిన ఖర్చు రూ 25 కోట్లుగా చూపారు. కానీ అది ఆదాయానికి మించి చాలా ఎక్కువ. ఆ ఆర్థిక సంవత్సరంలోనే దేవాలయాల మీద చేసిన వ్యయం ఆదాయం కంటే మూడు రెట్లు అధికంగా ఉంది. ఇదంతా కేరళలోని హిందూ దేవాలయాల మీద ఎర్ర బందిపోట్ల దోపిడీలకు పరాకాష్ట. ఈ ఆగడాలు ఇంకా ఎన్నో ఉన్నాయి.

**సిబ్బంది, అర్చకుల చేతివాటం**

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, దేవసం బోర్డులుతో పాటు కొందరు అర్చకులు, ఆలయ సిబ్బంది కూడా అయ్యప్పస్వామికి యథాశక్తిన అన్యాయం తలపెట్టారు. ధర్మం అనే మహోన్నత దృష్టికి మహాద్రోహం తలపెట్టారు. ట్రావెన్కూర్ దేవసం బోర్డు మాజీ అధ్యక్షుడు సీకే గుప్తన్ వెల్లడించిన ఒక విషయం తీవ్ర మనస్తాపం కలిగిస్తుంది. అయ్యప్ప ఆలయంలో తంత్రి (ప్రధాన అర్చకుడు)గా మోహనారు కాంతారురు గతంలో పనిచేశాడు. కానీ ఇతడు ఎర్నాకులంలో ఒక అపార్ట్‌మెంట్‌లో ఒక కాల్‌గర్ల్‌తో పట్టుబడ్డాడు. దీనితో ఆయనను ఆలయం నుంచి బహిష్కరించారు. అతడు మళ్లీ గర్భగుడిలో విధులు నిర్వర్తించేందుకు మార్గం సుగమం చేస్తే కోటి రూపాయలు ఇస్తామని అతడి కుటుంబం బేరమాడిందని గుప్తన్ తెలియచేశాడు. ఈ గుప్తన్ ఎవరో కాదు. సీపీఎం ప్రముఖుడు ఈఎంఎస్ నంబూద్రి అల్లుడు.




అరెస్టయిన ఉన్నికృష్ణన్ పుట్టి, మురారిబాబు

తంత్రి, మేల్‌శాంతిల ఆగడాలకు హద్దు లేదు. ఇటీవలి కాలంలోనే వాజీ వాహనం (దేవుడి వాహనం) గురించి ఒక వార్త వచ్చింది. జెండా కర్ర వంటి దానికి పైన బంగారు గుర్రం ఉంటుంది. దీనిని కొడిమరం అంటారు. ఇది కనిపించకుండా పోయినట్టు వార్తలు వచ్చాయి. ఈ వాహనం బాధ్యత తంత్రిదే. దీని మీద దర్యాప్తు చేయించాలని ప్రస్తుత తంత్రి రాజీవ్ కాంతారును కొందరు భక్తులు కోరారు. వాజీ వాహనం తన వద్ద మాత్రమే ఉంటుందని చెప్పాడు. అంత ఖరీదైన వాహనం మీ దగ్గర ఎందుకు ఉండాలని నిలదీస్తే అతడి నుంచి సమాధానం లేదు. తంత్రి కావచ్చు, మేల్‌శాంతి కావచ్చు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను ఈ పదవులలో ఉన్నవాళ్లు దోచే తీరు కూడా భయానకం. మేల్‌శాంతి పూజాదికాలు నిర్వహిస్తాడు. వాటిని సరైన సమయంలో నిర్దేశించే విధంగా పర్యవేక్షించేవాడు తంత్రి.

గతంలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు కేరళలో హిందూత్వకు బెడద ఏర్పడింది. కోర్టులు, రాజకీయ పార్టీలు, ముస్లిం మతోన్మాదులు మూకుమ్మడిగా హిందూ ధర్మాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. ఇది గమనించడానికి హిందువులకు ఇంకా ఎంతకాలం పడుతుందో అర్థం కావడం లేదు. హిందూ ఆలయాల పట్ల అత్యంత అమర్యాదకర ధోరణితో ఉన్న కమ్యూనిస్టులకు, కాంగ్రెస్‌కూ ఇప్పటికీ ఓటు వేయడానికి వారికి మనసు ఎలా ఒప్పుతుందో అసలే అర్థం కాదు.

– జాగృతి డెస్క్




**అక్టోబర్ 14. భారత్ డేటా చరిత్రలో సరికొత్త అధ్యాయానికి తెర తీసింది. దేశ సాంకేతిక రంగంలో కొత్త పొద్దుపొడిచింది. ఆంధ్రప్రదేశ్‌లో నవశకానికి నాంది పలికింది. ఇదే రోజున ప్రఖ్యాత ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఏఐ హబ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వంతో దేశరాజధానిలో ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీవైష్ణవ్ ఈ చరిత్రాత్మక ఘటనకు సాక్షులుగా నిలిచారు. ఈ క్రమంలో డేటా ప్రపంచంతో, దానికి కీలకమైన డేటా సెంటర్లతో భారత్ సాంకేతిక ప్రస్థానం తీరుతెన్నులు ఇలా ఉన్నాయి.**

డేటా సెంటర్లు(డీసీలు) ఆధునిక సాంకేతిక ప్రపంచంలో నిర్మాణ విభాగాలు. టెలికమ్యూనికేషన్ ప్రొవైడర్లు (టెల్కోలు) హై-స్పీడ్ 4జీఎల్‌టీఈ – నాల్గవ తరం దీర్ఘకాలిక పరిణామక్రమానికి మారడం త్వరలో 5జీ(ఐదవ తరం) వైర్‌లెస్ టెక్నాలజీలు భారతదేశంలో డేటా సెంటర్ మౌలిక సదుపాయాలకు డిమాండ్‌ను అందిస్తున్నాయి. కరోనా మహమ్మారి పీడ వదిలిన తర్వాత ఆన్‌లైన్ షాపింగ్, వీడియోకాల్స్, ఈ-క్లాసులు, మరిన్ని యాప్‌ల వాడకం, సినిమాలను ప్రసారం చేయడం – ఇవన్నీ డిజిటల్ డేటాను అద్భుతంగా ఉత్పత్తి చేశాయి. డీసీలకు, డిజిటల్ ప్రపంచంలోని గిడ్డంగులకు డిమాండ్‌ను పెంచాయి.కార్పొరేట్లు క్లౌడ్ కంప్యూటింగ్‌ను వేగవంతం చేయడం ద్వారా డిమాండ్‌ను మరింత పెంచాయి. ఇంతలో ప్రభుత్వం స్వదేశీని ప్రోత్సహిస్తున్నందున, కంపెనీలు డీసీలను ఏర్పాటు చేయడానికి తొందరపడుతున్నాయి. పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలు డీసీ వ్యాపారాన్ని ఒక అద్భుతమైన విభాగంగా చూస్తున్నాయి. డీసీ ప్లేయర్లు ఆదాయపరంగా అనూహ్యంగా పెరుగుతుండటం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2025 నాటికి 175 జెట్టా బైట్‌లకు పైగా డేటా నిర్వహణలో భాగంగా డీసీలు సమాచారాన్ని తీసుకోవడం, గణన, నిల్వ చేయడం, నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తూనే ఉంటాయి. భారతదేశం వ్యూహాత్మక పెట్టుబడులను ఆకర్షిస్తూ, డీసీల నిర్వహణ విషయంలో అమెరికా తర్వాత స్థానంలో ఉంది.



ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా కనిపించే డీసీలు ఇంటర్నెట్‌కు వెన్నెముకలా పనిచేస్తాయి. అవి మనం ప్రతిరోజూ ఉత్పత్తి చేసే సమాచారాన్ని నిల్వ చేస్తాయి, కమ్యూనికేట్ చేస్తాయి, రవాణా చేస్తాయి. మనం ఎంత ఎక్కువ డేటాను సృష్టిస్తామో, అంతే స్థాయిలో డీసీల ప్రాధాన్యత పెరుగుతూ పోతుంటుంది. క్లౌడ్ కంప్యూటింగ్ కంపెనీలు డేటాను నిల్వ చేసే అతీంద్రియ ప్రదేశంగా పేరొందింది. అది డిజిటల్ యుగపు కార్ఖానాలైన వందలాది భారీ డీసీలలో భౌతికంగా తన ఉనికిని చాటుకుంటోంది. గాలి కూడా చొరబడటానికి లేకుండా, ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా కనిపించే భోషాణాల్లాంటి ఈ సెంటర్లు బెంగళూరు నుండి లాస్ వెగాస్ వరకు, నోయిడా నుండి రేక్జావిక్ (ఐస్‌ల్యాండ్‌కు రాజధాని) వరకు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి. భూగోళంపైన డిజిటల్ సేవలను నడిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వీటి నిర్మాణానికి ఏడాదికి 2 వేల కోట్లు డాలర్లు ఖర్చవుతుంది. సంస్థలు ఒకదానిపై మరొకటి పైచేయి సాధించడం కోసం డేటాపై ఆధార పడుతుంటాయి. ఇది డేటా నిల్వకు డిమాండ్‌ను పెంచుతోంది. దీని ఫలితంగా ప్రపంచ డీసీ మార్కెట్ నిరంతరం విస్తరిస్తోంది.

**భారత్‌లో కీలకమైన డేటా సెంటర్ ఆపరేటర్లు**

**1. CtrlS:**

CtrlS అనేది భారతదేశంలో ప్రధాన కార్యాలయం కలిగిన డేటాసెంటర్ నిర్వహణా సేవల ప్రదాత. ఇది హైదరాబాద్, ముంబై, నోయిడా, బెంగళూరు సహా ఏడు అత్యాధునిక ఫెసిలిటీలలో మొత్తంగా 10 లక్షల చదరపు అడుగుల మేర డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. CtrlS ప్రకారం ఇది ఫార్చ్యూన్ 500 గ్లోబల్ బహుళజాతి సంస్థల్లో 60కి పైగా సంస్థలకు సేవలు అందిస్తోంది. ముంబై డేటాసెంటర్ ఫెసిలిటీ 1 మెగావాట్ విద్యుత్తును ఉత్పత్తి చేసే సోలార్ ప్యానెల్‌లతో కప్పి ఉంది. దీని నోయిడా సెటప్ 100% భూకంప నిరోధక, కాలుష్య రహిత డేటా సెంటర్ ఫెసిలిటీగా నిర్మితమైంది. CtrlS తన పాదముద్రను 50 లక్షల చదరపు అడుగులకు విస్తరించే ప్రణాళికపై పని చేయడం ప్రారంభించింది. ఇది నవీ ముంబైలో 20 లక్షల చదరపు అడుగుల హైపర్ స్కేల్ డేటా సెంటర్ పార్క్ నిర్మించడానికి భూమిని కొనుగోలు చేసింది. హైదరాబాద్‌లో 20 లక్షల చదరపు అడుగుల హైపర్ స్కేల్ డేటాసెంటర్ పార్క్, చెన్నైలో 10 లక్షల చదరపు అడుగుల ఫెసిలిటీ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

**2. ESDS**

2005 లో స్థాపితమైన ESDS ఒక ప్రముఖ మేనేజ్డ్ డేటా సెంటర్ సర్వీస్, ఆటో-స్కేలబుల్ క్లౌడ్ సొల్యూషన్ ప్రొవైడర్‌గా వ్యవహరిస్తోంది. పెద్ద ఎత్తున వినియోగదారులను ఆకర్షించడానికి పటిష్టంగా పనిచేస్తోంది. ఇది సాంకేతిక మద్దతుతో మేనేజ్డ్ డేటా సెంటర్ సేవలు, మేనేజ్డ్ క్లౌడ్ సొల్యూషన్స్, వర్చువలైజేషన్, డిజాస్టర్ రికవరీ హోస్టింగ్‌లను అందిస్తోంది. బ్యాంకింగ్, ఫైనాన్స్, మ్యానుఫ్యాక్చ రింగ్, విద్య, ఎనర్జీ, యుటిలిటీస్, హెల్త్‌కేర్, ఇ-కామర్స్, వ్యవసాయం, ఐటీ, వినోదం. మీడియా, టెలికాం, ప్రభుత్వం, ట్రావెల్, టూరిజం వంటి రంగాలలో తన ఉనికిని చాటుకుంటోంది.

| డేటా సెంటర్‌లలో టాప్-10 దేశాలు | |
|---|---|
| దేశం | సంఖ్య |
| అమెరికా | 277 |
| భారత్ | 50 |
| ఆస్ట్రేలియా | 42 |
| యూకే | 35 |
| ఐర్లాండ్ | 27 |
| చైనా | 26 |
| కెనడా | 23 |
| సింగపూర్ | 23 |
| జర్మనీ | 21 |
| మలేషియా | 10 |
| నెదర్లాండ్స్ | 10 |

**3. GPX గ్లోబల్ సిస్టమ్స్ ఇంక్**

GPX ఎంఈఎన్ఏ-మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా, దక్షిణాసియా మార్కెట్లలో ప్రైవేట్, క్యారియర్-న్యూట్రల్, అత్యాధునిక డేటా సెంటర్‌లను అభివృద్ధి చేస్తుంది, నిర్వహిస్తుంది. దీని డేటా సెంటర్లు క్యారియర్-న్యూట్రల్ ఇంటర్నెట్ ఎకో సిస్టమ్‌లను అభివృద్ధి చేస్తున్నాయి. అతిపెద్ద క్యారియర్‌లు, క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు, కంటెంట్ ప్రొవైడర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్లకు నిలయంగా ఉన్నాయి.

ఇది కీలకమైన వ్యాపార మౌలిక సదుపాయాలను

## సేవల్లో రకాలు

ప్రపంచంలోని ఇతర డేటా సెంటర్ల(డీసీలు) మాదిరిగానే డీసీలు అన్ని రకాల సేవలను అందిస్తున్నాయి.

**కో-లొకేషన్ సేవలు**

కో-లొకేషన్ ఫెసిలిటీ లేదా కొంతమంది దీనిని కోలో అని పిలుస్తారు. కోలో, డేటా సెంటర్ ఫెసిలిటీ అనేది ఒక సర్వీసు. దీనిలో ఒక కంపెనీ/వ్యక్తి సర్వర్లు ఇతర కంప్యూటింగ్ హార్డ్‌వేర్ కోసం భౌతిక స్థలాన్ని అద్దెకు తీసుకోవచ్చు.

డీసీ భవన మౌలిక సదుపాయాలు, శీతలీకరణ వ్యవస్థ, విద్యుత్తు, బ్యాకప్, బ్యాండ్‌విడ్త్, భౌతిక భద్రతను అందిస్తుంది.కస్టమర్ సర్వర్లు, స్టోరేజీని అందిస్తారు. ఇందుకుగాను డీసీ అద్దె వసూలు చేస్తుంది.

**సూట్‌లు, కేజ్‌లు**

డీసీలోపల ఉన్న డీసీని సూట్ అంటారు. వీటిని ప్రైవేట్ డీసీ సూట్‌లు అని కూడా పిలుస్తారు. సూట్‌లు అనువైనవి. అధిక సాంద్రత కలిగిన క్యాబినెట్‌లు, హాట్/కోల్డ్ ఐసెల్ కంటైన్‌మెంట్ సొల్యూషన్‌లతో సహా కస్టమర్ అవసరాల ప్రకారం నిర్మితమవుతాయి. కేజ్ కోలొకేషన్ అనేది పూర్తిగా అనుకూలీకరించదగిన పరిష్కారం. ఇది ఏదైనా డీసీకి సురక్షిత ప్రాంతానికి లైసెన్స్ ఇవ్వడానికి అనుమతిస్తుంది, ఇది నేల నుండి పైకప్పు ఎన్‌క్లోజర్ వరకు సురక్షిత పరిమితులతో అనువైన స్థలం, భద్రత, విస్తరణ కాన్ఫిగరేషన్‌ను అనుమతిస్తుంది.

**ర్యాక్ క్యాబినెట్‌లు**

ర్యాక్ సర్వర్ దీనినే ర్యాక్-మౌంటెడ్ సర్వర్ అని కూడా పిలుస్తారు. ఇది సర్వర్‌గా ఉపయోగించడానికి అంకితమైన ఓ కంప్యూటర్. దీనిని ర్యాక్ క్యాబినెట్ అనే ఫ్రేమ్‌వర్క్‌లో ఇన్‌స్టాల్ చేయడానికి రూపొందించారు. ర్యాక్ క్యాబినెట్ బేలు అని పిలిచే బహుళ మౌంటు స్లాట్‌లను కలిగి ఉంటుంది. ప్రతి ఒక్కటి స్క్రూలతో హార్డ్‌వేర్ యూనిట్‌ను భద్రపరచడానికి నిర్మితమయ్యాయి.

**డెడికేటెడ్ సర్వర్**

ఆపరేటింగ్ సిస్టమ్, హార్డ్‌వేర్ ఎంపికతో సహా సర్వర్‌లపై సంస్థలకు పూర్తి నియంత్రణ ఉంటుంది కాబట్టి ఇది షేర్డ్ హోస్టింగ్ కంటే మరింత సరళమైనది.

## మార్గదర్శకుల సుభాషితం



విశాఖ గూగుల్ ఏఐ హబ్ అమెరికా వెలుపల మేం ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద తొలి ఏఐ హబ్‌గా నిలుస్తుంది. ఇది భారత్ సాంకేతిక రంగంలో ఒక మైలురాయి అవుతుంది. మేం భారత ప్రజలకు, సంస్థలకు అధునాతన సాంకేతికతను అందిస్తున్నాం. మేం స్థాపించే ఏఐ హబ్ కారణంగా కొత్తగా మౌలిక సదుపా యాలు ఏర్పాటవుతాయి. ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం గురించి ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడాను. ఆయనతో సంభాషించడం ఎంతో సంతోషకరమైన సందర్భం.

**– సుందర్ పిచాయ్, గూగుల్ సీఈఓ**



విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చేయడం వికసిత్ భారత్‌లో మరో అడుగు. భారత్ ప్రపంచ సాంకేతిక రంగంలో సుస్థిర స్థానం పొందే దిశలో కీలక పరిణామం. మన దేశంలో డిజిటల్ ఎకానమీకి కొత్త ఊపును ఇస్తుంది. ఇది ప్రజలకు అత్యంత అధునాతమైన సాంకేతికతను అందించడంలో, సాంకేతికతను ప్రజాస్వామ్యీకరించడంలో కీలక పాత్రను పోషిస్తుంది. గూగుల్ స్థాపిస్తున్న ఏఐ హబ్ బహుళార్థక ప్రాజెక్టుగా వికసిస్తుంది.

**– ప్రధాని నరేంద్ర మోదీ**



విశాఖ ఏఐ హబ్ కోసం వచ్చే ఐదేళ్లలో 1500 డాలర్ల పెట్టుబడి పెడతాం. 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన హైపర్ స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం. భారత్‌ను అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో అను సంధానం చేస్తాం. ఆ క్రమంలో అత్యంత కీలకమైన సముద్ర గర్భంలో కేబుల్స్ వేస్తాం. దీంతో మున్ముందు విశాఖ నుంచే గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, తదితర సేవలన్నీ అందించే అవకాశం ఉంటుంది.

**– థామస్ కురియన్, గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ**



సాంకేతికతకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు దేశ ప్రగతిలో కీలక పాత్రను పోషిస్తున్నాయి. గూగుల్ నెలకొల్పుతున్న అతిపెద్ద డేటా సెంటర్ దేశ ప్రజల జీవితాలను మారుస్తుంది.

**– అశ్విని వైష్ణవ్, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి**

ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు దూరదృష్టి ఉన్న నేతలు. ఆ కారణంగానే విశాఖకు ఇంత మంచి ప్రాజెక్టు అతివేగంగా వచ్చింది. అటు కేంద్రంలోనూ, ఇటూ ఏపీలోను సుపరిపాలనవల్లే ఇది సాధ్యమైంది.

**– నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి**



కోలోకేట్ చేయాలని చూస్తున్న దేశీయ, అంతర్జాతీయ క్లయింట్‌లకు సురక్షితమైన, అత్యంత విశ్వసనీయమైన క్యారియర్–న్యూట్రల్ డేటా సెంటర్‌లను అందిస్తుంది. 2007లో ఈజిప్టులోని కైరోలో మొదటి డేటా సెంటర్‌ను నెలకొల్పింది. 2016 ప్రారంభంలో న్యూ కైరోలో రెండవ డేటా సెంటర్‌ను ప్రారంభించింది. జూన్, 2012లో దక్షిణాసియాలోని ముంబైలో మొదటి డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసింది. భారతదేశంలో అధిక–నాణ్యత సౌకర్యాలు, సేవా స్థాయిలకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా, GPX 16 మెగావాట్ల మొత్తం విద్యుత్ వినియోగంతో ముంబైలో తన రెండవ డేటా సెంటర్‌ను ప్రకటించింది. దీని కస్టమర్లలో టెల్కోలు, క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, కంటెంట్ డెలివరీ నెట్‌వర్క్‌లు–సీడీఎన్‌లు, ఇ–వ్యాపారాలు, ఎంటర్‌ప్రైజ్ క్లయింట్లు ఉన్నారు.

**4. నెట్‌మ్యాజిక్**

NTT కమ్యూనికేషన్స్ పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ అయిన నెట్‌మ్యాజిక్ 9 డేటా సెంటర్‌లతో ప్రముఖ మేనేజ్డ్ హోస్టింగ్, మల్టీ–క్లౌడ్ హైబ్రిడ్ ఐటీ సొల్యూషన్ ప్రొవైడర్‌గా నిలిచింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 2000 కంటే ఎక్కువ ఎంటర్‌ప్రైజ్‌లకు సేవలు అందిస్తుంది. ముంబైలో ప్రధాన కార్యాలయం కలిగి ఉంది. అమెరికా, యూరప్, ఆసియా–పసిఫిక్ ప్రాంతంలోని NTT కమ్యూనికేషన్స్ కస్టమర్‌లతో సహా ప్రపంచవ్యాప్తంగా వివిధ ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ లకు రిమోట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్–ఆర్ఐఎం సేవలనూ అందిస్తుంది. దేశంలో క్లౌడ్ కంప్యూటింగ్, మేనేజ్డ్ సెక్యూరిటీ, డిజాస్టర్ రికవరీ–యాజ్–ఎ–సర్వీస్ (డీఆర్ఏఏఎస్) సాఫ్ట్‌వేర్–డిఫైన్డ్ స్టోరేజ్ వంటి సేవలను ప్రారంభించిన మొదటి సర్వీస్ ప్రొవైడర్‌గా పేరు సంపాదించుకుంది.

**5. NxtGen**

NxtGen తన కస్టమర్‌లకు హైపర్–కన్వర్జ్డ్ మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా వారు సంక్లిష్టమైన ఐటీ మౌలిక సదుపాయాలకు ఎలాంటి పెట్టుబడి లేకుండానే డిజిటల్ వ్యాపారాన్ని నిర్మించుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇది సింగ పూర్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. భారతదేశం, సింగపూర్ అంతటా సమగ్రమైన డేటాసెంటర్, క్లౌడ్ సేవలను అందించే ఒక వర్ధమాన సర్వీస్ ప్రొవైడర్‌గా ఆవిర్భవించింది.

ఇది ఆన్–ప్రివైజ్ వనరులు, ఇన్ఫినిట్ డేటాసెంటర్ టీఎం పేరిట దాని స్వంత ఫెసిలిటీలు కలబోతగా ఐటీ మౌలిక సదుపా యాల సేవలను అందిస్తుంది. కస్టమర్‌లకు తాజా హైబ్రిడ్ కంప్యూటింగ్ మోడల్‌ను ఆపాదించుకు నేలా సాధికారత కల్పిస్తుంది.

**6. Nxtra డేటా లిమిటెడ్**

భారత్‌కి చెందిన డేటాసెంటర్ మేనేజ్డ్ సర్వీసెస్ వ్యాపారాన్ని నిర్వహించడానికి Nxtra డేటా లిమిటెడ్ ఏర్పడింది. ఇది ప్రస్తుతం మనేసర్, నోయిడా, చెన్నై, ముంబై, బెంగళూరు, భువనేశ్వర్, పూణేలలో సుమారు 2,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 డేటా సెంటర్లను నిర్వహిస్తోంది. దేశీయ, అంతర్జాతీయ నెట్‌వర్క్ కనెక్టివిటీతో పాటు కో–లొకేషన్, మేనేజ్డ్ హోస్టింగ్, మేనేజ్డ్ సర్వీసెస్, మేనేజ్డ్ సెక్యూరిటీ, మేనేజ్డ్ బ్యాకప్, స్టోరేజ్, వర్చువల్ కంప్యూట్, క్లౌడ్ సహా డేటా సెంటర్ మేనేజ్డ్ సేవల ఇంటిగ్రేటెడ్ పోర్ట్‌ఫోలియోను అందిస్తుంది.

**7. Sify టెక్నాలజీస్**

ఇది భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ ఐసీటీ సొల్యూషన్స్ అండ్ సర్వీసెస్ సంస్థ. దేశంలోని 1550కి పైగా నగరాలు, పట్టణాలకు చేరుకునే సాధారణ టెలికాం డేటా నెట్‌వర్క్ మౌలిక సదుపాయాల ద్వారా పంపిణీ అవుతున్న విస్తృత శ్రేణి పరిష్కారాలు, ఉత్పత్తులను అందిస్తుంది. Sify టెలికాం నెట్‌వర్క్ ప్రస్తుతం భారతదేశం అంతటా 45 డేటా సెంటర్‌లను కలుపుతుంది. వీటిలో ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాల్లో ఏకకాలంలో నిర్వహించ గల ఆరు డేటా సెంటర్‌లు ఉన్నాయి. 1998లో, తన నెట్‌వర్క్ ద్వారా లక్షలాది మందికి మొదటిసారిగా

# డేటా సెంటర్ల స్థితిగతులు

| | ప్రదేశం | ఆకృతి | ఇంధన సామర్థ్యం | విద్యుత్ వినియోగం | డేటా నిల్వ |
|---|---|---|---|---|---|
| నేడు | **ఫైబర్ నెట్‌వర్క్‌లు**<br>దట్టమైన ఫైబర్ నెట్‌వర్క్‌లు ఉన్న ప్రదేశాల్లో డేటా సెంటర్లు నిర్మిత మయ్యాయి. | **క్లౌడ్.. కట్టడం**<br>హైబ్రీడ్-క్లౌడ్ పేరిట భౌతిక భవనం, క్లౌడ్‌ల కలబోతగా నడిచే డేటా సెంటర్లు విస్తృతంగా చెలామణీలో ఉన్నాయి. | **గాలి ఆధారిత శీతలీకరణ**<br>పరికరాలను తగిన ఉష్ణోగ్రత వద్ద ఉంచడానికి శీతల, వేడి గాలులను వదులుతారు. | **ఇచ్చిపుచ్చుకోవడం**<br>అనేక డేటా సెంటర్లు గ్రిడ్ నుంచి విద్యుత్తును పొందుతూనే పునరుద్పాతక విద్యుత్తు వనరు ద్వారా గ్రిడ్‌కు కొంతమేరకు తిరిగి విద్యుత్తును అందించడానికి ఉద్దేశించిన పునరుద్పాతక విద్యుత్తు ధ్రువీకరణ పత్రాన్ని(ఆర్ఈసీ) కలిగి ఉన్నాయి. | **హార్డ్‌డిస్క్ డ్రైవ్‌లు**<br>డేటా సెంటర్లు 90 శాతానికి పైగా సమాచారాన్ని నిల్వ చేసుకోవడంలో హార్డ్‌డిస్క్ డ్రైవ్‌లను వినియోగించుకుంటున్నాయి. |
| రేపు | **సమ శీతోష్ణ వాతావరణం**<br>నోర్డిక్ ప్రాంతం లాంటి సమ శీతోష్ణ వాతావరణ పరిస్థితులు ఉన్న ప్రదేశాలు డేటా సెంటర్ల శీతలీకరణకు, విద్యుత్తు ఆదాకు తోడ్పడతాయి. | **మెగా.. మైక్రో**<br>మెగా డేటా సెంటర్లు ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని బట్టి లబ్ధి పొందుతాయి. మైక్రో డేటా సెంటర్లు గోప్యంగా ఉంటూ ఒకచోటు నుంచి మరొక చోటుకు సులభంగా తరలించగలిగే సౌలభ్యాన్ని కలిగి ఉంటాయి. | **ద్రవ, ఏఐ ఆధారిత శీతలీకరణ**<br>శీతలీకరణకు సంబంధించి సరికొత్త పదార్థాలు, ఏఐ ఆధారిత శీతలీకరణ ఆవిర్భవిస్తాయి. | **పునరుద్పాతక విద్యుత్తు కొనుగోలు**<br>భారీ డేటా సెంటర్లు పునరుద్పాతక విద్యుత్తును కొనుగోలు చేస్తాయి. | **సాలిడ్ స్టేట్ డ్రైవ్‌లు**<br>డేటా సెంటర్లు ధరలు తగ్గిన సాలిడ్ స్టేట్ డ్రైవ్‌లను విపరీతంగా వినియోగించుకుంటాయి. |
| భవిష్యత్తు | **చిన్నవి.. ఆఫ్-షోర్**<br>స్వల్పకాలంలో ఏర్పాటు చేసుకోగలిగే చిన్న, ఆఫ్-షోర్ డేటా సెంటర్లు రంగంలోకి దిగుతాయి. | **అదృశ్యం**<br>పీ2పీ (పీర్-టూ-పీర్) డివైజ్ నెట్‌వర్క్‌ల ద్వారా డేటాను నిల్వచేయడానికి, డేటా గణనకు సంబంధించిన వనరులు సామూహికంగా అందుబాటులోకి వస్తాయి. | **మిగులు వేడిమి పునర్వినియోగం**<br>శీతలీకరణ కోసం మిగులు వేడిమిని రీసైకిల్ చేస్తారు. | **సమష్టితత్త్వం**<br>డేటా సెంటర్లు పునరుద్పాతక విద్యుద్పాదక కేంద్రాలతో కలిసి పనిచేసేలా టెక్నాలజీ ఊతమిస్తుంది. | **చౌకలో అధిక నిల్వ**<br>డేటా సెంటర్లు వేడిమి ఆధారిత అయస్కాంత రికార్డింగ్ డ్రైవ్‌లు (హెచ్ఏఎంఆర్ డ్రైవ్‌లు), లిక్విడ్ స్టేట్ స్టోరేజీలు లాంటి ఆవిష్కరణల వాడకంతో చౌకగా అధిక నిల్వ సామర్థ్యాన్ని సంతరించుకుంటాయి. |

ఇంటర్నెట్‌ను రుచి చూపించిన మొదటి భారతీయ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్–ఐఎస్‌పీగా నిలిచింది. అంతర్జాతీయ కాల్ సెంటర్‌ల కోసం ఇంటర్నెట్‌కేఫ్, డేటా, వాయిస్ సేవలకు మార్గదర్శకు రాలిగా పేరు సంపాదించుకుంది. నేడు కాలిఫోర్నియా లోని సిలికాన్ వ్యాలీలో ప్రధాన కార్యాలయంతో అమెరికా అంతటా విస్తరించింది. Sifyకి 8,500 కంటే ఎక్కువ మంది ఎంటర్‌ప్రైజ్ కస్టమర్‌లు ఉన్నారు.

**8. టాటా కమ్యూనికేషన్స్**

టాటా కమ్యూనికేషన్స్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలతో, సరికొత్త కమ్యూనికేషన్ల ప్రపంచానికి ప్రముఖ అంతర్జాతీయ సర్వీస్ ప్రొవైడర్‌గా ఉంది. టాటా కమ్యూనికేషన్స్ దాని గ్లోబల్ నెట్‌వర్క్‌లో అధునాతన పరిష్కారాల సామర్థ్యాలను, డొమైన్ నైపుణ్యాన్ని బహుళ జాతి కంపెనీలు, కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్‌లకు సొల్యూషన్లను అందించడానికి ఉపయోగించుకుంటుంది.

దాని గ్లోబల్ నెట్‌వర్క్‌లో అధునాతనమైన అతిపెద్ద జలాంతర్గామి కేబుల్ నెట్ వర్క్, టైర్–1 ఇంటర్నెట్ ప్రొటోకాల్–ఐపీ నెట్‌వర్క్ 400 పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్ అండ్ పోస్టాఫీస్ ప్రొటో కాల్ –పీఓపీలు అంతటా 240కు పైగా దేశాలను, భూభాగాలను అనుసంధానం చేస్తుంది.

అలాగే ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో డేటా సెంటర్, కో–లొకేషన్ ఫెసిలిటీలు ఉన్నాయి. టాటా కమ్యూనికేషన్స్ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల పరిధిలో రారాజులా భారత్ వెలుగుతోంది.

**9.Yotta**

హిరానందని గ్రూప్ ఆధ్వర్యంలోని Yotta భారీ డేటా సెంటర్ పార్కుల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది. దీనికి చెందిన 50కు పైగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన డేటా సెంటర్ పార్కులు ఒక ర్యాక్ నుండి పూర్తి భవనం వరకు లేదా విస్తృతశ్రేణి సేవలను అందించే డేటా సెంటర్‌ల వరకు మొత్తం 11 డేటా సెంటర్లను కలిగి ఉన్నాయి. ఇది అత్యంత అనుభవజ్ఞులైన, ధ్రువీకృత డేటా సెంటర్ డిజైన్ బృందాన్ని కలిగి ఉంది. వారు ఎలక్ట్రికల్, మెకానికల్, హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిష నింగ్ సిస్టమ్– హెచ్‌వీఏసీ, ఆటోమేషన్, ఫైర్ ఫైటింగ్, భౌతిక భద్రతలో అత్యుత్తమ నైపుణ్యాన్ని కలిగి ఉన్నారని Yotta పేర్కొంది.

**– జాగృతి డెస్క్**

# 'కమల' వికాస విస్తరణలకు

**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ తన ప్రాధాన్యతను పెంచుకోడానికి పలువిధాలుగా కృషి చేస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు మరింత దగ్గరయ్యేలా సంచార జాతుల సదస్సు, విశ్వకర్మ యజ్ఞం, ధన్వంతరి జయంతి, యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి అందుతున్న అపారమైన సహకారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఒక బహుముఖ వ్యూహాన్ని రూపొందించింది.**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో విజయవాడలో అక్టోబరు 22న జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో చర్చించిన నాలుగు ప్రధాన అంశాలు... 'మనసులో మాట', 'చేరువ', 'జనవారధి', 'మన జెండా.. మన వూరు' కార్యక్రమాలు ప్రజలతో పార్టీ అనుబంధాన్ని పెంచుకోవడానికి వ్యూహాత్మక మార్గాన్ని నిర్దేశిస్తున్నాయి. ఈ సమావేశం, ప్రధానంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయడంపై దృష్టి సారించింది.

రాష్ట్రంలో సమన్వయంతో ఎన్నికల్లో పోటీ చేయాలని ఎన్డీయే కూటమి పిలుపు నివ్వడంతో పాటు, విజయానికి ఐక్యత అత్యంత అవసరమని, క్షేత్ర స్థాయిలో అన్ని భాగస్వామ్య పక్షాల మధ్య బలమైన సమన్వయం నెలకొనాలని మాధవ్ స్పష్టం చేశారు. స్థానికసంస్థల ఎన్నికలు కేవలం అధికార పీఠాన్ని అధిరోహించడానికి మాత్రమే కాక, గ్రామ స్థాయి నుంచి ప్రజల నాడిని, వారి మద్దతును తెలుసుకోవడానికి ఒక పరీక్ష వంటివి. అందుకే, ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సాధారణ ఎన్నికలకు దిక్సూచిగా మారే అవకాశం ఉన్నందున, సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

**క్షేత్ర స్థాయికి నాయకత్వం**

పార్టీని పునాది స్థాయిలో పటిష్ట పరిచేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణను ప్రకటించారు. ఇందులో భాగంగా, నవంబర్ మొదటి వారంలో జిల్లా పదాధికారులు ఎంపిక చేసిన మండలంలో కనీసం ఒక రోజు పర్యటన చేయాలని నిర్ణయించారు. మండల స్థాయిలోని కార్యకర్తలతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకోవడం, వారిలో ఉత్సాహాన్ని నింపడం, క్షేత్ర స్థాయిలో పార్టీ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో సమీక్షించడం ఈ పర్యటనల ముఖ్య ఉద్దేశం. నాయకత్వం క్షేత్ర స్థాయికి వెళ్లడం ద్వారా, కార్యకర్తలకు ఆత్మస్థైర్యం పెరిగి, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలుగుతారు.

**కార్యకర్తలకు శికణ తరగతులు**

సంస్థాగత బలోపేతం క్రమంలో శిక్షణ ప్రాధాన్యతను గుర్తిస్తూ, నవంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు జోన్ల వారీగా గ్రామస్థాయి కార్యకర్తలతో కార్యశాలలు నిర్వహించనున్నట్లు మాధవ్ వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్రంలో పార్టీ పాత్ర, ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టే విధానాలపై ఈ కార్యశాలల్లో శిక్షణ ఇస్తారు.

**గత విజయాలు, భవిష్యత్ లక్ష్యాలు**

పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 19 శాతం ఓటింగ్, గోదావరి జిల్లాల్లో 27 శాతం ఓటింగ్ సాధించిందని మాధవ్ గుర్తు చేశారు. ఈ గణాంకాలు పార్టీకి ఉన్న బలాన్ని, నిర్దిష్ట ప్రాంతాల్లో గల పట్టును సూచిస్తాయి. రాబోయే ఎన్నికల్లో ఈ శాతాన్ని మరింత పెంచడానికి, ప్రతి కర్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆదోని మండల పరిషత్‌ను బీజేపీ కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆదోని శాసనసభ్యుడు డాక్టర్ పార్ధ సారధిని అభినందించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎంపీ పురందేశ్వరి ఇచ్చిన పిలుపు కూడా ఇదే లక్ష్యాన్ని నొక్కి చెప్పింది.

**నాలుగు ప్రధాన కార్యక్రమాలు**

పదాధికారుల సమావేశంలో కేవలం ఎన్నికల వ్యూహాలపైనే కాకుండా, ప్రజా సంబంధాలను పెంపొందించేందుకు నాలుగు ప్రధాన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాలు పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు, ప్రజా సమస్యల పట్ల పార్టీకున్న నిబద్ధతను తెలియజేసేందుకు రూపొందించారు.

**మనసులో మాట (మన్ కీ బాత్)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా చేసే 'మన్ కీ బాత్' ప్రసంగాన్ని కేవలం వినడానికే పరిమితం కాకుండా విద్యార్థులు,యువతకు ఆ కార్యక్రమంపై క్విజ్ పోటీలు





# వ్యూహాత్మక కార్యాచరణ

ప్రజా సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహాయం, పథకాల వివరాలు ప్రజల్లోకి బలంగా వెళ్లడం ద్వారా, కేంద్రం పట్ల విశ్వసనీయత పెరిగి, స్థానిక నాయకత్వానికి బలం చేకూరుతుందని అంటున్నారు.

నిర్వహించడం ద్వారా వారిని ఆకర్షించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా మోదీ పాలనపై సానుకూల చర్చను సృష్టించడం లక్ష్యంగా పేర్కొన్నారు.

**చేరువ**

ప్రజా సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహాయం, పథకాల వివరాలు ప్రజల్లోకి బలంగా వెళ్లడం ద్వారా, కేంద్రం పట్ల విశ్వసనీయత పెరిగి, స్థానిక నాయకత్వానికి బలం చేకూరుతుందని అంటున్నారు.

**జనతా వారధి**

ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లేందుకు 'జనతా వారధి' ఒక చక్కడి వేదికగా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా, బీజేపీ కార్యకర్తలు స్థానిక సమస్యల పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా నిలబడాలని చెప్పారు.

**మన జెండా.. మన వూరు**

జాతీయవాదాన్ని, పార్టీ గుర్తింపును పెంపొందించేందుకు ప్రతి గ్రామంలో బీజేపీ పతాకాలను ఆవిష్కరించాలని నిర్ణయించారు. దీనికి అదనంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించడం ద్వారా పార్టీని దేశభక్తి, సమైక్యత అనే భావజాలంతో మరింతగా అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రయత్నాలు పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడానికి దోహదపడతాయని భావిస్తున్నారు.

**సామాజిక వర్గాల ఆదరణ**

పార్టీ తన సంస్థాగత విస్తరణలో భాగంగా కేవలం రాజకీయ నాయకత్వంపైనే కాకుండా, రాష్ట్రంలోని వివిధ సామాజిక వర్గాలకు చేరువ కావడానికి ఒక బలమైన కార్యాచరణను అమలు చేస్తోంది. ఈ వ్యూహం పార్టీకి సామాజిక న్యాయం పట్ల, అట్టడుగు వర్గాల సంక్షేమం పట్ల గల నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ లక్ష్యాలను చేరుకోవడానికి, పార్టీ కొన్ని ముఖ్య కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించింది.

**నిర్దిష్ట వర్గాలపై దృష్టి**

**సంచార జాతులు:** విజయవాడలో ప్రత్యేకంగా సంచార జాతుల సభను నిర్వహించడం ద్వారా, ఈ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెలికి తీయడానికి బీజేపీ ప్రయత్నించింది. ఈ వర్గాలకు సరైన గుర్తింపు, విద్య, ఉపాధి అవకాశాలు, భూమి హక్కులు వంటి క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడం ద్వారా వారి అభిమానాన్ని చూరగొనాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**విశ్వకర్మలు:** అమరావతిలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమం, ఈ వృత్తిదారులు, కళాకారుల వర్గానికి పార్టీ ఇస్తున్న గౌరవాన్ని, ప్రాధాన్యతను సూచిస్తుంది. తమ వృత్తులలో నైపుణ్యాన్ని పెంచుకోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా వారి సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ కృషి చేస్తోంది.

**ధన్వంతరి జయంతి**

తిరుపతిలో ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా, నాయీ బ్రాహ్మణుల సమస్యలపై గళం విప్పింది. నాయీ బ్రాహ్మణులు తమ వృత్తితో పాటు ధన్వంతరి ఆయుర్వేదాన్ని కూడా అభ్యసించి ప్రచారం చేశారని పేర్కొంది. వారు బలహీనులు కాదని అత్యంత బలవంతులని పేర్కొంది. వీరి వృత్తుల్లోకి కార్పొరేట్లు చొచ్చుకు వచ్చి వారి జీవనోపాధికి గండికొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వారికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావిస్తూ వీరికి అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేలా కృషి చేస్తామని పార్టీ హామీ ఇచ్చింది.

వెనుకబడినవర్గాల కోసం కూడా పార్టీ పరంగా కార్యక్రమాలు నిర్వహించడం, బీజేపీ సమ్మిళిత రాజకీయ వైఖరికి నిదర్శనం. గతంలోనూ రాజకీయ ప్రాధాన్యత లభించని ఈ వర్గాల సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారం కోసం గట్టి ప్రయత్నాలు చేయడం ద్వారా పార్టీ వారి అభిమానాన్ని, నమ్మకాన్ని పొంద గలిగింది. ఈ చర్యలు కేవలం ఎన్నికల వ్యూహంలో భాగంగా కాకుండా, పార్టీ సిద్ధాంత పరమైన సామాజిక న్యాయం లక్ష్యానికి అనుగుణంగా ఉన్నాయి. ఇలా బీజేపీ తన రాజకీయ పునాదిని కేవలం అగ్రవర్ణాలకే కాకుండా, అన్ని అణగారిన వర్గాలకు విస్తరించడానికి కృషి చేస్తోంది.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్



# జ్ఞానం ఎలా లభిస్తుంది?

**పాశ్చాత్యులు ప్రాచీన కాలం నుంచి భౌతికవాదులే. వారి వాదనలన్నింటికీ తర్కమే ప్రమాణం. మన వేదాంతశాస్త్రం తర్కాన్ని ఆత్మజ్ఞానానికి అవరోధంగానే భావిస్తుంది. భౌతికవాదులకి భిన్నంగా సోక్రటీసు సదాచారాన్ని పాటించడం వల్లనే జ్ఞానం లభిస్తుందని చెప్పాడు. అతడి శిష్యులు అతని సిద్ధాంతాన్ని మరింత ముందుకు తీసుకుపోయారు కానీ, భౌతికవాదులు మాత్రం వాటిని నీతులు చెప్పడంగానే పరిగణించారు.**

డెమాక్రటీస్ (సా.పూ. 460-357) అభిప్రాయం ప్రకారం, 'ఇంద్రియాల వల్లనే జ్ఞానం ఉత్పన్నం అవుతుంది. ఒకచోట సత్యంగా కనిపించింది మరొకచోట అసత్యంగా కూడా మారిపోవచ్చు.' అతని సిద్ధాంతంలో మానవ అనుభూతికి మాత్రమే సర్వాధిక మహత్వం ఉంది. వితండవాదులు (సోఫిస్టులు) చెప్పేది కూడా ఇదే.

భౌతికవాదుల దృష్టిలో, 'ధార్మిక ప్రచారం వల్ల తత్త్వశాస్త్ర పురోగతి కుంటుబడుతోంది. మానవుని మేధకు పరిమితులు ఏర్పడుతున్నాయి. ధార్మికులకు తత్త్వజ్ఞానం లభించదు. ప్రతి మానవుడిలో దుర్భేద్య మైన అంధకారం స్వభావసిద్ధంగా ఉంటుంది. అందువల్లనే ప్రకృతి కూడా రహస్యభూతంగా ఉండిపోతోంది.

సిద్ధాంత రీత్యా భౌతికవాదులు ధార్మికవాదాన్ని చాలా వికృతరూపంలో వ్యక్తం చేస్తుంటారు. దహించబడుతున్నవాడు దహించే వస్తువుగా ఉండలేదు. అలాగే జ్ఞాత (తెలుసుకుంటున్నవాడు) జ్ఞానం ఒకటి కావడానికి అవకాశం లేదు.

ఒక వస్తువు రూపాన్ని చెవుల ద్వారా తెలుసుకోవడం సాధ్యం కాదు. కన్నుల ద్వారా మాత్రమే తెలుసుకోగలం. సరిగ్గా అలాగే శబ్ద స్పర్శాది గుణపంచకాల ద్వారా మాత్రమే పదార్థం ఇంద్రియ గోచరం అవుతుంది. అంతమాత్రాన ఇంద్రియాల ద్వారా మాత్రమే అన్నింటినీ తెలుసుకోజాలం. మన గ్రహణ పరిధికి మించిన విషయాలు, కేవలం అనుమానం లేదా శబ్దప్రమాణం ద్వారా మాత్రమే తెలుసుకోగలం.

వ్యక్తిగతమైన బుద్ధి పరిణతిని బట్టి సూక్ష్మం బోధపడుతుంది. అందువల్లనే తర్కాన్ని అనుసరించినప్పుడు ఒక వ్యక్తి గొప్ప తెలివితేటలు కలవాడైతే అతను చెప్పింది సిద్ధాంతం అవుతుంది. అయితే ఆ తరువాత ఎప్పుడైనా వేరే ఏదైనా పక్షానికి చెందిన వ్యక్తి ఇతనికంటే అధిక బుద్ధిమంతుడైతే మొదటివాడి సిద్ధాంతం పనిచేయడం మానేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో జ్ఞానం కూడా అస్థిరంగా ఉండిపోవలసి వస్తుంది.

కౌశల్యం కలిగిన మానవులు గొప్ప ప్రయత్నంతో అర్థాన్ని తర్కసిద్ధంగా రూపొందిస్తుంటారు. ఆ అర్థాన్ని మరోరకమైన కౌశల్యం కలిగిన తార్కికులు తమదైన అనుమాన ప్రమాణం-తర్కాల ద్వారా మరోరకంగా రూపొందిస్తుంటారు. ఇదే విధంగా పూర్వం ఒక ఊహతో సిద్ధపడిన అర్థాన్ని ఖండించి నవీన అర్థాన్ని కల్పిస్తారు. మళ్లీ వారి వాదాన్ని ఖండించి మరో కొత్త అర్థం సిద్ధమవుతూ ఉంటుంది. కాబట్టి ఏదైనా ఒక తత్త్వాన్ని నిర్ణయించడం కోసం చాలా ముందు జాగ్రత్తతో తర్కాన్ని ప్రయోగించాల్సి ఉంటుంది.

సోక్రటీస్ అభిప్రాయంలో, 'సదాచారాన్ని పాటించడం ద్వారా మాత్రమే సమ్యక్ జ్ఞానం లభిస్తుంది. అట్టి జ్ఞానం అందరు మానవులలో ఏర్పడే సామాన్య జ్ఞానం కంటే భిన్నమైనదై ఉంటుంది. సానుకూల ఘటనల ద్వారా కార్యకారణ సంబంధంతో సమ్యక్ జ్ఞానం -త్పన్నం కావడం సంభవిస్తుంది. సమ్యక్ జ్ఞానం ఉత్కృష్ట గుణం. దీనికి వ్యాపకత్వము... గుణవిచారణల వల్ల కలుగుతుంది.'

కొంతమంది తత్త్వజ్ఞుల దృష్టిలో, 'ఎవరి జ్ఞానమైనా, ఏ జ్ఞానమైనా సంశయించ దగినదై ఉంటుంది. ఎట్టి జ్ఞానమైనా నిశ్చయాత్మకం కానేరదు'. అట్టివారి అభిప్రాయాన్ని నిరాకరిస్తూ సోక్రటీస్, 'దేవత ఒక విషయాన్ని అందరికీ తెలిసేలా చెప్పాలని అనుకోదు. అందువల్ల వారు సంశయాక్రాంతులు అవుతుంటారు. సదాచారంతో దేవతానుగ్రహం పొందడం ద్వారానే సమ్యక్ జ్ఞానం ఉత్పన్నం కావడం సంభవమే కానీ అసంభవం ఎంతమాత్రం కాదు' అని చెప్పాడు.

భౌతికవాదుల అభిప్రాయంలో సోక్రటీస్ తత్త్వం నీతివిషయకమైనది మాత్రమే. అతడు వైజ్ఞానిక అన్వేషణ కంటే ఆధ్యాత్మిక కల్పనలకే ఎక్కువ ప్రాముఖ్యమిచ్చాడు. అతడి అభిప్రాయంలో, 'కేవల బ్రహ్మము ఇంద్రియాల ద్వారా అనుభూతి చెందే విషయం కానే కాదు. అంతరాత్మలోని తత్త్వానుభూతి చేత ఉత్పన్నం అవుతుంది. న్యాయం, సదాచారం అనేవి సుబుద్ధి కలిగిన మనుష్యులకు ఆంతరిక గుణమై ఒప్పుతుంది.' అతడి ఈ తత్త్వబోధ శబ్దార్థ జ్ఞానాలకు సంబంధించిన విషయం మాత్రమే. బాహ్యజ్ఞానంపై ఆపేక్షతో ఆంతరిక జ్ఞానానికి ప్రాధాన్యమిచ్చి, దాని గురించి ఎక్కువగా చెప్పాడు.

భౌతికవాద సిద్ధాంత పద్ధతి వల్ల వారి తత్త్వశాస్త్రంలో అనుభవానికి, ప్రయోగానికి ప్రాధాన్యం ఉంటుంది. తత్త్వం అనేది కృతబుద్ధి చేత గ్రహించ వలసి ఉంటుంది. అంటే పరమేశ్వరుని అనుగ్రహం చేత సంప్రాప్తించినది, కొంత రహస్యమయమైన ఆత్మ సాక్షాత్కారం ద్వారా మాత్రమే దాని గురించిన (తత్త్వాన్ని లేదా ఆత్మను) జ్ఞానాన్ని పొందడం సాధ్యమవుతుంది.

ఇతర గ్రీకుల మార్గాలు కూడా ఇదే విధంగా 'తర్కం ద్వారా తత్త్వాన్వేషణ చేయగలుగుతాం' అనే నమ్మకంపై ఆధారపడి ఏర్పడ్డాయి. ప్లేటో అభిప్రాయం ప్రకారం, 'భౌతిక వస్తువులను సత్య పరిచయాన్ని కలిగించేవిగానే భావించాలి. సంఘటనలు అసంపూర్ణంగా, భ్రమింప చేసేవిగా ఉంటాయి. అందువల్ల ఏ సంఘటనకైనా ఏదో ఒక గంభీరమైన సత్యం మూలమై ఉంటుంది. దానినే 'శాస్త్రీయ నియమం'గా చెబుతుంటారు. సృష్టి సర్వమూ ఆ నియమాన్ని అనుసరించి ఉంటుంది. ఆ నియమాల ఆధారంగానే ఘటనలపై వ్యాఖ్య కూడా జరుగుతుంది. అదే సమయంలో మూలభూతమైన శాస్త్రీయ నియమం కూడా తెలియబడుతూ ఉంటుంది.'

**హిందీమూలం : కరపాత్రీ స్వామి**

**అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ**


INTO YOUR LIFE
SURYA
INTO YOUR LIFE, WE BRING LIGHT, WARMTH, & STRENGTH.
INTO YOUR LIFE, WE BRING SURYA ROSHNI.
Surya Roshni is the trusted companion bringing light, warmth, and care to every moment.
From purity in every sip to safe spaces, we bring innovation and reliability into your life.
Let's brighten up your world together!
Consumer Lighting | Steel & PVC Pipes | Fans | Appliances | Professional Lighting
I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY
SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya surya_roshni surya.roshni surya-roshni
Email: info@surya.in Tel.: +91-11-47108000

వాళ్లిద్దరూ తననే చూస్తున్నారు.. బహుశా చెల్లి కాబోలు జరిగింది ఏదో కథలు కథలుగా వర్ణించి అబ్బురంగా కళ్లు పెద్దవి చేసి చెబుతోంది. అక్క విస్మయంగా వింటోంది. కానీ దూరానికయినా ఆమె ముఖంలో తొణుకుతున్న సన్నని అసంతృప్తి సెగ సూటిగా గణపతిని తాకుతోంది.

దొరికిపోయినట్లు తలవంచుకుని దూకుడుగా ముందుకు వెళ్లిపోతున్నాడు.

మరికాసేపటికి వెళ్లి వెళ్లి ఎక్కడో ఆగాడు. ఎటు చూసినా కులీనులే. స్త్రీ పురుషులు.. యువతీ యువకులు. ఎవరి గుంపులలో వాళ్లు.. ముచ్చట్లలో సరదాలలో మునిగి తేలుతున్నారు. తననెవ్వరూ పట్టించుకున్నట్లు లేదు. ఒక్కసారి కాస్త విశ్రాంతిగా ఊపిరి పీల్చి దీర్ఘంగా విడిచి తలవెనక్కు తిప్పి కవ్వలలున్న గుంపు వైపు చూశాడు.

సంభ్రమం!! అక్కడ గుంపులేదు. ఇద్దరు కవ్వలలు లేరు. కేవలం ఒక్క కవ్వలే. గణపతినే చూస్తోంది.

భావరహితంగా.. తన వైపు చూస్తాడా లేదా అన్నట్లు..

చూశాడు. గతుక్కుమన్నాడు.

ఆమె నడుంపై చేతులుంచి కోపం అభినయిస్తోంది. ఇదొక కొత్త అనుభవం. కోపంతో ఊగిపోతోందా.. కోపం వచ్చినట్లు అభినయిస్తోందా.. భయపడాలా? ముచ్చటపడాలా.. ఆమె అలాగే సత్యభామలా చూస్తోంది. అటూ ఇటూ చూస్తూ మెల్లమెల్లగా ఆమెవైపు వెళ్లాడు. ఆమె మరింత ముందుకు కదిలింది. వెనగ్గా వెళ్లక తప్పడం లేదు. ఇదేదో మధురంగానే ఉందే.. మెల్లమెల్లగా వెళ్లి వెళ్లి ఎవ్వరికంటా పడకుండా మరో కుడ్యం వద్ద ఆగి వెనుక నున్న చీకటిలో కలిసిపోయింది. అరె ఏమైంది.. ఇప్పటివరకు కనపడింది. ఇంతలో మాయమై –

గబగబా దగ్గరకు వెళ్లాడు. ఆమె ఢీ కొట్టినట్లు తగిలింది.

మరి మాట రాలేదు. అతని నోటిని తన నోటితో మూసేసింది కవ్వల.

చేతిలోని నూనె తిత్తి అలాగే జారిపోకుండా పట్టుకోవడం.. ఇటు ఆమె గాఢ చుంబనాలు భరించడం.. శరీరమంతా చెప్పలేని కంపనాలతో ఊగి పోయింది. కళ్లు మూసుకుపోయాయి. కాని అలౌకిక నేత్రమేదో తెరుచుకున్నట్లు.. ఏవేవో అపురూప ప్రపంచపు ఇంద్రధనుస్సుల కాంతి వలయాలు.. వర్ణ సమ్మిశ్రమాలు.. తాకీతాకకుండా.. కనిపించి కనిపించ కుండా చుట్టూ పల్లటీలు కొడుతున్నట్లు.. శరీరమేదో మత్తెక్కి ఊగిపోతున్నట్లు..



"మళ్లీ నన్ను వదలి దాని జోలికి వెళ్లావో..?!"

"నేనెప్పుడు దాని.. చ ఛ.. ఆమె జోలికి వెళ్లను మహారాణీ! ఆమెను నువ్వు అని.. ఛఛ.. మీరు అనుకుని పొరబడ్డాను. అది మా తప్పుకాదు మన్నించండి అని అడగడానికి. అది మీ పిత్రుపాదుల నిర్వాకం. ఇద్దరిని ఒక్కలా వారు కనబట్టి మాకీ దురవస్థ.." కళ్లు మూసుకునే అనేశాడు.

"అమ్మో.. వాడు చూసేశాడా.. కొంపమునిగింది దేవుడో.." అరచినట్లు అనేసి ఎటో వెళ్లిపోయింది.

అప్పుడు సుప్తచేతన నుండి చేతనావస్థకు వచ్చాడు బందీ గణపతి.

కళ్లు తెరచి బాహ్య ప్రపంచం.. పెళ్లిబాజాలు.. తూర్యరావ విరావాలు తెలుస్తుండగానే దగ్గరగా తెలిసిన మనిషి ఒకరు స్పష్టమయ్యారు.. గుండె కొట్టుకోవడం మానేసింది.

'వీడేవిటి ఇక్కడున్నాడు?!'

* * *

మందడి కాటయ నేతృత్వంలో 'కాకతీయం' మెరుపుదళమంతా విజయవంతంగా మొదటి దశ పూర్తిచేసుకుని మొత్తం రెండువేలమంది దేవగిరి కోటలోకి ప్రవేశించారు. కోటచుట్టూ దేదీప్యమానంగా వెలిగిపోతున్న బాణసంచా వెలుగుల మధ్య ఎవరు కోట గోడలపైకి ఎక్కుతున్నారో పైనున్న సైన్యానికి కనిపించడం లేదు. ఉడుములకు చుట్టిన పెద్ద పెద్ద మోకులను పట్టి అలవోకగా పైకి ఎగబ్రాకారు. క్రింద మొసళ్ల నోట్లో సహకార దళం సిద్ధం చేసుకున్న మాంసఖండాలను వేస్తే అవి నోరు మూసుకోగా వాటిపై నుండి లంఘించి దూకేసి కోట గోడలను చేరి ఉడుముల సాయంతో కోట పైకి చేరిపోయారు. కిక్కురుమనకుండా శత్రువును చంపడం వాళ్లకు వెన్నతో పెట్టిన విద్య.

మొత్తం రెండు వేలమంది కోటలోకి దిగిపోయారు.

సహకార దళం కోట బయట మొత్తం చుట్టేసి సిద్ధంగా ఉన్నారు. లోపలినుండి ఎలాంటి పదార్థం, శవం లేదా క్షతగాత్రుడైన దళ సభ్యుడు పైనుండి బయటపడితే లిప్తలకాలంలో వాటిని అందుకుని మాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

కోట లోపల అన్ని వైపుల నుండి దిగిన వీరులు వెనువెంటనే వాళ్లు దిగిన చోట కళ్లు తిప్పి చూస్తూ ఉన్న పరిస్థితిని అవగాహన చేసుకున్నారు. తర్వాత దేవగిరి సైనిక ముద్రలున్న బట్టలను భుజాలకు కట్టుకున్నారు. ఇప్పుడు దేవగిరి సైన్యానికి, కాకతీయ దళానికి తేడా పట్టుకోవడం కష్టమే. కొందరి వద్ద మారు వేషానికి తగిన మీసాలు, గెడ్డాలు.. వగైరా ఉండగా అందరి దుస్తులపై దేవగిరి సైనికుల దుస్తులపై ఉండే యాదవ కేతనం చిహ్నాలున్నాయి.

కోట చుట్టూ అనేకానేక ద్వారాలున్నాయి. అక్కడ మాత్రమే దేవగిరి భటులు

‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

# గణపతిదేవుడు




8

కొంత అప్రమత్తంగా ఉన్నారు. కానీ ఇప్పుడు సమయం అర్ధరాత్రి కావడంతో వాళ్లూ కొంత నిమిత్తమాత్రంగా కనిపిస్తున్నారు. ద్వారానికి ద్వారానికి మధ్య దళం వెళ్లిపోవడానికి, బందీలను క్షేమంగా పంపించడానికి తగిన ప్రదేశం ఎంచుకుని అక్కడ ఏర్పాట్లు చేసుకున్నారు. కోట లోపల వీళ్ల ఏర్పాట్లకు తగినట్లు కోట బయట సహకారదళం సర్వసన్నద్ధమై ఉంది.

ఇక్కడ మందడి కాటయ ఇచ్చే ఆదేశాలేమీ ఉండవు. అంతా మృత్యువుతో చలగాటం. ఎవరికీ వారే శిక్షణ పొందిన విధంగా మునుముందుకు సాగిపోతున్నారు. ఒక్కరొక్కరుగా.. ఇద్దరు ముగ్గురుగా.. పరుగులెత్తుతూ నిర్దేశిత లక్ష్యం వైపుగా మౌన కెరటాల్లా ఉవ్వెత్తున వెళ్లిపోతున్నారు.

మొదటగా తమ దారికి అడ్డంగానున్న కాగడాలను, దీపాలను ఆర్పుకుంటూ శిక్షణలో చెప్పుకున్న ప్రదేశాలను గుర్తిస్తున్నారు. ప్రతి వారూ భగభగమండే ఎంత పెద్ద కాగడానయినా ఆర్పేయ గలరు. అవసరమయిన చోట నిప్పును పుట్టించే రాళ్లు దుస్తులలో ఉన్నాయి.

దేవగిరి కోట అంటే చిన్నది కాదు అదొక మహా నగరం. రెండువేలమందున్న దళం అక్కడ చీమల్లా.. కాకపోతే గండు చీమల్లా పాకుతూ పోతున్నారు.

కోట లోపలి ఓ రెండు రాజభవనాల మధ్య నున్న విశాల మండపంలో ఈ వివాహ వేడుక జరుగుతోంది. మహారాజు మొదలుకుని ప్రధాన రాజకుటుంబీకులు , నియోగ ప్రభువులు అక్కడున్నారు కాబటి నిఘా, జాగరూకత మరింత ఎక్కువగా ఉంది. కాని వివాహ సంబరాలు ఎప్పుడూ కాస్త చురుకును తగ్గిస్తాయి. అదే ఇక్కడ వర్తి స్తుంది. చాలా చోట్ల ఉన్న కాపలాదారులు ముఖ్యంగా వివాహ మండపం దగ్గరలో ఉన్న భవనాలు, ఉద్యానవనాలు, గుడులు వద్ద ఉన్న కాపలా భటులు ఒక్కచోట చేరి కబుర్లు చెప్పుకుంటున్నారు. ఒకరిద్దరు వెళ్లి పెళ్లి పందిట్లో అతిథులకు అందిస్తున్న భక్ష్యాలు, తీపులు, పులుపులు, కారాలు తెచ్చుకుని అందరూ గుంపుగా కూర్చుని తింటున్నారు.

దూరంగా ఎక్కడో విసిరేసినట్లున్న భవనాల వద్ద, ఆ ప్రాంతాలలో.. కాపలాదారులు హాయిగా కూర్చుండి విశ్రాంతిగా కనిపిస్తున్నారు. ఏ మాత్రం అప్రమత్తంగా లేరు. వారిపై హఠాత్తుగా విరుచుకు పడితే ఎదిరించేలా లేరు.

దళం లక్ష్యం చెరసాలలు.

లోపల పది పదిహేను చెరసాలలున్నాయి. కాకతీయ బందీలే వెయ్యికి పైగా ఉన్నారు. ఇక దొంగలు, హంతకులు వంటి కఠిన శిక్షలు అనుభవిస్తున్నవారు ఎందరున్నారో.. వారందరికి తగిన కారాగారాలు ఎన్ని ఉన్నాయో.. కారాగా రాలను వెదుకుతూ పోతున్నారు. కొందరు కొన్ని చెరసాలలను గుర్తించారు. చెరసాల కాపలా భటులు.. ఆరు బయట పచ్చికలో పరుండి దూరం నుండి గాలిలో తేలివస్తున్న వివాహ మేళ తాళాలు వింటున్నారు.

మెరుపు వీరులు మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ కారాగారాలలోకి ప్రవేశించారు. లోపలికి వెళ్లి అక్కడున్న వాతావరణం చూసి నిర్ఘాంతపోయారు. ఆ కారాగారంలో ఉన్న సగంమంది బ్రతికి ఉన్నరో లేదో తెలియదు. కొందరు ఏదో మగతలో పడి ఉన్నారు. కాలు చెయ్యి కదపలేని స్థితిలో చాలామంది ఉన్నారు. కారణం ఆ చెరసాలల్లో పరిస్థితి అంత దుర్భరంగా ఉంది. భయంకరమైన దుర్గంధం. ముక్కు పుటాలు పగిలిపోతున్నాయి. వెళ్లిన వారిలో కొందరు వాంతులు చేసుకున్నారు. చెరసాల చుట్టూ పాములు, జెర్రులు, తేళ్లు పాకుతున్నాయి. అవి లోపలికి బయటకు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. పగలు రాత్రి కూడా వెలుతురు ఉండదు. బలిష్టంగా దగ్గర దగ్గరగా కట్టిన రాతి గోడలు. తలెత్తితే పైన రాయి తగులుతుంది.

చెరసాలలో మూత్రశాలలు వేరుగా లేవు. బందీలకు మల విసర్జన, భోజనం వేరు వేరు కావు. విసర్జించిన మలం ఆ పంచేల్లో గడ్డకట్టి అలాగే ఉంది. ఎప్పుడో ఒకసారి మొత్తంగా చెరసాలలను కడుగుతారు. అప్పుడే బందీలను కూడా కడగడం. అదే స్నానం చేయడం. సాధారణంగా అంటు వ్యాధులు ఇక్కడి నుండే పుట్టి రాజ్యమంతా వ్యాపిస్తాయి. అప్పుడు ఈ చెరసాలను మొత్తంగా తగలబెట్టేస్తారు.

తిండి అనేదేదో ఆకుల్లో, మట్టి పాత్రల్లో తెచ్చిపెట్టి పోతారు. అవి సరిగా తినలేక వదిలేస్తే.. మిగిలిన పదార్థాలను కుక్కలు, పిల్లులు తిన్నంత తిని వదిలేస్తాయి. వాటిపై చీమలు, పురుగులు, జెర్రులు పాకుతుంటాయి. మళ్లీ రాత్రి ఆ మట్టి గిన్నెల్లోనే భోజనం లాంటిది.

ఆ జీవచ్ఛవాల నుండి కాకతీయ బందీలను గుర్తించడం కష్టమని దళానికి అర్థమైపోయింది. అందరిని ఎత్తి బయటకు తీసుకుపోదామని నిర్ణయించుకున్నారు. అందుకు మందడి కాటయ అనుమతి తప్పనిసరి. ఆయనకు పరిస్థితి విన్నవించారు.

“అనుమకొండ తీసుకుపోయినా వీళ్లంతా మళ్లీ యుద్ధానికి పనికిరారు. బ్రతికినంత కాలం జీవచ్ఛ వాలుగా కాలం వెలిబుచ్చాల్సిందే..” అన్నాడొకడు. అతని మాటల్లో ‘వీళ్ల కోసం మన శ్రమ వృధా’ అన్న ధ్వని వినపడింది. కాటయకు అర్థమైంది కాని అతడు చాలా వినమ్రుడైన యుద్ధవీరుడు. అప్పగించిన కార్యం పూర్తిచేయడమే అతనికి తెలిసిన ధర్మం.

‘‘మనకు అప్పగించిన పని మనవారిని అనుమకొండకు తీసుకుపోవడం..”

నిర్ణయాలు, చర్చలు.. లిప్తల కాలంలోనే పూర్తిచెయ్యాలి.. చేశారు.

అనంతరం కాకతీయ బందీలను అందరిని బయటకు తీయడం మొదలయ్యింది.

దాదాపు యాభై కారాగారాలలో కాకతీయ సైనికులున్నారు.

ఓ కారాగారం వద్ద అనుకోకుండా చిన్న సంఘటన జరిగింది.

ఆరోజు కోటలోని మొత్తం సైనికులకు..



మత్తి భానుమూర్తి

కేయూరుని మాటలు వింటూనే దూరంగా తన వైపే చూస్తున్న కవ్వలను దగ్గరగా రమ్మన్నట్లు చేయి ఊపి ఆమె వైపే కదిలి అతిథులను తొలగించుకుంటూ వెళ్ల సాగాడు. గణపతి వేగాన్ని చూసిన కవ్వల అటూ ఇటూ చూసి మరో కుడ్యం చాటుకు వెళ్లింది. అక్కడకే వేగంగా చేరాడు గణపతి. ఏదో అనబోయాడు. ఇప్పుడామె ఉత్సాహంగా లేదు. ఉత్సాహమే కాదు, స్నేహపూర్వక దరహాసం ముఖంలో మాయ మయింది. చాలా ఉదాత్తంగా.. దీనంగా ధ్యానంగా తదేకంగా అతనినే చూస్తూ అంది.
"నన్ను.. నన్ను పెళ్లి చేసుకుంటారా.. యువరాజా??"

ముఖ్యంగా రాత్రి పనిలో ఉన్నవారికందరకూ వివాహ మందిరం నుండే భోజనం పంపిణి చేశారు. కాపలా, గూడాచార సైనికులు.. ఎక్కడి వారికక్కడికే భోజనం అందించారు వివాహ భోజనశాల ఉద్యోగులు.

ఈ కారాగారం వద్ద నున్న నలుగురు కాపలా సైనికులకు భోజనం తీసుకుని వస్తోన్న మహిళను ఆ చీకటిలో ఓ దళ వీరుడు ఢీ కొట్టాడు. ఆమె చేతిలోని భోజన పళ్లెరం దబ్బున క్రింద పడిపోయింది. ఆమె కంగారుపడి అతనిని తిట్టింది. అతడు నోర్మూసుకుని ఊరుకుంటే సరిపోయేది. అతడు కూడా, "నోర్మూసుకుని పో.." అన్నాడు విసుగ్గా.

ఆమె వెళ్లిపోయేదల్లా ఆగిపోయింది.

ఆమె మాట్లాడేది మరాఠా తెలుగు (తెలుగుంమరాఠి) కాగా దళ సభ్యుడు మాట్లాడేది తెలుగన్నడ భాష. (తెలుగుంకన్నడ). ఆమె చటుక్కున ఆగిపోయింది. అతన్ని పరయివాడుగా, కాకతీయుడుగా గుర్తించింది.

"ఆగు ఆగు ఎవరు నువ్వు.. ఏ రాజ్యం.. చెప్పు చెప్పు.." అని వెంటాడింది.

తప్పు గ్రహించిన అతను మాట్లాడకుండా వేగంగా చీకట్లో అదృశ్యమయ్యాడు.

కీడు శంకించిన ఆమె బిగ్గరగా అరిచింది. "కాకతీయ సైన్యం కోటలోకి ప్రవేశించింది.."

అంతే.. కోట మొత్తం అప్రమత్తమయ్యింది.

నిజ పోరు మొదలయింది.

* * *

ఆ సమయానికి పెళ్లి మండపంలోనున్న కాకతీయ యువరాజు.. తన కోసం మెరుపుదళం కోటలోకి ప్రవేశించి ఘర్షణకు సిద్ధమైనదని తెలియని యువ గణపతి.. దీపరక్షకుడిగా తెలకవాని వేషంలో నూనె నింపుతూ తనను ఆకర్షించిన కవ్వల కోసం పదరానిపాట్లు ఆనందంగా పడుతున్నాడు.

కేయూరుడు..

కాస్త దూరంగా నిలబడి బిక్కు బిక్కుమంటూ దీనంగా చూస్తున్నాడు. పెళ్లికి కూడా మంచి దుస్తులు ధరించలేని అతని దీనజీవనం గుర్తొచ్చి జాలిగా చూశాడు గణపతి. కాని ఇక్కడ కేయూరుడు తనను గుర్తించాడు.. తనతో మాట్లాడాలని తపనతో చూస్తున్నాడు.

అతనితో మాట్లాడితే పెళ్లి మందిరంలో ఉన్న ఇతర యువరాజులు కూడా తనను గుర్తించవచ్చు. చేతితో నూనెతిత్తిని సరిగా పుచ్చుకుని కేయూరుడిని చూడనట్లు అటు తిరిగి మరో వైపుకు వడివడిగా వెళ్లి పోతున్నాడు గణపతి. కానీ కేయూరుడు గణపతిని వేగంగా వెంబడిస్తూ ముందుకు వెళ్లి ఆపాడు.

గణపతి ఏదో అనేలోగా కేయూరుడు చెప్పాడు. "క్షమించండి యువరాజా.. కవ్వలను యువరాజు సింఘణ ఆశిస్తున్నాడు. ఆమెను వివాహమాడాలన్న కోరికను పెద్దల వద్ద ప్రతిపాదించినట్లు తెలిసింది. మీరు.. మరి మీరు.. ఇక్క డ మీరు బందీ. అయినా తెగించి కవ్వల కోసం మారువేషంలో ఇక్కడివరకు వచ్చేశారు. తెలిస్తే మీ ప్రాణాలు.."

"ఆపు.. ఆపు కేయూరా.." పళ్ల బిగువునా అన్నాడు కోపాన్ని తొక్కిపెట్టి గణపతి.

కేయూరుడు చెప్పిన వార్తతో గణపతిని ఆవరించిన మాయతెర ఏదో తొలగినట్లుయింది. అతనిలో అప్పటివరకు అణచి పెట్టుకున్న వీరత్వం, ధీరత్వం తిరిగి ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి.

ఇప్పుడేం చెయ్యడం??

ఎలా కవ్వలను తన స్వాధీనంలోకి తీసుకోవడం.. వెనక్కు వంగి ఆమెను కళ్లతో వెదికి చూసి కేయూరునితో ఏదో చెప్పబోయాడు.

కాని అప్పటికే కేయూరుడు భయంతో వణుకుతున్నాడు.

"ఇక్కడ.. ఇక్కడే.. గూడచారులున్నారు యువరాజా.." అంటూ వణకుతున్న కళ్లతో అంతా పరికిస్తున్నాడు.

కేయూరుని మాటలు వింటూనే దూరంగా తన వైపే చూస్తున్న కవ్వలను దగ్గరగా రమ్మన్నట్లు చేయి ఊపి ఆమె వైపే కదిలి అతిథులను తొలగించుకుంటూ వెళ్ల సాగాడు. గణపతి వేగాన్ని చూసిన కవ్వల అటూ ఇటూ చూసి మరో కుడ్యం చాటుకు వెళ్లింది. అక్కడకే వేగంగా చేరాడు గణపతి. ఏదో అనబోయాడు. ఇప్పుడామె ఉత్సాహంగా లేదు. ఉత్సాహమే కాదు, స్నేహపూర్వక దరహాసం ముఖంలో మాయ మయింది. చాలా ఉదాత్తంగా.. దీనంగా ధ్యానంగా తదేకంగా అతనినే చూస్తూ అంది.

"నన్ను.. నన్ను పెళ్లి చేసుకుంటారా.. యువరాజా??"

నిర్విణ్ణుడయ్యాడు గణపతి. ఆమె అలా ఓ రాజకుమారుడ్ని అడిగే విధంగా నిజమైన గొంతుతో.. సూటైనప్రశ్న వేసింది.

అప్పటివరకూ ఉన్న హాస్యం.. అల్లరితనం.. గంతులు, చిందులు.. చిలిపితనం మంత్రం వేసినట్లు మాయమయాయి. అప్పుడతనికో సందేహం కలిగింది. సింఘణ ఆమెను కోరుతున్నట్లు.. కవ్వలకు తెలిసిందేమో..

ఏదో నిర్దిష్టంగా చెప్పబోయాడు. ఆమె వేగంగా అతని చెయ్యి పుచ్చుకుని ఎటో లాక్కుపోతూ అంది.

"అక్కడ వేగులున్నారు.. సింఘణ నియమించాడు.."

వాళ్లు తమను గుర్తించి అనుసరిస్తున్నట్లు ఆమె గుర్తించింది.

చటుక్కున ఆమెను ఆపి అడిగాడు గణపతి, "కేయూర నీకేమైనా చెప్పాడా?.."

ఆమె భీతహరిణలా వణికిపోతోంది. ఓ



వేటగాడు తనను వెంబడిస్తున్నట్లు తెలిసిన జింకపిల్ల చూపు అది. ఆమె వణికిపోతోంది. అతని కళ్లలోకి దీనంగా చూస్తోంది. రక్షించు ప్రియమిత్రుడా.. అన్నట్లుంది ఆమె చూపు. మళ్లీ అతన్ని లాక్కు పోతోంది. దూరంగా నిలబడి వాళ్లనే చూస్తున్నాడు కేయూర.

అప్పుడు జరిగిందిది.

కవ్వల వేగంగా గుంజుతూ గణపతిని లాగేసరికి అతని చేతిలోని నూనెతిత్తి గొట్టం మూత ఊడి నూనె జివ్వున పైకెగసి ఆమడదూరం వరకూ మండపం అంతా చిమ్మింది. లిప్తలకాలంలో అక్కడున్న దీపాలు భగ్గున మండి కుడ్యాలకున్న జలతారు, పట్టువస్త్రాలు తగలబడుతూ.. మంటలు మరింత ప్రజ్వరిల్లి ఎగసిపోతున్నాయి.

మండపంలోని అతిథులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడి మంటలను గుర్తించి పిచ్చికేకలు పెట్ట సాగారు. క్షణక్షణానికి వేగంగా విస్తరిస్తున్న మంటలు మండపం పైకప్పు వరకు వెళుతూ మండపాన్ని చుట్టేస్తూ కిక్కిరిసి ఉన్న రాజకుటుంబీ కులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. అలా అలా అగ్నిదేవుడు నాలుకలు చాస్తూ మండపం అన్ని వైపులకు వేగంగా విస్తరిస్తున్నాడు.

అప్పటికే జనమంతా బయటకు పరుగులు పెడుతున్నారు.

ఈ హఠాత్పరిణామాలను ఏమాత్రం ఊహించని గణపతి, కవ్వల ఒకరిచేతిలో మరొకరి చెయ్యి ఉండగా మంటలను చూస్తూ.. అప్పటికే హాహాకా రాలు మిన్నుముట్టుతున్న మండపం నుండి ఓ వైపుగా పరుగు తీశారు.

వెనుదిరిగినప్పుడు దూరంగా తమనే చూస్తోన్న కేయూరుని దగ్గరకు వెనగ్గా దీపమహిళ రావడం ఆ లిప్తలో కంటపడింది. ఇద్దరూ వేగంగా పరుగు లంఘించుకుని మండపం బయటకు వచ్చేశారు.

మండపం బయట ఇద్దరూ గట్టిగా హత్తుకుని.. నిలబడిపోయారు.

బయట పరిస్థితి మరోలా ఊహాతీతంగా ఉంది. అంతా నిద్రపోయే సమయం కాబట్టి కోట అంతా ప్రశాంతంగా నిర్మానుష్యంగా ఉండాలి కానీ అలాలేదు.

ఆ అర్ధరాత్రి కారుచీకటిలో ఎవరెవరో వేగంగా పరుగులు పెడుతున్నారు. అరుపులు, హాహాకారాలు, మసక వెలుతురులో కత్తుల మెరుపులు, దూసుకు పోతున్న బరిసెలు.. సకిలిస్తూ ఎగిరి దూకుతున్న గుర్రాలు..

గణపతి బుర్ర చురుగ్గా ఊహించింది.

'ఇది మా వాళ్ల మెరుపుదాడి కాదు కదా..'

* * *

ఓ చెరసాల వద్ద ఓ మహిళా ఉద్యోగి కాకతీయ మెరుపువీరులను గుర్తించి గావుకేకలు వేయడంతో మెరుపుదాడి యుద్ధ రూపు తీసుకుంది. అప్పటికే మొత్తం నలభై రెండు చెరసాలలున్నట్లు గుర్తించి మెరుపు వీరులందరూ ఆయా చెరసాలలను పంచు కున్నారు. కాకతీయ బందీలను మోసుకుని బయటకు తీసుకురావడం కొందరు చేస్తుంటే వారిని కొందరు చేతులపై పండబెట్టుకుని కోట అంచున ఏర్పాటు చేసిన మంచెల వద్దకు చేరుస్తున్నారు. మంచెల పైకి కొందరు చేరిస్తే కొందరు విజయ వంతంగా కోట బయటవైపు క్రిందికి దించుతున్నారు.

కోట లోపల కొన్ని కొన్ని అతి ముఖ్యమైన కూడలలో మంచి యోధులయిన మెరుపు వీరులు ఆయుధాలపై చేతులుంచి రాబోయే ఏ విపత్కర పరిణామానికయినా సిద్ధమై ఉన్నారు. వారికి దగ్గరగా ఉన్న భవంతుల చాటుగా మరి కొందరు చీకట్లో పొంచి ఉన్నారు.

ఆ మహిళ అరుపులతో దేవగిరి సైన్యం అప్రమత్త మయ్యారు. కొందరు మెరుపువీరులు వారిని చుట్టు ముట్టి దాడి చేశారు. అది ఊహించిన పరిణామమే కాబట్టి మెరుపు వీరులు నిర్దాక్షిణ్యంగా వారిని చంపేశారు. అయితే అప్పటికే కాకతీయుల మెరుపు దాడి వార్త పెళ్లి మండపంలో ఉన్న మహారాజు క్షేత్రపాలునికి, సర్వసైన్యాధ్యక్షుడు జెల్లన సేనానికి చేరింది. మహారాజుకు ఏమీ కాదని హామీ ఇచ్చి సైన్యానికి వెంటనే ఆ కాకతీయ ముష్కరులపై విరుచు కుపడి అందరిని మట్టుపెట్టవలసినదిగా దేవగిరికోట రక్షణ దళనాయకుడు భృంగదేవునికి ఆజ్ఞ ఇచ్చాడు. కోట రక్షణ సైన్యం మొత్తంగా కోట లోపలికి రావలసినదిగా బయట దండోరా వేయించాడు భృంగదేవుడు. **(సశేషం)**

## జాగృతి యాప్ వినియోగంపై విన్నపం

ఏడున్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానంలో సాంస్కృతిక ఔన్నత్యం, రాజకీయాలు, సామాజిక అంశాలు, వర్తమాన సమస్యలు, కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, పర్యావరణం వంటి పలు అంశాలను చర్చించే విలువైన ఎన్నో వ్యాసాలను జాగృతి అందిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం సంఘ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాము.

**ఈ సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేందుకు జాగృతి యాప్‌ని సిద్ధం చేశాం.**

యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి ప్లేస్టోర్‌లో **Jagriti Weekly** అని సర్చ్ చేయండి లేదా పక్కనున్న QR Code స్కాన్ చేయగలరు.

APP Login -ఎడమవైపు Menu మీద క్లిక్ చేసి, Login ఎంపికపై క్లిక్‌చేస్తే Login Screen కనిపిస్తుంది.

1. తెరపై కనిపించే యూజర్ నేమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావచ్చు.
2. Login Screen కింద **Click here to** login with Phone Number పైన క్లిక్ చేసి ఫోన్ నెం. నమోదు చేస్తే, మీ మొబైల్‌కి OTP వస్తుంది. OTPతో లాగిన్ అవ్వండి.

3 మొదటిసారి Login కాగానే, Password మార్పు చేసుకోమని సందేశంతో Screen వస్తుంది. మార్చుకొని, మరలా Login అవ్వాలి.

4 Dashboard: Profile information – User Id, Name, Profile status, Start, End Date, and Receipt Amount వివరాలు కనిపిస్తాయి.

5 Profile Management : View Profile–మీ వ్యక్తిగత చిరునామా, అమౌంట్ వివరాలు చెక్ చేసుకోండి. చిరునామా మార్పు కోసం పైన ఉన్న **JAGRITI** లోగోకి పక్కనే ఉన్న Edit Profileని క్లిక్ చేయండి. పోస్టల్ అడ్రసు ఇచ్చి, పిన్‌కోడ్ టైప్ చేస్తే రాష్ట్రం, జిల్లా వివరాలు వాటంతట అవే వస్తాయి. మండలం, సబ్ పోస్ట్ ఆఫీసు, సంఘ విభాగ్, జిల్లా, ఖండ/నగరాలను మీరు ఎంపిక చేస్తే సరిపోతుంది.

6 Support ticket: మీకు ఏదైనా సమస్య ఉంటే ఇందులో నమోదు చేయండి. 24 గంటలో మీకు కాల్ చేస్తాము.

7 మిగితా వివరాలు Subscriber Login Videoలో చూడండి.

**– మేనేజర్**

**అంతర్జాతీయంగా బంగారం వెండి ధరలు అనూహ్యంగా ఆకాశాన్నంటే రీతిలో పెరిగిపోతుండటం అందరినీ ఆశ్చర్య పరుస్తున్న అంశం. అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతున్న ఈ రెండు విలువైన లోహాల ధరలు ఇప్పుడు సామాన్యులకు అందుబాటులో లేని పరిస్థితి. బంగారం కొనడం కలగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడిందంటే అతిశయోక్తి కాదు. ఇందుకు కారణం ఏమిటన్నది సామాన్యుడిలో సహజంగా ఉత్పన్నమయ్యే ప్రశ్న.**



# పసిడి మహా ... సామాన్యుడికి

ప్రధానంగా వివిధ దేశాల్లో నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు బంగారం ధరలు పెరగడానికి కారణమన్నది సహజంగా చెప్పే మాట! ఇదే సమయంలో అమెరికా డాలర్ బలహీన పడటం, రాజకీయ వత్తిళ్ల నేపథ్యంలో యు.ఎస్. ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న అంచనాల నేపథ్యంలో మదుపర్లు సురక్షితమైన బంగారం కొనుగోలు వైపు మళ్లడం కూడా ఇందుకు మరో కారణం. అదీకాకుండా ట్రంప్ అనుసరిస్తున్న తలతిక్క విధానాల వల్ల యు.ఎస్. షట్‌డౌన్‌కు చేరుకుంది. ఇది కూడా మదుపర్లలో ఆందోళన కలిగించి, బంగారంవైపు మొగ్గు చూపేలా చేసిందని చెప్పవచ్చు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా బంగారం కొనుగోలు సురక్షితమైనదిగా మదుపర్లు భావిస్తారు. అంతేకాకుండా డాలర్ ప్రమేయాన్ని తగ్గించే ప్రయత్నంలో భాగంగా భారత్, రష్యా, చైనాల కేంద్ర బ్యాంకులు పెద్దమొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తుండటంతో డిమాండ్ విపరీతంగా పెరిగి ఈ లోహం ధరలు ఆకాశాన్నంటే రీతిలో పరుగులు పెడుతున్నాయని వాణిజ్య వర్గాలు చెప్పే మాట. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు వాణిజ్య యుద్ధాలకు దారితీస్తున్న క్రమంలో ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా భారత్, చైనా వంటి అతిపెద్ద మార్కెట్లు కలిగిన దేశాలు ప్రపంచ వాణిజ్యంలో డాలర్ పెత్తనాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. డాలర్ బూచిని చూపిస్తూ అమెరికా ఆంక్షల పేరుతో అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలు ఇప్పుడు ప్రపంచ దేశాలకు గుదిబండగా మారి, వాటి వాణిజ్యాలను దెబ్బతిపడమే కాదు... ఆర్థిక వ్యవస్థలు కుదేలయ్యే పరిస్థితి ఏర్పడటంతో ఆయా దేశాలు మేల్కొని ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఈ పరిణామాలతో సంప్రదాయ ద్రవ్య వ్యవస్థలపై విశ్వాసం సన్నగిల్లుతోంది. ఈ



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

నేపథ్యంలో డాలర్ వంటి ఫియట్ కరెన్సీల నుంచి బంగారం ఆధారిత ఈటీఎఫ్‌లు, డిజిటల్ బంగారం వంటి సాధనాల ద్వారా బంగారంపై పెట్టుబడులు పుంజుకోవడంతో ధరలపై ఒత్తిడి పెరుగుతోంది.

ఇక మనదేశం విషయానికి వస్తే ధరతో సంబంధం లేకుండా, పండుగలు, పబ్బాలకు బంగారాన్ని పెద్దమొత్తంలో కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఉదాహరణకు మొన్నటి ధన త్రయోదశి నాడు ఒక్కరోజే దేశవ్యాప్తంగా 46 టన్నుల బంగారం అమ్మకం నమోదు కావడం ఇందుకు గొప్ప ఉదాహరణ. దీని విలువ రూ.65వేల కోట్లు! అలాగే .15వేల కోట్ల మేర వెండి కొనుగోళ్లు జరిగాయి. గత ఏడాది ఇదేరోజున దేశంలో 25 టన్నుల బంగారం కొనుగోళ్లు జరిగా యి! అంటే ఈ ఏడాది 21 టన్నులు అధికం! తనవద్ద గల బంగారం నిల్వలను చూపుతూ, ప్రపంచాన్ని డాలర్‌తో శాసించాలనుకుంటున్న ట్రంప్ ఈ కొనుగోళ్లు చూస్తే ఒక్కసారి కళ్లు తేలవేయకుండా ఉండలేడు! అదీ భారత్ మార్కెట్ సత్తా!

**పెరిగిన బంగారం ఈటీఎఫ్ లావాదేవీలు**

పైన చెప్పిన కారణాల మాట ఎలా ఉన్నా బంగారం ధరలు ఇంత తీవ్ర స్థాయిలో పెరగడానికి బంగారం ఆధారంగా జరిగే ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్) లావాదేవీలు విపరీతంగా పెరగడమ ప్రధాన కారణం! ఈటీఎఫ్ సాధారణంగా బంగారం, స్టాక్‌లు, బాండ్లు వంటి స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో ట్రేడ్ అయ్యే ఆస్తుల లావాదేవీలను ఎప్పటికప్పుడు గమనిస్తుంటుంది. దీనివల్ల ఇటువంటి వస్తురూపంగా ఉండే ఆస్తులు మదుపర్లకు మరింత ఎక్కువగా అందుబాటులోకి వస్తాయి. నిజానికి మొట్టమొదటి బంగారం ఆధారిత ఈటీఎఫ్‌ను 2003లో ప్రవేశపెట్టారు. మొదట్లో ఇది సాధారణ మదుపర్లకు అందుబాటులో ఉండేది కాదు. దీనిపై పెట్టుబడులు పెట్టాలన్నా వీరికి చాలా కష్టసాధ్యంగా ఉండేది. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చి బంగారం ఆధారిత ఈటీఎఫ్ అందరికీ అందుబాటులోకి రావడంతో, స్టాక్‌లు, బాండ్ల మాదిరిగానే బంగారాన్ని కూడా ట్రేడింగ్ చేసుకునే అవకాశం ఏర్పడింది. సరిగ్గా ఇదే సమయంలో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న అస్థిరత, వాణిజ్య యుద్ధాలు, కరెన్సీల విలువల హెచ్చుతగ్గుల నేపథ్యంలో మదుపర్లు ఈ బంగారం ఆధారిత ఈటీఎఫ్‌లపై పెట్టుబడులు పెట్టడం సురక్షితమని భావిస్తున్నారు.

**బంగారం కొనుగోళ్లపై దృష్టి**

డాలర్ పెత్తనాన్ని అడ్డుకోవడం కోసం, భారత్, రష్యా, చైనా వంటి దేశాల కేంద్ర బ్యాంకులు డాలర్ రిజర్వ్ స్థానంలో బంగారాన్ని పెద్దమొత్తంలో కొనుగోలు చేస్తున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అంచనా ప్రకారం ఉద్గమిస్తున్న మార్కెట్ వ్యవస్థల్లో 2006లో 10,300 టన్నుల బంగారం నిల్వలుండగా, 2025 నాటికి ఈ నిల్వలు ఏకంగా 161 శాతం పెరిగాయి. అంటే వివిధ ఆర్థిక వ్యవస్థలు క్రమంగా డాలర్ నుంచి దూరం కావడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఈ బంగారం కొనుగోళ్లను విస్తృతంగా చేపట్టడానికి కారణమని చెప్పాలి. అంతేకాదు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తెస్తున్న ఒత్తిడి నేపథ్యంలో యుఎస్‌కు అనుకూలంగా ఉన్న బ్రిటన్, జపాన్, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా యు.ఎస్. డాలర్‌తో పాటు, బ్రిటిష్ పౌండ్, యూరో, జపనీస్ యెన్ కరెన్సీల వినియోగంపై ఆంక్షలు విధించడంతో మిగిలిన ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థ 'స్విఫ్ట్' నుంచి రష్యాను మినహాయించడం, యుక్రెయిన్‌కు ఆర్థిక మద్దతు కల్పించేందుకు రష్యా కేంద్ర బ్యాంకు రిజర్వ్‌లను స్తంభింపజేయడం వంటి చర్యలకు



# ...ప్రియం...
# ...కి తీరని కల



యు.ఎస్. ఇతర యూరోపియన్ దేశాలు ఉపక్ర మించాయి. ఈ చర్యలు ఒక్కసారి ఉద్గమిస్తున్న మార్కెట్లను మేల్కొనేలా చేశాయి. ఫలితంగా ఈ దేశాలు కూడా బంగారం నిల్వలను పెంచుకోవడమే శ్రేయస్కరమని భావించి ఆదిశగా కొనుగోళ్లు మొదలు పెట్టాయి. ఆవిధంగా ఉద్గమిస్తున్న మార్కెట్లు డీ-డాల రైజేషన్ ప్రక్రియను కొనసాగిస్తూనే వున్నాయి. ఈ నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఆంక్షల పేరుతో తమకు తామే కష్టాలను కోరి తెచ్చుకుంటున్నాయని, ఈ ఉద్గమిస్తున్న ఆర్థిక వ్యవస్థలు భావిస్తున్నాయి. ఇక్కడ కేవలం బంగారం మాత్రమే సమస్య కాదు! రానున్న కాలంలో పశ్చిమ దేశాలు విధించే ఆంక్షల ప్రభావం పెద్దగా ఉండ బోదని కూడా వివిధ దేశాలు అంచనా వేస్తున్నాయి.

**రష్యా, చైనాల ప్రభావం**

2006లో రష్యా బంగారాన్ని అధికంగా కొనుగోలు చేయడం మొదలుపెట్టి 2014లో క్రిమియాను ఆక్రమించుకున్న తర్వాత ఈ కొనుగోళ్లను మరింతగా పెంచేసింది. ఫలితంగా ప్రపంచంలో అత్యధిక బంగారం నిల్వలున్న దేశాల్లో రష్యా ఒకటిగా నిలిచింది. ఇక చైనా కూడా తన వద్ద గల యు.ఎస్. బాండ్లను అమ్మకానికి పెట్టి, వచ్చిన మొత్తంతో బంగారం కొనుగోలు మొదలు పెట్టింది. ముఖ్యంగా అమెరికా విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో, డీ-డాలరైజేషన్ ప్రక్రియకు ఇలా శ్రీకారం చుట్టింది. ఆ విధంగా యు.ఎస్. కరెన్సీపై ఆధారపడటం తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం రష్యా, చైనాలనుంచి పెద్ద ఎత్తున డిమాండ్ కొనసాగు తున్న నేపథ్యంలో ఈటీఎఫ్‌లపై మదుపర్ల డిమాండ్ కూడా అదే స్థాయిలో ఉండబోతున్నదనేది సుస్పష్టం. అంటే బంగారం ధరల పెరుగుదల నిరంతరాయంగా కొనసాగుతుందని భావించాలి. ఈ రెండు కారకాలతో పాటు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌కు కూడా ప్రపంచ వ్యాప్తంగా ఇప్పట్లో డిమాండ్ తగ్గదు. ఫలితంగా ప్రస్తుత పరిస్థితుల్లో వీటి ధరలను అడ్డుకోవడం అసాధ్యం. ధరలు ఇదే మాదిరి కొనసాగితే బంగారం ఆధారంగా ఈటీఎఫ్‌లోకి పెట్టుబడుల ప్రభావం మరింత పెరుగుతుంది.

**వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక**

తాజాగా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ గత సెప్టెంబర్ మాసంతో ముగిసిన త్రైమాసికానికి నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ఈ మూడు నెలల కాలంలో బంగారానికి సంబంధించిన ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడుల విలువ 26 బిలియన్ డాలర్లు! ఈ ఏడాది మొదటి నుంచి తొమ్మిది నెలల కాలంలో ఈ పెట్టుబడుల మొత్తం 64 బిలియన్ డాలర్లు!! బంగారం ధరలు ఇంతగా పెరుగుతున్నప్పటికీ ఉద్గమిస్తున్న మార్కెట్ల కేంద్ర బ్యాంకులపై దీని ప్రభావం ఎంతమాత్రం లేకపోవడం విశేషం. ముఖ్యంగా ఆయా కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై భౌగోళిక, రాజకీయ కారణాలు మాత్రమే ప్రభావం చూపాయన్నది సుస్పష్టం. మొత్తంమీద చెప్పాలంటే బంగారానికి సంబంధించి ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు, ఉద్గమిస్తున్న మార్కెట్ల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై పెడుతున్న పెట్టుబడులు, ప్రస్తుతం అంతర్జాతీయంగా బంగారం ధరల పెరుగుదలకు కారణమని స్పష్టమవు తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో 2026 చివరి నాటికి ఔన్సు బంగారం ధర 4900 యు.ఎస్. డాలర్లకు చేరుతుందని గోల్డ్ మన్ సాచెస్ అంచనా వేయడం గమనార్హం. కాగా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా ప్రకారం ఈ ఏడాది తొలిరోజుల నాటికి ప్రపంచ వ్యాప్తంగా గనుల నుంచి వెలికి తీసిన బంగారం నిల్వలు 216,265 టన్నులు! ఇందులో ఆభరణాల రూపంలో వున్నది 97,149 టన్నులు, ఖడ్డీలు, నాణేల రూపంలో 48,634 టన్నులు!

**యు.ఎస్.వద్ద అధిక బంగారం నిల్వలు?**

ప్రస్తుతం యు.ఎస్. వద్ద 8,133,46 టన్నుల బంగారం నిల్వ ఉంది. ప్రస్తుత పెరిగిన బంగారం ధరతో పోలిస్తే దీని విలువ 1 ట్రిలియన్ డాలర్లను దాటిపోయింది! అయితే యు.ఎస్. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఔన్సు బంగారం విలువను 42 డాలర్లుగా అధికారికంగా నిర్ధారించింది. ఈ విలువకు, ప్రపంచ మార్కెట్‌లో ప్రస్తుత బంగారం విలువకు ఎంతమాత్రం పొంతన లేకపోవడం గమనార్హం. కాగా యు.ఎస్.వద్ద ఉన్న ఈ నిల్వలు, జర్మనీ కంటే రెండు రెట్లు, జపాన్ కంటే పదిరెట్లు అధికం!! అమెరికా వద్ద ఇంత పెద్దమొత్తంలో బంగారం నిల్వకు కొన్ని కారణాలున్నాయి. 1933లో అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేశారు. యు.ఎస్. పౌరులు బంగారం కలిగి ఉండటం చట్టవిరుద్ధమనేది ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ సారాంశం. దీంతో ప్రతి యు.ఎస్. పౌరుడు తమవద్ద వున్న బంగారాన్ని ట్రాయ్ ఔన్స్ ధర 20.67 డాలర్లకు తప్పనిసరిగా ప్రభుత్వానికి అమ్మవలసిబ వచ్చింది. 1934లో ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన పెను ఆర్థిక సంక్షోభం సమయంలో యు.ఎస్. ప్రభుత్వం గోల్డ్ రిజర్వ్ యాక్ట్ పేరుతో ఒక చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. దాని ప్రకారం ప్రభుత్వం వద్ద ఉన్న బంగారం మొత్తాన్ని ఖజానాకు తరలించారు. అలా దేశంలోని బంగారం మొత్తం ఒక్కచోటికి చేర్చి "ఫోర్ట్ నాక్స్ బులియన్ డిపాజిటరీ"ను ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 1934లో యు.ఎస్. ప్రభుత్వం బంగా రంతో పోల్చినప్పుడు డాలర్ విలువను తగ్గించింది. ఫలితంగా బంగారం నిల్వ చేసుకోవడానికి యు.ఎస్. అత్యంత సురక్షితంగా ప్రపంచ దేశాలు పరిగణించాయి. యూరప్ దేశాల్లో రాజకీయ అస్థిరత నెలకొన్న తరుణంగా ఆయా దేశాలకు చెందిన మదుపర్లు, సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను యు.ఎస్.కు తరలించాయి. యూరోపియన్ రీ-ఎరేంజ్‌మెంట్ కార్యక్రమాలను అమలు చేసినప్పుడు అమెరికా ఎగుమతులు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. ఇదే సమయంలో ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలు తమవద్ద వున్న బంగారం నిల్వలను యు.ఎస్. లోని ప్రైవేటు హోల్డిం గ్స్‌కు తరలించాయి. ఈవిధంగా అమెరికా వద్ద పెద్దమొత్తంలో బంగారం నిల్వలు పేరుకు పోయాయి. ఈ కారణంగానే అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను శాసించగలుగుతోంది. ★

# కార్తీక పున్నమి దీపం ము

దీపారాధన ద్వారా మనలోని అజ్ఞానం, అహంకారం, ఆగ్రహం, స్వార్థం,అసూయ, ద్వేషం వంటి ప్రతికూల పరిస్థితులు నశిస్తాయని, ప్రత్యేకించి కార్తిక పున్నమి నాడు దీపారాధనతో ఆత్మజ్ఞానం అవుతుందని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. నిత్య దీపారాధన విశేషం కాగా కార్తిక దీపం,అందునా కార్తిక పౌర్ణమి దీపారాధనను సర్వపాపహరం, సకలార్థ సాధకంగా చెబుతారు.

**'దీపదో లభతే విద్యాం దీపదో లభతే శ్రుతం దీపదో లభతే చాయుః దీపదో లభతే దివమ్'**

(దీపం వెలిగించినవారు విద్యావంతులు, జ్ఞానవంతులు, ఆయుష్మంతులు అవుతారు.మోక్షాన్ని పొందుతారు) అని శాస్త్రవాక్కు. ఆత్మ చెడు కర్మల నుంచి శుద్ధి పొంది, పరమాత్మతతో అనుబంధాన్ని పెంచు కుంటుందని పెద్దలు అంటారు. ఈ పౌర్ణమి నాడు నెయ్యి లేదా అంతకంటే ఎక్కువ వత్తులను (గుత్తి వత్తులను) ఆలయాలలో, తులసికోటల వద్ద వెలిగించడం ఆచారంగా వస్తోంది. 'కారణాంతరాలతో కార్తిక మాసమంతా దీపాలు పెట్టలేకపోయినా, శుద్ధ ద్వాదశి, చతుర్దశి, పౌర్ణమినాడుదీపం వెలిగించినా కైవల్యం సిద్ధిస్తుందంటారు. శని త్రయోదశి కన్నా కార్తిక పౌర్ణమి వందరెట్లు పుణ్య ఫలితాలను అను గ్రహిస్తుంది' అని శాస్త్రం.

దీపారాధనకు సంబంధించి కార్తిక మాసానికి, ఈ నెలలోని పూర్ణిమకు మరింత ప్రాధాన్యం ఉంది.ఆనాడు తప్పనిసరిగా దీపాలు పెట్టడం సంప్రదాయం. దామోదరుడిని కానీ, ఉమాదేవీ సహిత త్ర్యంబకమూర్తిని కానీ ఆవాహన చేస్తారు. దీపదర్శనంతో మానవులకే కాక సృష్టిలోని సకల జీవరాశి పాపపరిహారం కావాలని ఆకాంక్షిస్తారు.

**'కీటాః పతంగాః మశకాశ్చ వృక్షాః జలేస్థలే యే నివసంతి జీవాః / దృష్ట్వా ప్రదీపం నచ జన్మభాగినః భవన్తి నిత్యం శ్వపచాహి విప్రాః:'**... ఈ దీప(జ్వాలా) దర్శనంతో జనుల పాపాలే కాక కీటకాలు, పక్షులు, దోమలు, వృక్షాల జన్మనివృత్తి కావాలి. నీటిలోని చేపలు, ఇతర జలచరాలు, ఇతర జంతు జాలం పాప నివృత్తి కావాలి' అని భావం.

పూర్ణచంద్రుడు ప్రకాశించే వేళ..కార్తిక పున్నమి రేయిలో చంద్రశేఖర దర్శనం, అభిషేకం, మారేడు దళాలు, జిల్లేడు పూలతో అర్చనతో విశేష ఫలితాలు సిద్ధిస్తాయంటారు. ఆ రోజున పరమేశ్వర ప్రీత్యర్థం భక్తేశ్వర్ వ్రతం పాటిస్తారు. పగలంతా నిరాహారంగా గడపి సాయంత్రం శివుడిని అభిషేకించి, మారేడు దళాలతో అర్చిస్తారు. అరటి దొప్పలలో దీపాలను ఉంచి నీటిలో వదులుతారు. క్షేత్రదర్శనం తరువాత నదీదేవతలకు దీపం వెలిగించి హారతి ఇస్తారు.

**జ్వాలాతోరణం**

కార్తిక పౌర్ణమి నాటి సాయంత్రం ఇళ్లలో, ఆలయాలలో ఆవునేతితో దీపాలను వెలిగిస్తారు. శివాలయాల ఎదుట జ్వాలాతోరణాలు వెలిగిస్తారు. దీని దర్శనం సరపాపహరణం, అనంత పుణ్యఫలం అని విశ్వసిస్తారు. ప్రధాన ఆలయానికి ఎదురుగా రెండు ఎత్తయిన కర్రలు నాటి, ఆ రెండింటినీ కలుపుతూ అడ్డంగా మరో కర్రను కడతారు. దానికి ఎండుగడ్డిని చుట్టి చంద్రదర్శనం తరువాత దానిపై నెయ్యి వేసి మంట వెలిగిస్తారు. పార్వతీపరమేశ్వరుల ఉత్సవమూర్తులు అధిష్టించిన పల్లకినీ ఈ జ్వాలా తోరణం కింద నుంచి భక్తులు మూడుసార్లు ఆలయం చుట్టూ ప్రదక్షిణగా వెళతారు. జ్వాలాతోరణంలో ఆహుతికాగా మిగిలిన గడ్డిని సేకరించి పశువుల మేతలో కలుపుకుంటే మంచిదని, తోరణంలో కాలిన గడ్డికి సంబంధించిన భస్మాన్ని నుదుట ధరిస్తే సకల ఐశ్వర్యప్రదం, సర్వరక్షాప్రదమని భావిస్తారు.

జ్వాలాతోరణ సంప్రదాయం వెనుక అనేక పురాణ గాథలు ఉన్నాయి. పాలకడలి మథనవేళ పుట్టిన హాలాహాలాన్ని లోకహితం కోసం స్వీకరించవలసిందిగా జగన్మాత శివుడిని ప్రార్థించిన సందర్భానికి సంకేతంగా ఈ ఉత్సవం జరుపుకుంటారు. గరళాన్ని గళంలో నిలిపిన పతికి ఎలాంటి హాని కలుగకూడ దని, అలా క్షేమంగా బయదపడితే చిచ్చులతోరణం కింద నుంచి నడిచివస్తామని పార్వతీదేవి మొక్కు కుందట. అలా శివపార్వతులు మూడుసార్లు దాని కింద నుంచి దాటి వెళ్లారట. మరో కథనం ప్రకారం, దానవ సంహారానికి వెళ్లిన శివుడు ఎంతకూ తిరిగి రాకపోవడంతో పార్వతీదేవి పతీవియోగ విరక్తితో అగ్ని ప్రవేశానికి సిద్ధంకాగా, శివుడు ప్రత్యక్షమై ఆమె ప్రయత్నాన్ని నివారించాడు. ఆ చితిని జ్వాలా తోరణంగా మార్చి, వారిద్దరు విలాసంగా దానికి మూడుసార్లు ప్రదక్షిణ చేశారు.



ఆధ్యాత్మిక, యోగసాధనలకు కార్తిక పౌర్ణమి విశిష్టమైనదని,ఆనాటి ధ్యానం, దేవతార్చన విశేష ఫలితాలనిస్తాయని పారమార్థిక సాధకుల భావన. ఆనాడు దీపాలు వెలిగించడాన్ని 'దేవ దీపావళి' అంటారు. మహేశ్వరుడు త్రిపురాసు రుడిని సంహరించిన ఉదంతాన్ని స్మరించుకుంటూ ఆనాటి రాత్రి దీపోత్సవం నిర్వహిస్తారు. ఈ పూర్ణిమను 'త్రిపురి/త్రిపురారి పూర్ణిమ' అనీ అంటారు.రోజుకు ఒక్కటి వంతున మూడు వందల అరవై వత్తులను ఆ రోజున శివకేశవుల సన్నిధిలో వెలిగిస్తారు. పున్నమి నాటి వెన్నెల ఆరోగ్యకరమనే భావనతో, ముఖ్యంగా కార్తిక పున్నమి నాడు వెన్నెల్లో పరమాన్నం వండుకొని పూజాదికాలు నిర్వర్తించి, ప్రసాదాలు స్వీకరించే సంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో ఉంది.

**అరుణాచలేశ్వరంలో...**

తమిళనాడులోని అరుణాచలంలో అగ్నిలింగంగా వెలుగొందుతున్న ఆదిదేవుడి ఉత్సవాలలో కార్తిక పౌర్ణమి నాటి దీపారాధన అత్యంత విశిష్టమైనది. ఈ కృత్తికా దీపోత్సవం జగత్ప్రసిద్ధం. దీనిని 'కుమార దర్శనం' అనీ అంటారు. ఆ రోజు వేకువజామున అరుణాచలేశ్వరుడి ఆలయంలో భరణీదీపం, సాయంత్రం ఆరు గంటలకు

# క్తికి సోపానం

కొండ శిఖరంపై మహాదీపం వెలిగిస్తారు. అక్కడి పెద్ద రాతిపై గల భారీ ప్రమిదలో నూనె పోసి భారీ వత్తిని వెలిగిస్తారు. కార్తిక మాసంలో కృత్తికా నక్షత్ర వేళ అరుణగిరిపై దర్శనమిస్తానని పరమేశ్వరుడు భక్తులకు అభయమిచ్చారట. అందుకు భక్తిపూర్వక కృతజ్ఞతతో ఈ మహాదీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. హిమాల యాల గుహల్లోని తాపసులు కూడా దానిని సందర్శించి పరవశు లవుతారట. పార్వతీమాత శివుడిలో ఐక్యమయ్యేం





జ్వాలా తోరణం

దుకు అరుణగిరిపై తపస్సు చేసిందని, కార్తిక పూర్ణిమ నాడు ఉజ్వల దీపస్తంభలా ప్రత్యక్షమైన ఆయన అమ్మవారిని ఐక్యం చేసుకున్నాడని పురాణగాథ. శక్తీ, శివుడు ఏకత్వమే అర్ధనారీశ్వర తత్త్వంగా చెబుతారు. ఈ క్షేత్రంలో ఏడాది పొడుగుతా గిరి ప్రదక్షిణలు ఉన్నా, పౌర్ణమినాడు విశేష సంఖ్యలో భక్తులు వస్తారు. ఇక కార్తిక పున్నమి నాడు భక్త జన సంద్రమే. ఈ క్షేత్రంలో చైత్ర,కార్తిక పౌర్ణమి నాడు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆలయం రాజగోపురం ఎదురుగా ఆ రెండు రోజులూ పెద్ద మంటలు వేయడం సంప్రదాయం. అదే సమయంలో స్వామి వారిని గిరి వలయ మార్గంలో ఊరేగించడం విశేషం.

**దీపదానం**

కార్తిక పౌర్ణమినాడు శివకేశవుల సన్నిధిలో దీపదానాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. దీపదానంతో జ్ఞానం, ఆయుర్వృద్ధి, విద్య, సకల భోగాలు కలుగుతా యని, వెయ్యి సోమయాగాలు, అగ్నిష్టోమ యాగాలు చేసినంత పుణ్యం లభిస్తుందని శాస్త్రాలు చెబుతు న్నాయి. ఈ కాలంలో దీపదానం చేసిన వారి అజ్ఞానం పటాపంచలవుతుందని చెబుతారు.

*'ఏకతస్సర్వ దానాని దీపదానం తద్వైకతః*
*కార్తికే దీపదానస్య కలాంనార్హంతి షోడశీమ్'*

(లోకంలో అన్ని దానాల్లో దీప దానం శ్రేష్ఠమైనది). బియ్యం పిండితో చలిమిడి చేసి, దానిలో వత్తివేసి వెలుగుతున్న దీపాన్ని ఉసిరికాయపై నిలబెట్టి దానం చేస్తారు. బ్రాహ్మణులతో పాటు ముత్తయదువలకు కూడా దీపదానం చేయవచ్చని, ఒకవేళ స్వీకరించే వారు లభ్యంకాని పక్షంలో ఆలయాలలో స్వామి సన్నిధిలో లేదా ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించ వచ్చని పెద్దలు చెబుతారు. దీపదానంతో జ్యోతిర్లిం గాల సందర్శన ఫలితం సిద్ధిస్తుందని ఆర్యోక్తి. శివపాదసేవతో భక్తి భావంతో ఉత్సవం చేయడం ద్వారా అనంత పుణ్యం లభిస్తుంది. ఈ తిథినాడు దీపాల నోము నోస్తారు. ఇది మూడు సంవత్సరాల పాటు కొనసాగించాల్సిన నోము. ఈ మాసంలో అన్న,విద్య, వస్త్ర దానాలు కూడా చేస్తారు.

**దేవ దీపావళి**

మానవులకు వేడుకు దీపావళి కాగా,దేవతలు జరుపుకొనే దీపోత్సవం దేవదీపావళి. భువిపై పాపవినాశనానికి ఆనంద సూచకంగా దేవతలు దీపాలు వెలిగించి పండుగ జరుపుకుంటారు. త్రిపురాసురులు అనే దుష్ట రాక్షసులను దునిమి శంకరుడు త్రిపురాంతక రూపంతో లోకక్షేమం చేశాడు.ఆ సందర్భంగా దేవతలు స్వయంగా దీపాలు వెలిగించి 'పోత్సవం జరుపుకుంటారు.అందుకే దీనికి 'దేవదీపావళి' అనే పేరు వచ్చింది. కాశీ విశ్వనాథ క్షేత్రంలో దేవదీపావళి (కాశీ దేవదీపావళి)ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.గంగా ఘాట్‌లు అసంఖ్యాక దీపాలతో ప్రకాశిస్తాయి.

**కార్తిక పున్నమి విశిష్టత**

కార్తిక పున్నమి శివరాత్రితో సమానమైనదిగా చెబుతారు. హరిహర అభేదకంగా అర్చించడం ఈ మాసం విశిష్టతకాగా,దీనిని పురుషోత్తమ మాసం అంటారు. అందుకే, తిరుమలేశుడు ఉభయదేవేరులతో అరుణాచలేశ్వరుడి మహాజ్యోతిని దర్శిస్తాడట. వేదోద్ధరణకు శ్రీమహా విష్ణువు కార్తిక పున్నమినాడే మత్స్యావతారం దాల్చాడు. బృందాదేవి తులసీ మొక్కగా అవతరించారు. ఆషాఢ పూర్ణిమ నాడు ప్రారంభించిన చాతుర్మాస్య దీక్ష ఈ తిథినాటితో పరిసమాప్తమవుతుంది. తులసి, ఉసిరికి పూజలు చేస్తారు. తులసి విష్ణువుకు అత్యంత ప్రియమైనది, పరదేవతా స్వరూపమని, ఉసిరిలో లక్ష్మీదేవి ఆవాసమై ఉంటుందంటారు. కృష్ణభక్తులు 'రాసపూర్ణిమ' ఉత్సవం జరుపుకుంటారు. చాలా ప్రాంతాలలో ఈ తిథినాడు సత్యనారాయణస్వామి వ్రతం జరుపుకుంటారు. సిక్కు మత వ్యవస్థాపకుడు గురునానక్ ఈ తిథినాడే జన్మించారు.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్




# సేవానిరతి...

*ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవాఖ్యాతి*
*నూటఐదు వసంతాల చరిత్రాత్మక ఆశాజ్యోతి*
*ఎక్కడ ఎవరికి ఎప్పుడు ఏ ఆపద ఎదురైనా*
*అప్పటికప్పుడు నేనున్నానని దరిచేరి ఆదుకునే రీతి.*
*తినడానికి తిండి, తాగేందుకు నీరు, ఉండేందుకు గూడు*
*ఈ మూడూ ఉంటేనే కదా మనుగడ, ఏడుగడ!*
*తుపానులు, వరదలు, వ్యాధులూ బాధలూ, ప్రమాదాల*
*బారినపడినా ఒడ్డుకు చేరితేనేగా తీరుతుంది దడదడ!*

*బాధితుల గుండె ఘోష ఆలకించి, సకాలంలో స్పందించి,*
*ఉన్నవనరులన్నింటినీ సమీకరించి, సమర్థంగా వ్యవహరించి*
*ముందుకు సాగుమంటుంది భారతీయ సేవావాహినీ సేన*
*వెల్లివిరిసే మానవతకు ఖజానా, జన సంరక్షణ నజరానా!*
*నవంబరు నెల తొలి పక్షంలో మనందరి మనోమందిరంలో ప్రకాశించే పేరు 'రెడ్‌క్రాస్'. ఇదొక ప్రజాఉద్యమం. పలురంగాల నుంచి సమీకృతమైన కార్యకర్తలంతా ఒక్కటై నిలిచి వెలిగిస్తూ వస్తున్న బాధ్యతాయుత తత్పరతా దీపం. ఈ సొసైటీలో ఆరోగ్య సంరక్షణ, సామాజిక పరిరక్షణ విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న మహిళా మూర్తుల గురించి...*

---

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) 1920లో రూపొందిన వ్యవస్థ. దేశ స్వాతంత్ర్యానంతరం విస్తృత రూపును సంతరించుకుంది. సేవా నిరతిని వారసత్వంగా కొనసాగించడమే ప్రధాన ధ్యేయం, ధర్మం. దీనికి జాతీయస్థాయిన ఎన్నిక/ఎంపిక అయిన ప్రత్యేక బృందమంటూ ఉంది. మరీ ముఖ్యంగా మూడు దశాబ్దాలనుంచి పరిపూర్ణ స్థాయిన విధులు నిర్వహిస్తోంది.

దేశంలోని అనేకానేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపరంగా సొసైటీ శాఖలున్నాయి. వందలాది జిల్లాలకు ఇవన్నీ విస్తరించి, ఇప్పుడు సహస్రాధికంగా వ్యవస్థీకృతమై స్వచ్ఛంద సేవ, సహాయాలను సర్వత్రా అందిస్తున్నాయి.

ఎటువంటి రాజకీయ భావాలతోనూ సంబంధంలేని సొసైటీ ఇది. స్వతంత్ర స్థాయిన తన కర్తవ్యాలను తాను నిరంతరంగా నిర్వహిస్తూంటుంది. మానవత్వం, నిష్పక్షపాతం, తటస్థతత్వం, స్వేచ్ఛాయుత అనుసరణం, స్వచ్ఛంద సేవకు అంకితమైన వైనం, ఐక్యతాయుత వర్తనం, సార్వత్రిక ఆదర్శ భావనం - ఇవన్నీ సంస్థ ప్రథమ ఆదర్శాలు.

అత్యవసర సమయాల్లో సంస్థాగతంగా ఒక్కటవడం సొసైటీ కీలక లక్షణం. ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్, ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్‌ది రెడ్‌క్రాస్, ఫెడరేషన్ ఆఫ్ రెడ్‌క్రాస్ - ఇలా ఎన్ని ఏ స్థాయిల్లో ఉన్నా, జనబాహుళ్యానికి బాగా దగ్గరైనది ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీయే.

ఇందులోని ఎరుపురంగు క్రాస్ త్యాగచింతనకు ప్రతీక. చుట్టూ ఉన్న తెల్లదనం స్వచ్ఛతకు సూచిక. ఇన్నేళ్ల ప్రస్థానంలో కార్యకర్తలు ఎన్నెన్నో ప్రాణాలను కాపాడారు. మరెన్నో ఆలోచనా విధానాలను సమర్థంగా తీర్చిదిద్దారు. విశేషించి వనితలెందరో శిక్షణ ఇస్తూ, పొందుతూ, ఆరోగ్య భాగ్యాన్ని కలిగిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు తమదైన ప్రభావాన్ని కనబరుస్తూ స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తున్నారు. రక్తదాన శిబిరాల పనులు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలతో స్వస్థ సమాజాన్ని నిర్మిస్తూ వస్తున్నారు.

యుద్ధంలో గాయపడిన సైనికులకు ఉపకరించేలా శతాబ్దాల క్రితమే అంతర్జాతీయ సంఘాన్ని నిర్మించారు డ్యూనాంట్. కాలక్రమంలో ఆ లక్ష్యాలు ఇంకెంతో విస్తృతమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాలకు గురైన వారికి సాయపడేందుకు సేవలు వినియోగమయ్యాయి. దాదాపు రెండొందల దేశాల సభ్యులున్నారు. వైద్య సేవా సహాయాలు, ప్రథమ చికిత్స కార్యకలాపాలు బృహత్తర దశకు చేరేలా చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ సొసైటీ పనులు విస్తారమవుతున్నాయి.

అందిస్తున్న సేవల పరంపర అసంఖ్యాకం. బ్లడ్ బ్యాంకులు, అవసరమైన రోగులకోసం రక్తమార్పిడి కేంద్రాలు, హోమ్‌నర్సు సర్వీసులు, ప్రత్యేకించిన డే కేర్ సెంటర్లు, ఆయుష్ క్లినిక్‌లు, జీవంధార జన ఔషధశాలలు, యోగా-ప్రకృతి వైద్య సహాయాలు, సీనియర్ సిటిజన్లకు ఆదరణలు, ఇంకెన్నెన్నో.

జీవితంలో విషాదాలు కొందరికి ఎక్కువ. ఆదరించి అక్కున చేర్చుకునే చేతులకోసం ఆ కళ్లు ఎదురుచూస్తుంటాయి. అటువంటి సందర్భాల్లో రెడ్‌క్రాస్ వనితా కార్యకర్తలు మానవతా భావంతో స్పందించి పిన్నలను, వయోవృద్ధులను పరిరక్షించిన సంఘటనలు చాలా ఉన్నాయి, ఉంటున్నాయి.

విపత్తుల నుంచి బయటపడే సురక్షిత విధానాల గురించి స్త్రీలకు, పిల్లలకు ముందుగానే సంసిద్ధ శిక్షణనిస్తారు. మహిళా కార్యకర్తలు. పరిస్థితుల ప్రాబల్యంతో నిరాశ్రయులైన స్త్రీలకు పునరావాసం కల్పించడంలో ముందుంటారు. నిరుపేదలకు






అండగా నిలిచి, నిత్యావసరాలు సమకూరుస్తుంటారు. వృద్ధులను ఎంతగా ఆదరించాలో అంతగానూ ఆదరించి, ఆశాజ్యోతిని వెలిగిస్తుంటారు.

*'దారిపక్క చెట్టుకింద ఆరిన కుంపటి నిధాన*
*కూర్చున్నది ముదుసలి మూలుగుతూ*
*ముసురుతున్న ఈగలతో వేగలేక!*
*ముగ్గుబుట్ట వంటి తల, ముడతలు దేరిన దేహం*
*కాంతిలేని గాజుకళ్లు... తనకన్నా శవం నయం!*
*పడిపోయెను జబ్బుచేసి; అదుకున్నే శక్తిలేదు*
*రానున్నది చలికాలం; దిక్కులేని దీనురాలు*
*ఏళ్లు ముదిరి, కీళ్లుకదిలి, బతుకంటే కోర్కెసడలి*
*పక్కనున్న బండరాతి పగిదిన పడి ఉన్నది!'*

అలా కవితలోని దృశ్యమే కళ్లముందు కనిపించినపుడు సేవా మహిళ ఊరుకోదు. సహకార్యకర్తలతో కలిసి వెళ్లి ఆదరించి ఆదుకుంటుంది. ఎన్నివిధాల సాయాన్నయినా అందించడానికి సిద్ధమవుతుంది. మాటలకన్నా చేతలు మిన్న

# శాశ్వత స్ఫూర్తి

అని నిరూపించి తీరుతుంది. ఎందుకంటే – అభాగ్యులను ఆదరించడంలోని తత్వం అటువంటిది. స్పందించకుండా ఉండదు. సహాయం అందించకుండా వెనుతిరగదు. ఇంతటి నిబద్ధత, సేవానిరతికి మూలం రెడ్‌క్రాస్ ఆశయమే!

అంటువ్యాధులు ప్రబలినపుడు, ఆ తర్వాత మరేమైనా సమస్యలు తలెత్తినపుడు ఆ ఆర్తులకు అండగా నిలిచేదీ వనితా కార్యకర్తలే. చికిత్స కేంద్రాల్లో వెంట ఉండి సపర్యలు చేస్తుంటారు. సమస్యలు అధిగమించేలా చూస్తారు.

నగరాలు/పట్టణాల్లోని ఇతర సంస్థలు/శాఖలు/సంఘాల సహకారంతో రక్తదాన శిబిరాల నిర్వహణ.. ప్రత్యేకించి స్త్రీ కార్యకర్తలతోనే పరిపూర్తి అవుతోంది. అనేక యూనిట్ల రక్తం సమీకరణ, అవసరార్థులకు అది వినియోగించడం అంటే ప్రాణ సంరక్షణ చేయడమే! నిండు ప్రాణాన్ని కాపాడటమే.

ప్రకృతి వైపరీత్యాల వేళలు, అనంతర కాలంలో వివిధ అంశాలమీద ప్రజల్లో సదవగాహన కలిగించడమన్నది మహిళా కార్యకర్తల వల్లనే ఫలప్రదమవుతోంది. ఆత్మరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, గుండెనొప్పి వంటివి సంభవించినపుడు ఆ తీవ్రతను తగ్గించేలా ముందు జాగ్రత్తలు వంటివన్నీ కార్యకర్తలు నేర్పుతున్నారు. ఇందుకోసం కళాశాలలు, పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు.

రెడ్‌క్రాస్ యువసభ్యులు, జాతీయ సేవా పథకంవారి సౌజన్యంతో విశ్వవిద్యాలయాలు, ఇతర సంస్థల ఆవరణల్లోనూ అవగాహన సభలను మహిళా కార్యకర్తలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకీ తమ సేవలను విస్తరించి,



సేవారంగంలో ముందంజగా ఉంటున్నారు ఎప్పుడూ!

జాతినేతల జయంతులు, స్మృతిరోజులు, తదితర ప్రత్యేక సందర్భాలనూ సేవల విస్తరణ కోసమే వినియోగించుకుంటోంది రెడ్‌క్రాస్ మహిళ! విద్య, ఆరోగ్యం, సమాజసేవ ఆవశ్యకతలను సోదాహరణంగా విశదీకరిస్తున్నారు వారంతా. ఈ సమావేశాలు సహజంగానే స్ఫూర్తిమంతంగా ఉంటున్నాయి.

పోషకాహార లోపంతో బాధపడేవారికి, ముఖ్యంగా పిల్లలకు ఆశాకిరణంగా మారింది రెడ్‌క్రాస్ స్త్రీశక్తి. సహాయ సహకారాలను ముమ్మరంగా అందిస్తూ వృత్తి/ప్రవృత్తి గత సేవా సంతృప్తిని సొంతం చేసుకుంటోంది.

యువజన, మహిళా సంఘాల తోడ్పాటుతో రెడ్‌క్రాస్ మహిళల సేవలు ఊరూవాడా లెక్కకు మిక్కిలిగా జరుగుతున్నాయి. సరైన సమయంలో, తగిన వ్యక్తులకు సేవ/సహాయం చేయడంలోని ఆనందాన్ని వారంతా పొందగలుగుతున్నారు. రోజూ ఎక్కడో ఒకచోట ఏదో ఒక సేవ చేయాలన్న ఆశయంతో, ఆశావాదంతో పథంలో కొనసాగుతున్నారు. వందనీయం.

మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణం, శుచీశుభ్రతల ఆవశ్యకత తెలియచేయడం, బాల్యదశనుంచే మంచి అలవాట్లు అలవడేలా చేయడం ఈ సొసైటీ వనితలతోనే సుసాధ్యం, సులభసాధ్యమూ అవుతున్నాయి.

నేత్రదానం గురించిన అవగాహన పెంచడం, అవయవదాన ప్రాముఖ్యతను విశదీకరించడం, ఇంకెన్నో పనులు రెడ్‌క్రాస్ మహిళలే విరివిగా చేస్తున్నారు.

ఉచితంగా వైద్యశిబిరాల నిర్వహణ, నడక కార్యక్రమాల ద్వారా యువ ఆరోగ్య ప్రాచుర్యాన్ని వేగవంతం చేయడం సైతం ఆదర్శనీయాలు. ఇలా అనేకానేక పనుల నిర్మాణం, నిర్వహణం, పర్యవేక్షణం మహిళా కార్యకర్తల దీక్షాదక్షతలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నాయకత్వపటిమను నిరూపిస్తున్నాయి.

'పసిబిడ్డ కాలేయ మార్పిడికి చికిత్సపరంగా సాయం అందించండి'. ఇది ఏడునెలల వయసున్న చిన్నారికి సంబంధించి, కన్నవారి వేడుకోలు.

వ్యాధి తీవ్రతతో తల్లడిల్లుతూ – చికిత్సమాట అటుంచి, కనీసం నిత్యావసర వస్తువులూ లేని స్థితిలో ఉన్న వ్యక్తి చేతులు జోడించి ప్రార్థన. 'నాకు బతకాలని ఉంది. బతికేలా చేయండి' అని అభ్యర్థన.

ఇటువంటి సందర్భాల్లో, సమయాల్లో 'నేనున్నా' అని ముందుకొచ్చి, తాను సాయంచేసి, ఇతరులతోతూ చేయించి 'ఇదే నా లక్ష్యం' అని చాటి చెప్పే యువ సేవా తత్పరుడికి స్ఫూర్తిప్రదాత మహిళా శక్తే!

ఇవన్నీ శ్రీకాకుళంలోని రెడ్‌క్రాస్ సేవావ్యవస్థకు సంబంధించిన తాజా ఉదాహరణలు. ఇటువంటివే ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీల నిరంతర సేవల్లోనూ అంతర్భాగాలు. కార్యాచరణలో ముందు వరసన నిలవాలన్నా, అలా మరెవరైనా నిలిచేందుకూ స్ఫూర్తిగా ఉండాలన్నా ఆ శక్తి సంపన్న మహిళే. సేవానిరతికి చిరునామా ఎప్పటికీ ఆమే!



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్




# మోహిని చేతికి

**సంధ్యా సమయం. ప్రభువులు శ్రీమన్మహామండలేశ్వర కతారి సాళ్వరాజు పెరుమాళ్లు దర్బారులో ఆశీనులై, చప్పట్లు చరిచారు! తెర తొలగింది. నృత్యం ప్రారంభమైంది- క్షీరసాగర మథనం. అమృత కలశం చేబూని మోహిని.. ఓ వైపు సురులు, మరోవైపు అసురులు. ఆమె నర్తనం అపూర్వం. నవరసాలను ఒలికిస్తున్నది. నిజంగా జగన్మోహిని. కన్నార్పడం లేదు, గుటకలు వేస్తున్నాడు, సాళ్వరాజు. నృత్యం అయిపోయింది.**

రాజావారి మనసు చెదిరిపోయింది. నిద్ర, ఆకలి లేవు. సుర గిట్టదు. దుర్భర విరహవేదన, ఆ నర్తకి కోసం. అంత మోహించాడు కాబట్టే అంతఃపురానికి రమ్మని ఆదేశించాడు. క్షణమొక యుగంగా గడుస్తున్నది. ఇంతలో అందెల రవళి. ఆ నర్తకి వచ్చి రాజు ముందు నిలిచింది. ఇంతటి అపూర్వ సౌందర్యరాశిని మునుపెన్నడూ చూడలేదు అన్నాడు రాజు. మందహాసం చేస్తూ ఇకముందు కూడా చూడలేరు అన్నది. సవరం తీసింది. ఆశ్చర్యం ఆమె స్త్రీ కాదు, సారంగపాణి. పదకీర్తనాచార్యుడు.



**డా. కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

రాజావారు కంగుతిన్నారు, ఆనక తేరుకున్నారు. 'మీరు పురుషులా?! ఇంత భ్రాంతి కలిగించిన మీరు మహానటులు' అంటూ మెడలోని ముత్యాలహారాన్ని బహూకరించాడు. రాణిని పిలిపించాడు, 'చూశారా మహారాణీ! ఆయన మోహినిగా మారిపోయి మా మనసు దోచుకున్నారు? మా జీవితంలో ఇదొక మధుర ఘట్టం.' అన్నాడు.

'నా జీవితంలో కూడా!' మనసులో అనుకుంది మహారాణి.

గేయాలు, కీర్తనలు రాసేవారినే వాగ్గేయకారులనీ, పదకర్తలనీ పిలుస్తారు. దక్షిణ దేశంలోని వాగ్గేయకారులలో తాళ్లపాక అన్నమాచార్యుడు, జయదేవుడు, లీలాశుకుడు, నారాయణతీర్థులు, కంచర్ల గోపన్న, క్షేత్రయ్య, సారంగపాణి ముఖ్యులు. సారంగపాణి జీవితం, పదాల గురించి కొంచెం చర్చిద్దాం.

తెలుగులో పదమే ప్రప్రథమంగా పుట్టింది. పదం అంటే సామాన్యార్థంలో పాట. రాగతాళ సహితమై ఉండవచ్చు. పద కవితా పితామహుడు, సంకీర్త నాచార్యుడని ప్రసిద్ధి పొందిన తాళ్లపాక అన్నమాచార్యుడు సంస్కృతంలో 'సంకీర్తన లక్షణం' రచించాడు. తాళ్లపాక వారి కాలంలో సంకీర్తనానికే పదమని వ్యవహారం. దానికే గేయమని, కీర్తన, గీతం అని పేర్లు. దివ్యశక్తిని కీర్తిస్తూ పాడేది కీర్తన లేక సంకీర్తన. ఇలా గేయరూపంలోని కీర్తన భక్తుని హృదయాన్ని పరమాత్ముని పాద సన్నిధికి తీసుకువెళుతుందని నమ్ముతారు. అన్నమాచార్యులతో ఆరంభమైన సంకీర్తన కవిత శృంగార ఆధ్యాత్మిక పదాలుగా రూపు దిద్దుకొని పెద, చిన్న తిరుమాలాచార్యులతో కొనసాగి క్షేత్రయ్యతో సుస్థిరమై సారంగపాణితో విస్తరించింది. శృంగారపదాలకు ప్రసిద్ధులుగా అన్నమయ్య, క్షేత్రయ్య, సారంగపాణి(1680-1750)లను చెప్పుకోవడం పరిపాటి.

సారంగపాణి చిత్తూరు మండలంలోని కార్వేటి నగరం సంస్థానంలో ప్రసిద్ధ వాగ్గేయకారుడు. చెన్నపురి సమీపంలో పొన్నేరులో పుట్టి, కార్వేటినగరంలో స్థిరపడ్డాడు. కార్వేటినగరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లాలో ఉంది. తిరుపతికి 42 కి.మీ. ఈ ప్రాంతాన్ని 1830లో యాత్రా చరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తమ కాశీయాత్రలో భాగంగా కార్వేటి నగరంలోని కనకమ్మ సత్రంలో విడిది చేశారు. ఇక్కడ వేణుగోపాలస్వామి ఆలయం గొప్ప దర్శనీయ స్థలం. ఈ సంస్థానాన్ని నూకరాజు వేంకట పేరుమాళ్ళ రాజు 1717-1732 అతని సోదరుని పుత్రుడు నూకరాజు కార్వేటిరాజు 1733-1752గా పరిపాలన కొనసాగించారు. వారి ఆస్థాన విద్యాంసుడు సారంగపాణి.

సారంగపాణి విద్యాభ్యాసం గురించి అంతగా తెలియదు కానీ, సంస్కృత భాషా కోవిదుడని, సంగీతాభినయాల్లో పరిపూర్ణ జ్ఞానం కలవాడని ఆయన పదాలను బట్టి తెలుస్తున్నది. సారంగపాణి పదాలు అన్న పేరుతో లభించిన కీర్తనలు 201. అందులో క్షేత్రయ్య పదాలు ఆరు చేరాయి. అంటే వాస్తవంగా 195. ఇవి నాలుగు రకాలు. ప్రథమ భాగం శృంగార పదాలు, ద్వితీయ భాగం దేశీయ పదాలు, తృతీయ భాగం జాతీయ పదాలు, చతుర్థ భాగం కీర్తనలు. ఇవి నీతి, వైరాగ్య, తత్త్వ ప్రబోధాలతో ఉన్నాయి. ఆరంభంలో శృంగార పద రచన చేసినా, క్రమంగా ఉత్తమభక్తుడై తాత్వికుడై, నీతి వైరాగ్య తాత్త్విక ధోరణులతో కీర్తనలు రచించాడు. 1731లో నూకరాజు వెంకట పేరుమాళ్లురాజు ఆయనకు దుర్గరాజపురమనే అగ్రహారం దాన



మిచ్చాడు. అంత్యదశలో రాజాశ్రయం కోల్పోయి శ్రీనాథుని వలెనే, సారంగపాణి అష్టకష్టాలు అనుభవించినట్లు రజనీకాంతరావు అభిప్రాయపడడం వాస్తవమనిపిస్తుంది.

'సారంగపాణి పదాలు' పేరుతో నేలటూరి సుబ్రహ్మణ్యం విద్యా విలాస ముద్రాక్షరశాలలో 1867లో పుస్తకం ముద్రించారు. ఆ పదాలు ఎంత దూరం ప్రయాణం చేశాయంటే నేడు విజయనగరం జిల్లా బొబ్బిలి ప్రాంతంలో భాగవతులు, సాతాని వారు, వయసులో పెద్దవారు, బిచ్చగాళ్లు, సారంగపాణి పదాలను భర్తృహరి సుభాషితల్లాగా పాడుకుంటున్నారు.

***శృంగార పదాలకు వస్తే 92-పంతువరాళి-ఆది***
***పల్లవి-వారస్త్రీ నీ పక్కలో యూరకవచ్చునా***

అను-తేరకు దొచ్చేనని జూచేవో పోరాపో
వేణుగోపాల సారంగపాణి పదాలు (పేజీ-78)

***88-పంతువరాళి - చాపు***

పల్లవి-నిష్కర్షగా రాత్రికి వచ్చేవాడవైతే నిష్కాలు గొంచు రారా నేనా

అను-ముష్కరి వినను యీ శుష్క ప్రియాలు తురుష్కులు దిగివుండే లష్కర్‌లో నుండి (సా.పి.పేజీ.74).

మండపాక పార్వతీశ్వరశాస్త్రి తన చిన్నతనంలో బొబ్బిలిలో గల వేణుగోపాల స్వామి ఆలయానికి వెళ్లగా అక్కడ భాగవతులు పవ్వళింపు సేవలో పదాలు పాడడం విన్నారు. అందులో ఓ ముసలాయన "లాలనుచు వూచేరు లలన లింపునను, శ్రీల చెన్నలరు నుయ్యాలపాన్పుననూ" అని పూర్వకాలపు బాణీతో లాలిపాట పాడుతూ ఉండేవారు. ఆ పాట నాకు

# భిక్షాపాత్ర



చాలా ఆనందం కలిగించేది, రోజూ వింటున్న తనివి తీరేది కాదు. ఆ పాట విందామనే తరుచుగా వెళ తూ ఉండేవాణ్ణి. మా నాయనమ్మ శ్రావ్యమైన కంఠంతో భక్తిరసమైన పాటలు పాడుతూ ఉండేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇలా-

*హరినారాయణ గోవిందా యని*
*స్మరణ సేయవే ఓ మనసా*
*పురుషోత్తమ దామోదర కేశవ*
*భోగి శయన వేణుగోపాల హరి*

అనిన్నీ ఎంత పేదవాడే - వేణుగోపాలుడెంత పేదవాడే

*అంత పేదవాడు గాకుంటే - అలనాడు కుచేలుని*
*అటుకులకు చేసాచునా - ఓ చెలులారా*
*ఎంతపేదవాడే*
*పండ మంచమే యుంటే భావజ జనకుడూ*
*పాముపై నిద్రించునా*

అనిపాడుతూ ఉండేవారని ఆయన గుర్తు చేసుకున్నారు.

*పొట్ట నిండితే శౌరి - పొరుగిండ్లు చొరబడి*
*పొంచి వెన్న ముచ్చిలునా-ఓ చెలులారా*

అన్న మాటలు వచ్చే సరికి నా ఒళ్లు గగుర్పొడిచి మరోసారి పాడమనే వాడిని అని రాశారాయన.

శాస్త్రి గారి మనస్సుకు బాగా ఆనంద కలిగించిన పాట.

*కళ్లుపూనుకొని తిరగక మునుపే*
*కంఠ ధ్వని తగ్గిపోవక మునుపే*
*అళ్లు ముందరికి వంగక మునుపే*
*అంగము, తల, వణ కెత్తక మునుపే*
*హరినామ స్మరణ చేయక వుంటే*
*అవతల గతి యేమీ--*
*అప్పు కాపులు కలియక మునుపే*
*అన్న మొకరు తినిపించక మునుపే*
*దొప్పలోన చైగడగక మునుపే*
*దోవతి బరువై తోచక మునుపే*
*హరినామ స్మరణ సేయకవుంటే*
*అవతలగతి యేమీ*

అని పాడుతూ ఉంటే, ఇంట్లో ఉన్న ముసలమ్మల అవస్థ కళ్లకు కట్టేది.

*బొబ్బిలిలో సాతాని ఒకరు అక్షయ పాత్ర పట్టుకొని*

*అక్షయ పాత్రకు పోతే - కలదని - వొక*
*భిక్షము వేయరయా - మూల*
*నిక్షేపము త్రవ్వి నెత్తిన బెట్టేరా*

ఈ పాట నాకు చాలా ఆనందం కలిగించేది. ఇందులో 'నింద కొన్నదని కొందరు, అరువు, నీయబ్బ తోడని కొందరు' అనిన్నీ, అలాగే 'కడుపా నీవింత ఘనమైతివా', 'భక్తి లేని వ్రతము లెన్ని చేసిన ఫలము లేదు సుమ్మీ', 'పాత, కాని వస్త్రములు కట్టిన నేమి కండ్లు మూసుకొని గోణిగిన నేమి, లావుగ తిరుమణి మెత్తిన నేమి లక్ష తులసి నర్చించిన నేమి' బాగా వినేవార పార్వతీశ్వర శాస్త్రి.

అన్నమయ్య, క్షేత్రయ్య, రామదాసు, త్యాగయ్య సంకీర్తనలు, పదాలు, కృతులు స్వర సహితంగా కొన్నైనా ముద్రణకు నోచుకున్నాయి. సారంగపాణి పదాలు అందుకు నోచుకోలేదు. ఈ విషయాన్నే రజనీకాంతరావు ఇలా పేర్కొన్నారు. "కాని క్షేత్రయ్య పదాలు నేర్చుకొని, పరంపరాగతంగా పాడుకొంటూ నేటికి కొందరు మిగిలినట్లుగా, సారంగపాణి పదాలకు అంత ప్రచారం కలిగినట్లు లేదు. దానికి కారణం చిరకాలంలోనే అతనికి రాజాస్థానంలో ప్రాపు లేకపోవడమూ శిష్య పరంపరం లేక పోవడమూ కావచ్చు. అతని పదాలను స్వర ఫణితులనన్వేషించి సేకరించవలసియున్నది. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానములు చొరవ తీసుకోవలసియున్నది. అయితే ఈ



**సారంగపాణి**

విషయంలో శ్రద్ధ వహించి ప్రతీ సంవత్సరం క్రమం తప్పక సారంగపాణి ఉత్సవాలు కార్వేటి నగరం వేణుగోపాలస్వామి ఆలయంలో నడుపుచున్న ఆచార్య పి.వి.అరుణాచలం గారి కృషి అభినందనీయం' అని రాశారు.

ఇంతకీ ఆయన అంత్యదశ అంత దుర్భరం కావడానికి కారణం-

రాజావారి పిలుపు అనంతరం అక్కడ నుంచి మరొక పిలుపు వచ్చింది. వెళ్లి నిలబడవలసిన ప్రదేశం రాణీవారి అంతఃపురం. రాజావారితో కలసి సారంగపాణిని మోహిని ఆహార్యంలో చూసిన రాణికీ నిద్రలేదు. కలగకూడని కోర్కె కలిగింది మహారాణికి. అంతరంగిక చెలికత్తెతో కబురు పెట్టింది. ఫలితమే సారంగపాణి రాక.

రాజావారు మళ్లీ పిలిపించారని తెలియగానే అమాయకంగా అంతఃపురానికి అడుగుపెట్టాడు సారంగపాణి. ఎదురుగా రాణి, కోర్కెతో కాగి పోతున్నది. కామం కలిపి కళ్లు విచిత్రంగా మండు తున్నాయి. కోర్కె తీర్చమని చెయ్యి పట్టుకోబోయింది రాణి. కాళ్ల మీద పడ్డాడు సారంగపాణి!

'తల్లీ నీవు రాజుగారి భార్యవి, అమ్మతో సమానము... నీకిది తగదు' అని బతిమాలాడు.. వాపోయాడు. ఈలోగా రాజావారు రావడం, రాణి ప్లేటు పిరాయించడం.. తనని మోహించి బలవంతం చేయడానికి వచ్చాడని, లేని నేరం మోపడం జరిగి పోయాయి. విచక్షణా రహితుడైన రాజు ముందు వెనుకలు ఆలోచించకుండా, 'కళాకారుడవు కాబట్టి నిన్ను చంపకుండా వదిలేస్తున్నాను' అని చెప్పి సారంగపాణి యావదాస్తిని లాగుకొని... కట్టుబట్టలతో దేశ బహిష్కరణ విధించాడు. సారంగపాణి దుర్భర దారిద్ర్యం అనుభవిస్తూ... గత్యంతర లేక... పదాలు పాడు కుంటూ ఉంఛవృత్తి చేసుకునేవాడు. ఆయన భిక్షమెత్తి బతికినా... తెలుగుజాతికి అక్షరభిక్ష పెట్టి... సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహాను భావుడు సారంగపాణి. ★

**ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై గర్జిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ఒకప్పుడు భద్రంగా భావించిన రాత్రి బస్సు ప్రయాణం, ఇప్పుడు భయంకర కలగా మారింది. వీటిని 'మృత్యు శకటాలు' అని పిలవడం అతిశయోక్తి కాదు. తరచూ ఘోర ప్రమాదాలు, దగ్ధవుతున్న బస్సులు, వాటిలోని ప్రయాణికుల సజీవ దహనాలు అటు బస్సుయాజమాన్యాలు, ఇటు అధికారుల నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి.**




# నిబంధనలకు నీళ్లు..

అక్టోబర్ 24 తెల్లవారుజామున కర్నూలు వద్ద సంభవించిన బస్సు దగ్ధం దేశాన్ని కుదిపేసింది. ఈ దుర్ఘటనలో ద్విచక్రవాహనచోదకుడు సహా 20 మంది చెందారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో ద్విచక్రవాహనాన్ని ఢీకొని, దానిని దాదాపు 300 మీటర్ల దూరం లాక్కెళ్లింది. గంటకు వందకిలోమీటర్లకు పైగా వేగంగా వెళుతున్న బస్సు కింద ద్విచక్రవాహనం చిక్కుకుంది. బస్సు డీజిల్ ట్యాంక్ పేలి మంటలు చెలరేగి, నిమిషాల్లోనే బస్సు అగ్నికి ఆహుతైంది. మంటలు చెలరేగడాన్ని గమనించిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య బస్సును ఆపి, తోటి డ్రైవర్‌ను నిద్రలేపి, ఇద్దరూ కలిసి వాటర్ బబుల్స్‌తో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాకపోవడంతో బస్సు ముందు భాగంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. తలుపులను తెరవకుండానే వారిద్దరు పరారయ్యారు. ఫలితంగా తలుపు తెరుచుకోక ప్రయాణికుల్లో 19 మంది సజీవదహనం అయ్యారు. ద్విచక్రవాహన చోదకుడు (శివశంకర్) అంతకుముందే మరణించాడు. బస్సులో డ్రైవర్లు సహా మొత్తం 41 మంది ఉన్నారని అధికారులు నిర్ధారించారు. మృతుల్లో తెలంగాణకు చెందినవారు ఆరుగురు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఏడుగురు, కర్ణాటక, తమిళనాడుకు సంబంధించి ఇద్దరేసి, బీహార్, ఒడిశాలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. అర్హ బంధోపాధ్యాయ, మేఘనాధ్, చందన, సంధ్యా రాణి, అనూష, గిరి రావు (తెలంగాణ) జి ధాత్రి, రమేష్, అనూష, శశాంక్, మావత, శ్రీనివాస్ రెడ్డి, త్రిమూర్తులు (ఆంధ్రప్రదేశ్), ఫిలోమెన్ బేబీ, కిషోర్ కుమార్(కర్ణాటక) ప్రశాంత్, యువన్ శంకర్ రాజ్ (తమిళనాడు) అమృత్ కుమార్ (బిహార్) కెంగువా దీపక్ కుమార్ (ఒడిశా) మృతుల్లో ఉన్నారు.

ఈ బస్సు ప్రమాదానికి కారణమైన బైకర్ శివ కూడా ప్రమాద మృతుల్లో ఉన్నాడు. అయితే, బస్సు ఢీకొట్టకముందే బైకర్ శివ అతిగా మద్యం తాగి ఉండటంతో బైక్ డివైడర్ ను ఢీకొని మరణించాడు.

**విపత్తుగా మార్చిన మద్యం మత్తు**

బస్సు ప్రమాదానికి కారణమైన శివశంకర్ మద్యం తాగి వామనం నడిపినట్లు ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక వెల్లడించింది. అతను తన స్నేహితుడు ఎర్రిస్వామితో కలిసి ఒక చోట మద్యం కొనుగోలు చేసిన వీడియోలను పోలీసులు సేకరించారు. కానీ, ఈ ఘోర ప్రమాదానికి ఇది ఒక్కటే కారణమని చెప్పలేం. కేవలం బైక్ ఢీకొనడమే అంత పెద్ద అగ్ని ప్రమాదానికి కారణం కాకపోచ్చని, బస్సు డిజైన్‌లో లోపం, దానికి అక్రమంగా మార్పులు, చేర్పులు, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, ప్రమాదం, రహదారులు, రవాణాశాఖ అధికారుల నిర్లక్ష్యం... లాంటివి కారణం కావచ్చంటున్నారు..

**ఈ బస్సు మృత్యు శకటమే..!!**

ప్రమాదం బారిప పడిన బస్సు గురించి పోలీసుల దర్యాప్తులో బయటపడిన అంశాలు కలవరపరుస్తున్నాయి. ఈ బస్సు దాదాపు మృత్యు శకటమే. ఇలా దగ్ధం కాకపోయినా, మరో విధంగానైనా ఈ బస్సు అపాయకరమే. ఏదో ఒక రకంగా ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడే వాహనం. ఈ బస్సుపై రూ.23,120 విలువ గల 16 ఛలాన్లు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు గుర్తించారు. జరిమానా చెల్లించకుండానే బస్సు తెలుగు రాష్ట్రాల మధ్య, ఇతర రాష్ట్రాలకు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తోంది. ఇంతగా నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నా, అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వదిలేస్తున్నారనే వైనం ఈ ప్రమాదంతో తేటతెల్లమయ్యింది. డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. అయిదవ తరగతి విద్యార్హత మాత్రమే కలిగిన అతను, 10వ తరగతి చదివినట్లు నకిలీ సర్టిఫికెట్‌తో హెవీ లైసెన్స్ పొందినట్లు పోలీసుల విచారణలో తేలింది.

మరోవైపు.. ఆల్‌ఇండియా పర్మిట్ పేరిట ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. తాజా ఘటనతో.. భారీగా లొసుగులు బయటపడుతున్నాయి. ఈ బస్సు డయ్యూ డామన్‌లో రిజిస్ట్రేషన్ కాగా, కావేరి ట్రావెల్స్ అక్కడే ఆల్ ఇండియా పర్మిట్ తీసుకుంది. బస్సుకు ఒడిశాలోని రాయగడలో మార్పులు, చేర్పులతో ఫిట్‌నెస్ చేయించింది. కేవలం 43 సీట్లకు అనుమతి పొంది,



# గాలిలో ప్రాణాలు

వాటిని స్లీపర్‌గా మార్చి నడుపుతోంది. ఇక, ప్రమాదం బారిన పడిన బస్సు 2018లో తెలంగాణలో రిజిస్ట్రేషన్ చేసుకుంది. 2023లో ఎన్‌ఓసీతో దయ్యూ డామన్‌లో రిజిస్ట్రేషన్ మార్పు చేసుకుంది. రిజిస్ట్రేషన్ మార్చి స్లీపర్ కోచ్‌గా అక్రమానికి తెరలేపి నడుపుతోంది.

**తనిఖీల్లో విస్తుపోయే వాస్తవాలు**

ప్రస్తుత బస్సు దుర్ఘటనతో ఆర్టీఏ అధికారులు మత్తు వీడారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఆకస్మిక తనిఖీలు ప్రారంభించారు. అత్యవసర ద్వారాలు మూసి ఉండడం, సుదూర ప్రయాణాలకు కూడా ఒకే డ్రైవర్ ఉండడం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పనిచేయక పోవడం, డమ్మీ ఫైర్ పరికరాలు ఉండడం వంటి లోపాలు బయటపడుతున్నాయి. అలాంటి కొన్ని బస్సులు అక్కడికక్కడే సీజ్ చేశారు. మరికొన్నిటికి చలానాలు విధించారు.

ఈ పరిస్థితి ఒక్క కర్నూలు బస్సుకే పరిమితం కాదు. తరచూ దేశవ్యాప్తంగా పదుల సంఖ్యలో ఈ తరహా ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు హడావిడి అప్పటికే పరిమితం పరిపాటిగా మారింది. నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను రోడ్ల మీదకు రాకుండా శాశ్వత చర్యలు తీసుకొనే ప్రయత్నాలు మాత్రం లేవు.

**ప్రభుత్వాల సాయం**

రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుంటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల వంతున సాయం ప్రకటించాయి. ప్రధానమంత్రి సహాయనిధి నుంచి మరణించిన వాళ్ల కుటుంబాలకు రూ.2 లక్షలు వంతున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున అందించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు.

**బస్సుల డిజైన్లలో లోపం**

స్లీపర్ బస్సులు ప్రయాణికులకు సౌకర్యవంతంగా తోస్తున్నప్పటికీ, వాటి డిజైన్ మాత్రం ప్రాణాంతకంగా మారుతోంది. ప్రధానంగా స్లీపర్ బస్సుల్లో బెర్త్‌ల మధ్య గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండడంతో, ఇలాంటి ఆపద సమయంలో ప్రయాణికులు బయటకు రాలేకపోతున్నారు. బెర్త్‌ను అనుసంధానించే గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లగలిగే అవకాశం ఉంటోంది. ఇలాంటి అగ్ని ప్రమాదాలప్పుడు రెప్పపాటు కాలం ఆలస్యం కూడా ప్రాణాంతకమే. కానీ, స్లీపర్ బస్సుల్లో ఇరుకైన మార్గాలు, తలుపులు బ్లాక్ కావడం,

**మితిమీరిన వేగం ప్రాణాంతకం**

గతంలోని చాలా ప్రమాదాల మాదిరిగానే ప్రస్తుత దుర్ఘటనకు కూడా మితిమీరిన వేగమే కారణమని అధికారులు నిర్ధారించారు. 2022లో జరిగిన మొత్తం ప్రమాదాల్లో 72 శాతం, 2023లో 68 శాతం దుర్ఘటనలకు అతివేగమే కారణమని కేంద్ర రహదారులు, రవాణా శాఖ గణాంకాల పేర్కొంటు న్నాయి. దూర ప్రయాణ బస్సులు, ట్రక్కులు రాత్రి సమయంలోనే ఎక్కువగా నడవడం, డ్రైవర్లకు విశ్రాంతి లోపించి నిద్రమత్తుతో వాహనాలు నడపడం కూడా ఇలాంటి ప్రమాదాలకు కారణాలుగా చెబుతున్నారు. వీలైనంత తొందరగా గమ్య స్థానం చేరుకోవాలంటూ ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థల యజమానులు డ్రైవర్లపై ఒత్తిడి పెడుతూండటం కూడా ప్రాణాలతో చెలగాటంగా మారుతోందని అంటున్నారు.

**భద్రతా ప్రమాణాల జాడేది?**

చాలా ప్రైవేట్ బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉండటం లేదు. ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు పనిచేయడం లేదు. ఫైర్ ఎక్స్ టింగ్విజర్లు కూడా పనిచేయక పోవడం సాధారణంగా మారింది. కొన్ని బస్సుల్లో వాటిని పోలిన డమ్మీ ఫైర్ ఎక్స్ టింగ్విజర్లు పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. చూసేవాళ్లకు అవి ఫైర్ సేఫ్టీ పరికరాలుగా కనిపించినా.. ప్రమాదం జరిగినప్పుడు మాత్రం అవి పనిచేయవు. ఇక, ప్రాథమిక చికిత్స బాక్సులు, పరికరాలు బస్సుల్లో కనిపించక దశాబ్దాలు దాటిపోయింది. కనీసం దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే, రాత్రివేళ ప్రయాణించే బస్సుల్లో కూడా ప్రాథమిక చికిత్స కిట్‌లు ఉండటం లేదు. ప్రయాణికులను ఆకర్షించేందుకు బస్సులను లైట్లు, డిజైన్‌లతో అలంకరిస్తున్నారు తప్ప భద్రతపై మాత్రం శ్రద్ధ పెట్టడం లేదన్నది నిర్వివాదాంశం. ఈ నిర్లక్ష్యానికి మూలం అధికారుల చూసీ చూడనట్లు వ్యవహరించే తీరు, తేలికపాటి తనిఖీలు కూడా మరో కారణమని అంటున్నారు. తనిఖీలు అవసరమైనంత స్థాయిలో జరగడం లేదని సాక్షాత్తూ తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అంగీకరించారు. తనిఖీలు కఠినంగా చేస్తే అధికారులు తమను వేధిస్తున్నారని వాహనదారులు ఫిర్యాదులు చేస్తున్నారని, అందుకే కాస్త తగ్గించామని, కానీ, ఇకపై మాత్రం అలా ఉండదని ఓ హెచ్చరిక అయితే జారీచేశారు.

**కొత్త నిబంధనలు అమలవుతాయా?**

ఈ ఘటనలతో కదిలిన ప్రభుత్వం కొత్త నిబంధనలను రూపొందిస్తోంది. ఇకపై టూరిస్ట్, ట్రావెల్స్, ఆర్టీసీ, విద్యాసంస్థలు వంటి అన్ని కొత్త బస్సుల్లో అగ్ని ప్రమాదాన్ని ముందుగానే హెచ్చరించే ఫైర్ అలర్ట్ సిస్టమ్, మంటలు ఆర్పేందుకు స్ప్రింక్లర్లు, ఫైర్ సిలిండర్లు ఏర్పాటు తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. అలాంటి బస్సులకే ఫిట్ నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవస్థలు సరిగా అమలు చేసినప్పుడే వాహన రిజిస్ట్రేషన్ అనుమతిస్తారు.

పాత బస్సుల్లో కూడా దశలవారీగా ఈ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిట్‌నెస్ రెన్యువల్ సమయంలో ఫైర్ సేఫ్టీ వ్యవస్థ లేకపోతే రెన్యువల్ ఇవ్వబోమని రవాణాశాఖ స్పష్టం చేసింది. అలాగే, సింగిల్ డ్రైవర్‌లతో దూర ప్రయాణాలను నిషేధించే ఆలోచన కూడా చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కర్నూలు చిన్నటేకూరులో అగ్నికి ఆహుతైన ఆ బస్సు కేవలం ఒక వాహనం కాదు.. అది మన వ్యవస్థల వైఫల్యానికి ప్రతీక. నిబంధనలు ఉన్నా అమలు కావడం లేదు. తనిఖీలు ఉన్నా నిజాయితీ కనిపించడం లేదు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉన్నా బస్సులు మంటల్లో దహనమవుతున్నాయి. నిబంధనలకు లోబడి, భద్రతకు ప్రాధాన్యత ఇస్తేనే రోడ్డు ప్రయాణం సురక్షితమవుతుంది. లేకపోతే ప్రతి రాత్రి రోడ్లపై మరో మృత్యు శకటం ప్రయాణం మొదలవుతుంది.

**సుజాత గోపగోని**

**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**




# వ్యక్తికీ, విషయానికీ

డాక్టర్‌జీ పుస్తకాలుకానీ, వ్యాసాలు కాని రాయలేదు. వారు మిత్రులకు ఎక్కువ లేఖలు రాసేవారు కాదు. సంఘ కార్యంలో ఉండే వత్తిడి వల్ల కూడా వారికి తీరిక ఉండేది కాదు. ఒక సమయంలో కొల్హాపూరులో ఉండే ఒక మిత్రునికి ఒక లేఖ రాస్తూ, "మిమ్ములను నేను మర్చిపోలేదు. కొల్హాపూరు దూరంగా ఉండటంవల్ల, నాకు ఎక్కువగా ఉత్తరాలు రాయటానికి తీరిక లేనందువల్ల రాయలేదు. మిమ్ములను మరచిపోయినానని భావించకండి" అని రాశారు. ఉత్తరాలు వ్రాసి సంతృప్తి పడేకంటే వ్యక్తులను ప్రత్యక్షంగా కలుసుకొని మన అభిప్రాయాలను విశదీకరించటం ఉత్తమోత్తమమైన పద్ధతి అని అంతా అంగీకరిస్తారు. ముఖ్యంగా కొన్నివేల హృదయాలను ఒక ధ్యేయంవైపు కేంద్రీకరింపచేసే ప్రయత్నంలో కొందరి హృదయాలలో కొన్ని సున్నితమైన అనుమానాలు, అభిప్రాయ భేదాలు రావచ్చును. వాటిని తొలగించటం ప్రత్యక్ష సంబంధంవల్లనేగాని ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల సాధ్యం కాదు. వారు ఒక కార్యకర్తకు లేఖలో ఇలా రాస్తారు :

"మీ ఉత్తరంలో సమాధానాలు రాయవలసిన అంశాలు చాల ఉన్నవి. స్థలా భావంవల్ల,

బొంబాయి
**1.9.1932**

**ప్రియమైన స్వయంసేవక బంధువులారా,**

ప్రేమ పూర్వక అనేక నమస్కారములు. విజయదశమి ఉత్సవాన్ని, దాని గౌరవ ప్రతిష్టలకు తగినవిధంగా నిర్వహించ టానికి మనకు ఒక నెల మాత్రం వ్యవధి ఉన్నది. నాగపూర్‌లో మన విజయదశమి ఉత్సవం సంఘ జీవనశక్తిని సూచించే గీటురాయిగా ఉంటుంది. ఈ ఉత్సవాలను చూచి మనయందు ప్రేమ, అభిమానం గల వ్యక్తుల హృదయాలలో ఆనంద తరంగాలు ఉవ్వెత్తున లేస్తాయి. ఆనందభరిత హృదయాలుగల సానుభూతి పరులే మన సంఘానికి మూల స్తంభాలు. ఈ ఉత్సవం చూడడానికి ఇతర ప్రాంతాల నుండి ప్రఖ్యాత వ్యక్తులు వస్తారు. భారతదేశంలోని మిగతా ప్రాంతాలలో మన కార్యవిస్తరణ కోసం ఈ ఉత్సవానికి విచ్చేసిన ఇతర ప్రాంతీయ వ్యక్తుల హృదయాలలో ఈ కార్యాన్ని గురించిన శ్రద్ధను దీన్ని సాధించడానికి తగిన ఆనంద హృదయాన్ని నిర్మించి, వారికి తగిన స్ఫూర్తినిచ్చే బాధ్యత మనందరి మీద ఉన్నది.

.... బొంబాయి నగరంలో పనిచేయడమంటే ఒక ప్రాంతంలో పనిచేయటమంత కష్టమయిందీ, అంత ముఖ్యమైనదీను. బొంబాయిలో కార్య విస్తరణ దృష్ట్యా ఎన్ని రోజులు అవసరమయితే అన్ని రోజులు ఉండటానికి నాకు అనుమతి ఇవ్వవలసింది. నాగపూర్‌లో ఉండటంవల్ల నేను ప్రత్యేకమైన పని ఏదీ చేయగలనని అనుకోవటంలేదు. నాగపూర్ శాఖలో నాకన్నా ఎంతో సమర్థవంతు లైన స్వయంసేవకులు ఉన్నారని నాకు బాగా తెలుసు. వారు నిశ్చయించుకోవడం మాత్రమే జరగాలి. ఈ విషయాలన్నిటిని ఆలోచించి నన్ను ఎన్ని రోజులు బొంబాయిలో ఉండటానికి అనుమతిచేది వెంటనే తెలియపరుస్తే నేను చాలా సంతోషిస్తాను.

**అందరికి ప్రేమ పూర్వక నమస్కారాలతో....**

నాగపూర్
**29.11.1933**

**పరమమిత్రశ్రీ....**
**ప్రేమపూర్వక అనేక ఆశీస్సులు.**

మీరు ది. 27.11.1933న మిత్రులు శ్రీ...కి రాసిన ఉత్తరం ఇప్పుడే అందినది. ఎదురుచూచిన దానికంటే చాల ఆలస్యం మీ ఉత్తరం వచ్చినప్పటికి, సర్వశ్రీ.... గారలు అంతా కలసి ఆలోచించి రాసిన ఆ ఉత్తరం చదవడం నాకు ఆనందంగా ఉన్నది. అది అతి సహజం. ఎందుకంటే మీవంటి సమర్థవంతులైన కార్యకర్తలు నలుగురు రోజూ కూర్చొని సంఘ కార్యం గురించి ఆలోచించటం మొదలుపెట్టినారు. తేజశ్శాలియైన ఆ విచార శక్తిలో సంఘకార్యంలో వచ్చే చిన్న చిన్న బాధలన్నీ సమసిపోగలవని నా అంతఃకరణ చెపుతున్నది. ఎప్పటివరకైతే మనం రోజూ కలసి కూర్చుని మన హృదయాలను విప్పుకొని, ఒకరి భావాలను ఒకరు అర్థం చేసుకుంటామో అప్పటిదాకా మన శక్తిని చూడగలుగుతాము.

"నేను మీ వద్దకు వచ్చి మీతోబాటు ఇరువది నాలుగు గంటలు పనిచేయటానికి సిద్ధంగా ఉన్నాను" అని శ్రీ.... మీకు రాశారు. "మీకు ప్రస్తుతంలో ఇరువది నాలుగు గంటల పని ఇవ్వలేం. కాని ఏ ఇతర ఉద్యోగ నిమిత్తమయినా ఇక్కడకు వచ్చి ఉండటం ఇక్కడ శాఖకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని" మీరు జవాబు రాశారు. అంటే అతను ఏ ఇతర ఉద్యోగానికి అయితేనే రావాలని, కేవలం సంఘకార్యం కొరకైతే రావటం ఉపయోగంలేదని మేము అర్థం చేసుకోవచ్చా?

నేటివరకు మనమంతా సమావేశమై ఈ విషయాలను గూర్చి మాట్లాడేటప్పుడు "మనం మన స్వంత వ్యాపారాది విషయాలలో మునిగిపోవటంవల్ల సంఘ కార్యానికై అవసరమైన సమయాన్ని ఇవ్వలేకపోతున్నాము" అని అనుకొనేవారము. ఈ రెండు విషయాలు ఎలా పొసగుతాయి? ఇరువది నాలుగు గంటలకు సరిపోయే సంఘ పనిలేదు; కనుక ఇతర ఉద్యోగమేమి లేకుండా కేవలం సంఘకార్యం కోసం రావటం ఉపయోగం లేదు. ఇతర ఉద్యోగాలలో మునిగిపోవటంవల్ల సంఘ కార్యానికి అవసరమైన సమయాన్ని ఇవ్వలేకపోతున్నాము. వెంటనే జవాబు రాయకోరుచున్నాను.

ఈ ఉత్తరాన్ని సర్వశ్రీ.... గారలకు, ఇతర ముఖ్యమైన స్నేహితులకు చూపించండి.

# అనుగుణంగా లేఖా రచన

సమయం లేనందువల్ల అన్నిటికి సమాధానం రాయటంలేదు. ఉత్తరంలో కంటే మనం కలిసినప్పుడు మీ అనుమానాలు తీర్చుకోవటం ఉత్తమమని భావిస్తూ ఉత్తరం ముగిస్తున్నాను.” తాను సమాధానం రాయవలసిన వ్యక్తిని బట్టి, విశదీకరించవలసిన విషయాన్ని, సమయాన్ని, ఆలోచించి డాక్టరుజీ ఉత్తరాలు రాసేవారు. ఇంకొక ఉత్తరంలో వారు ఇలా రాసారు. “మీ ఉత్తరంలో ప్రత్యక్షంగా కలిసికొన్నప్పుడు చెప్పుకోవలసినటువంటి ఆత్మీయమైన విషయాలు ఉన్నాయి. కనుక నేను వాటికి ఇప్పుడు సమాధానం వ్రాయటంలేదు.”

శబ్దాలు చాల శక్తిమంతమయినవి. సరియైన విధంగా, సరియైన స్థానంలో ప్రయోగించబడకపోతే అని చిన్న నిప్పుకణాలవలె సర్వనాశనానికి దారితీయవచ్చు; విపరీతార్థాలకు దారితీయవచ్చు. వ్యక్తుల హృదయాలను ఆకర్షించే వ్యక్తి పదాలను జాగ్రత్తగా ఉపయోగించటం మనం చూస్తూ ఉంటాము. ఒక పదాన్ని మనం లిపిబద్ధం చేసినపుడు అది ‘అక్షర’ రూపమొందుతుంది; నశింపులేనిదవుతుంది.

ఈ సంచికలో కొన్ని ఉత్తరాలు చదువుదాం:



## డాక్టర్ జీ లేఖలు

సాంగ్లీ
**30.4.1935**

**పరమమిత్ర శ్రీ బాబాసాహెబ్‌చితళేగారికి,**

**ప్రేమ పూర్వక సాష్టాంగ నమస్కారములు.**

.....25వ తేదీ రాత్రి బయలుదేరి సాంగ్లీకి వచ్చితిమి. రైలు బండిలో చోటు దొరికింది. కాని ఆ స్థలం కోసం తొందరపడటంలో వీపు నొప్పి వచ్చింది. ఉదయం 6 గంటలకు బండి సాంగ్లీ స్టేషనుకు చేరింది. ప్లాట్‌ఫారంమీద పూర్ణగణవేషంలో వందమంది స్వయంసేవకులు బారులు తీర్చి నిలబడినారు. నగరంలోని ప్రముఖ వ్యక్తులు కూడా స్టేషనుకు వచ్చారు. వీపు నొప్పితో బాధపడుతూ స్వయంసేవకులకు తెలియచేయనీయకుండా ఉండేందుకై బాధను బలవంతంగా అణచుకొని రైలు దిగి పూలదండలు, పూలగుత్తులు స్వీకరించవలసి వచ్చింది. స్టేషను నుండి వెంటనే సంఘస్థాన్ కార్యక్రమానికి వెళ్లవలసి వచ్చింది. కాని పరిశ్రమవల్ల వీపు నొప్పి పెరిగి, కూర్చొని లేవటం గూడ కష్టమైపోయినందువల్ల సాయంశాఖా కార్యక్రమంలో ముఖ్యమైన బౌద్ధిక్ కార్యక్రమం రద్దు చేయవలసి వచ్చింది. ఆ కార్యక్రమానికి పట్టణంలోని పెద్దలందరని ఆహ్వానించారు. కొన్ని రాజకీయ కారణాలవల్ల ఉపన్యాసం రద్దు చేశారని కొందరు భావించారు.

వీపు నొప్పి అధికమై నేను ప్రక్కమీద పడుకొన్నప్పటికి, జ్వరం లేనందువల్ల సంఘచాలక్ శ్రీ కాశీనాథ్‌రావ్ లిమయేగారి ఇంట్లో స్వయంసేవకుల, పట్టణంలోని పెద్దల సమావేశాలు ప్రారంభమయినవి. నా ఈ అస్వస్థత వల్ల సాంగ్లీ శాఖకు చాలా ప్రయోజనం కలిగింది. నేను సాంగ్లీలో అయిదు రోజులుంటున్నందుకు వారు చాలా సంతోషించారు. నా అస్వస్థతకు “మాట్లాడే జబ్బు” అని పేరు పెట్టారు.

నాగపూర్
**30.10.37**

**పరమమిత్రశ్రీ కాశీనాథ్‌రావ్ లిమయే**
**సాష్టాంగ నమస్కారములు**

నా వారణాసి పర్యటన విశేషాలను గురించి మీరడిగినారు.

నేను వారణాసి చేరకపూర్వం కొంత మంది హిందూ విశ్వవిద్యాలయ విద్యార్థులు సంఘాన్ని నిందిస్తూ ఒక కరపత్రాన్ని పంచిపెట్టినారు. ఆ కరపత్రంవల్ల మన కార్యంలో అడ్డంకులు వస్తాయని వారు భావించారు. నేను అక్కడకు చేరగానే సోషలిస్టులు ప్రచురించిన ఆ కరపత్రాన్ని మన కార్యకర్తలు నాకు చూపించారు. మన మామూలు పద్ధతి ప్రకారం దానిని పట్టించుకోవద్దని చెప్పాను.

దాదాపు మూడువారాలు నేను అక్కడ ఉన్నాను. ఈ సమయంలో ప్రసంగాలు చేయడం, సమావేశాలలో పాల్గొనటం, వ్యక్తులను కలుసుకోవటం జరిగింది. ఆ సమావేశాలలో కరపత్రం ప్రసక్తి లేకపోవటంవల్ల దానికి విలువ లేకుండా పోయింది.

సంఘ తత్వజ్ఞానాన్ని, ఆలోచనాపద్ధతిని విని అచ్చటి వ్యక్తులు ఆ కరపత్రాన్ని ప్రచురించినవారిని తెలివితక్కువవారుగా పరిగణించారు. పూర్వం సంఘంవైపు రానివారు వెనువెంటనే ఆకర్షితులైనారు. ఇక్కడ సీనియర్ ప్రొఫెసర్ వర్మ సంఘచాలక్ బాధ్యతను తీసుకోవటానికి అంగీకరించారు. ఈ విధంగా ఆ కరపత్రంవల్ల మనం లాభం పొందాము.

**– జాగృతి, 5.4.1962** ★

# అమెరికాలో వెలిసిపోతున్న సిలువ



అమెరికా సంయుక్త రాష్ట్రాలు క్రైస్తవ మత విశ్వాసాల ఆధారంగా నడుస్తాయి. ఇంతవరకు ఇదే వాస్తవం. కానీ ఆ విశ్వాసాలు పునాదిని కోల్పోతున్నాయని ప్యూ రిసెర్చ్ సెంటర్ ఇటీవల వెల్లడించింది. 2070 నాటికి అంటే ఇంకో 45 సంవత్సరాలకి అక్కడ క్రైస్తవం అధిక సంఖ్యాకుల మత విశ్వాసంగా నిలబడి ఉండలేదు. 1970లో జరిపిన సర్వే ప్రకారం తాము క్రైస్తవ విశ్వాసానికి నిబద్ధులమని 90 శాతం ప్రజలు చెప్పారు. ఇప్పుడు ఆ సంఖ్య 62 శాతానికి దిగింది. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ధోరణి ఇదే విధంగా కొనసాగితే 2027కి క్రైస్తవ విశ్వాసులు 45 శాతానికి పరిమితమవుతారని ప్యూ రిసెర్చ్ సంస్థ స్పష్టం చేస్తున్నది. ఇదెంతో ప్రమాదకరమో ఆలోచించాలని పాస్టర్ బ్రెంట్ మదారిస్ వంటివారు హెచ్చరిస్తున్నారు. ఈ లెక్కలను బట్టి చర్చిని అంటే క్రైస్తవం విశ్వాసాన్ని పునరుద్ధరించడం అత్యవసరంగా ప్రారంభించలని మదారిస్ (హోమ్‌టౌన్ హోప్ మినిస్టరీస్) డెయిలీ మెయిల్‌తో అన్నారు. శత్రుమత విశ్వాసాలు, ప్రధానంగా ఇస్లాం, బాగా వేళ్లూనుకోక ముందే క్రైస్తవులు మేల్కొన్నాలని మదారిస్ పిలుపునిచ్చారు. ఇతర మత విశ్వాసాలు అమెరికాలో ఇప్పుడు బాగా విస్తరిస్తున్నాయని కూడా ఆయన తెలియచేశారు. ప్రతి ఏటా లక్ష మంది ముస్లింలు అమెరికా జనాభాలో కలుస్తున్నారని, కానీ అమెరికాలోని క్రైస్తవులు మాత్రం 20 లక్షలకు మించడం లేదని అన్నారు. ఇప్పటికీ ముస్లింలు అక్కడ మైనారిటీలే. వారి సంఖ్య 20 లక్షలు. క్రైస్తవ జనాభా 20 కోట్లు. ఇక్కడ ముస్లిం జనాభాయే కాదు, మసీదుల సంఖ్య కూడా వేగంగా పెరిగిపోతున్నది. 2010-2020 మధ్య ఒక్క దశాబ్దంలోనే 31 శాతం పెరిగిపోయాయి. అంటే 2010లో 2,106 ఉన్న మసీదులు ఇప్పుడు 2,769కి చేరుకున్నాయి. ఈ మసీదుల సంగతి ఇస్లామిక్ రిసోర్స్ సెంటర్ చెప్పిందే. కానీ అదే దశాబ్దంలో దాదాపు 1500 చర్చిలు మూతపడినాయి. ముస్లిం జనాభా ఇంతగా పెరగడానికి కారణం, ఆ వర్గంలో యువ జనాభా ఎక్కువ. అలాగే గర్భోత్పత్తి సామర్థ్యం ఎక్కువ. సీబీఎస్ అనే మరొక సంస్థ ఈ ఫిబ్రవరిలో విడుదల చేసిన ఒక నివేదిక చిత్రమైన విషయం బయటపెట్టింది. జైలు నుంచి విడుదలైన వారిలో చాలామంది ఇస్లామ్‌లోకి మారి వస్తున్నారట. అంటే జైలులో ఈ పని ఎక్కువగా జరుగుతున్నది.



# జేకే నుంచి బీజేపీకి రాజ్యసభ స్థానం

**భా**రతీయ జనతా పార్టీ మీద గుడ్డి వ్యతిరేకత తప్ప విపక్షాల మధ్య ఏ విషయంలోను సయోధ్య లేదని చాలాసార్లు రుజువైంది. జమ్ముకశ్మీర్ రాజ్యసభ ఎన్నికలలో ఇదే మరొకసారి రుజువైంది. 370 రద్దు తరువాత అక్కడ జరిగిన అనూహ్యమైన రాజకీయ విన్యాసంగా దీనిని చెబుతున్నారు. రాజ్యసభకు బీజేపీ బరిలోకి దింపిన అభ్యర్థి సత్‌పాల్ శర్మ విజయం సాధించారు. అక్కడ జరిగింది క్రాస్ ఓటింగ్ అన్నది ఎంత సత్యమో, ప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం లేదన్న మాట కూడా అంతే సత్యం. అక్టోబర్ 24న జరిగిన ఆ ఎన్నికలలో నేషనల్ కాన్ఫరెన్స్ మూడు రాజ్యసభ స్థానాలను పొందింది. ఒక సీటు బీజేపీ గెలుచుకుంది. చౌధరి మహమ్మద్ రంజాన్, సజ్జాద్ అహ్మద్ కిచ్లూ, పార్టీ కోశాధికారి గుర్విందర్ సింగ్ ఓబరాయి నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. అయితే నేషనల్ కాన్ఫరెన్స్ నిలిపిన నాలుగో అభ్యర్థి ఇమ్రాన్ నబీదార్ 22 ఓట్లతో ఓటమి పాలయ్యారు.

బీజేపీ గెలుపునకు కారణం మెహబూబా ముఫ్తీ నాయకత్వంలోని పీడీపీయే కారణమని మిగిలిన విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అసెంబ్లీ నుంచి ఎన్నికయ్యే రాజ్యసభ అభ్యర్థిగా బీజేపీ సత్‌పాల్ శర్మను నిలిపింది. శాసనసభలో బీజేపీ బలం 28. కానీ అనూహ్యంగా 32 ఓట్లతో శర్మ విజయం సాధించారు. నాలుగు ఓట్లు అదనంగా వచ్చాయి. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకత్వంలోని కూటమిలో కాంగ్రెస్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, సీపీఐ (ఎం) ఉన్నాయి. కొందరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. కానీ వారి అభ్యర్థి ఇమ్రాన్ నబీదార్‌కు 21 ఓట్లు మాత్రమే వచ్చాయి. నిజానికి కూటమి బలాన్ని బట్టి ఆయనకు 28 రావాలి. ఇందులో రెండు ఓట్లు కావాలనే చెల్లకుండా చేశారు.

# కశ్మీర్ లోయకు

**రా**జ్యాంగంలో కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చే 370 అధికరణం రద్దును, దానితో వచ్చిన కొత్త వాతావరణాన్ని మరో ఎడారి మతం తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నది. కథువా జిల్లాలోని ఒక గ్రామంలో మిషనరీలు మత మార్పిడి లకు ఎర వేయడం, గొడవ జరగడం, ఎఫ్ఐఆర్ నమోదు కావడం వరసగా జరిగిపోయాయి. అక్టోబర్ 24న ఒక సబిన్స్‌పెక్టర్ సహా ఎనిమిది మంది పోలీసులను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడానికి కారణం కూడా ఈ రగడే.



ఆ జిల్లాలోని జిథానా అనే చోట కొందరు స్థానికులు ప్రచారానికి వచ్చిన వారి మీద దాడికి దిగారు. ఇందుకు సంబంధించిన ఒక వీడియో వైరల్ అయింది. దీనితో దాడి చేసినందుకు గాను, గుర్తు తెలియని స్థానికుల మీద మరునాడు ఆ ఎఫ్ఐఆర్ నమోదయింది. అయితే ఆ గ్రామీణ ప్రాంతంలో క్రైస్తవ మిషనరీలు మతం మారితే ప్రయోజనాలు పొందవచ్చునని ప్రలోభపెట్టిన మాట నిజమని స్థానికులు చెబుతున్నారు. సమావేశాల పేరుతో క్రైస్తవులు మత మార్పిడులకు ప్రలోభాలు చూపుతున్నారని నిజానికి ఈ సంవత్సరం సెప్టెంబర్ 20న కొన్ని హిందూ సంఘాలు ఆందోళన చేశాయి.

నిజానికి ఇలాంటి ఆరోపణలు గతం నుంచి ఉన్నాయి. సీఎం ఖన్నా అనే ఫాదర్‌పై 2011లో

# ఐదు శతాబ్దాల పర్యావరణం




ఐదు శతాబ్దాల పర్యావరణ చరిత్రను చర్చించిన పుస్తకం 'ది బర్నింగ్ ఎర్త్: గడచిన 500 ఏళ్ల పర్యావరణ చరిత్ర'కు బ్రిటిష్ అకాడెమి పురస్కారం లభించింది. వాతావరణ సంక్షోభాల గురించి కూలంకషంగా చర్చించిన గ్రంథమిది అని అకాడెమి ప్రశంసించింది. ఈ పుస్తకం రచయిత యేల్ విశ్వవిద్యాలయంలో చరిత్ర ఆచార్యులు. పేరు సునీల్ అమృత్. 45 సంవత్సరాల సునీల్ భారతీయ మూలాలు ఉన్న బ్రిటిష్ పౌరుడు. 25,000 పౌండ్లు నగదు బహుమతిని అక్టోబర్ 22న లండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన అందుకున్నారు.

ఒక గహనమైన అంశాన్ని ఆచార్య సునీల్ తన పుస్తకంలో చర్చించారు. అటు మానవాళి చరిత్ర, ఇటు శతాబ్దాల పాటు దేశాలూ, ఖండాలూ ద్వారా పర్యావరణంలో సంభవించిన పరిణామక్రమాల మధ్య న్యాయాన్యాయాలను ఆయన విచారించారు. ప్రపంచ పర్యావరణ చరిత్రను నమోదు చేసిన మొదటి రచన అని అకాడెమి శ్లాఘించింది. కొన్ని దశాబ్దాల పాటు చేసిన సునిశిత పరిశోధన ద్వారా ఆచార్య సునీల్ వలసవాదం, పారిశ్రామికీకరణ, మానవ సమూహాలు వలస పోతున్న క్రమం ఆధునిక పర్యావరణ సంక్షోభానికి ఎలా కారణమైనాయో చర్చించారు. తన గ్రంథం మీద మొదట కొన్ని అనుమానాలు ఉన్నా, ఇది పర్యావరణానికీ మానవాళికీ జరిగిన హానినీ, ప్రమాదాన్నీ చర్చించిందని రచయిత ఆచార్య సునీల్ పురస్కార స్వీకారం సందర్భంగా ఇచ్చిన ప్రసంగంలో చెప్పారు. ఆయన అమెరికా నుంచి వీడియో లింక్ ద్వారా మాట్లాడారు. కానీ మానవాళీ, పర్యావరణం పరస్పరాధార భూతాలని ఈ పుస్తకం వెల్లడించింది.

2013 సంవత్సరం నుంచి ఈ పురస్కారం అందిస్తున్నారు. 2025 సంవత్సరానికి ఈ అవార్డు కోసం ఆచార్య సునీల్ పుస్తకంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత రచయిత విలియం డాల్రింపుల్ రచన 'గోల్డెన్ రోడ్: హౌ ఏన్షియంట్ ఇండియా ట్రాన్స్‌ఫార్మ్‌డ్ ది వరల్డ్', లూసీ అష్ రాసిన 'ది బేటన్ అండ్ ది క్రాస్ :రష్యాస్ చర్చ్ ఫ్రం పాగన్స్ టు పుతిన్', బ్రౌన్వెన్ ఎవరిల్ రచన, 'ఆఫ్రికనామిక్స్ : ఏ హిస్టరీ ఆఫ్ వెస్ట్రన్ ఇగ్నోరెన్స్', సోఫీ హర్మన్, 'సిక్ ఆఫ్ ఇట్: ది గ్లోబల్ ఫైట్ ఫర్ ఉమెన్స్ హెల్త్', గ్రీమ్ లాసన్ రచన– 'సౌండ్ ట్రాక్స్: ఏ మ్యూజికల్ డిటెక్టివ్ స్టోరీ' ఉన్నాయి.

## క్రైస్తవం

బలవంతపు మత మార్పిడులు చేస్తున్నారన్న ఆరోపణతో కేసు నమోదు చేశారు. అప్పుడు జరిగిన విచారణలో తాను 15 మంది ముస్లింలను క్రైస్తవ మతంలోకి మార్చానని అతడు అంగీకరించాడు. రాష్ట్రం నుంచి ముగ్గురు క్రైస్తవ మత



గురువులను బహిష్కరిస్తూ 2012లో రాష్ట్ర గ్రాండ్ ముఫ్తీ బషీరుద్దీన్ ఫత్వా జారీ చేశాడు. మరొక మిషనరీ పాఠశాల ప్రిన్సిపాల్‌కు నోటీసులు పంపారు. ★




పశ్చిమార్ధగోళంలోను హిందూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వికాసం కోసం ట్రినిడాడ్–టొబేగోలను మలుచుకుంటున్నట్టు ఆ దేశ మంత్రి ఒకరు చెప్పారు. ఈ సంవత్సరం మే మాసంలో అయోధ్య బాలరాముడి నమూనాలోనే ఒక ప్రతిమను వారు అక్కడ ప్రతిష్ఠించుకున్నారు. ఎంతో విజయవంతంగా జరిగిన ఆ కార్యక్రమం ద్వారా

## 'రామాయణ దేశం'

భారత్‌తో ఆ కరిబియన్ దేశానికి ఉన్న సుదీర్ఘ అనుబంధం వెల్లడయింది. ఇప్పుడు అయోధ్య భవ్య రామమందిరం నమూనాలోనే అక్కడ కూడా ఒక ఆలయాన్ని నిర్మించుకోవాలని వారు నిర్ణయించుకున్నారు. ఆ దేశ ప్రజావసరాల మంత్రి బారీ పదరాత్ ఈ విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ట్రినిడాడ్–టొబేగోను 'రామాయణ దేశం'గా అభివర్ణించారు. 19 శతాబ్దంలో భారత్ నుంచి అక్కడి టీ తోటలలో పనిచేయడానికి ప్రజలు వలస వెళ్లారు. నోబెల్ సాహిత్య పురస్కార గ్రహీత వీఎస్ నయిపాల్ తాతల తరం అలా అక్కడికి వెళ్లినవారే. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించబోయే రామాలయం ఒక ఆధునిక పుణ్యక్షేత్రంగానే ఉండదు. విద్య, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా కూడా రూపొందిస్తున్నారు. హిందూత్వం వెల్లడించే అనే అంశాలను ప్రతిబింబించే విధంగా ఆ ఆలయం అవతరించబోతున్నది. మే, 2025న జరిగిన బాలరాముడి ప్రతిష్ఠ అక్కడొక మరపురాని ఉత్సవంగా గుర్తుండిపోయింది. న్యూయార్క్‌లోని ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ రామ్‌మందిర్ వ్యవస్థాపకులు ప్రేమ్ భండారీ, అయోధ్య శ్రీరామ్ ఆర్గనైజేషన్ ట్రినిడాడ్–టొబేగో అధ్యక్షురాలు అమిత్ అలఘ్ ఆ కార్యక్రమం నిర్వహించారు. 10,000 భక్తులు ఆయా ప్రాంతాల నుంచి వచ్చారు. భారతదేశానికి వచ్చే అవకాశం అంతగాలేని ప్రవాసుల కోసం ఉత్తర అమెరికాలోనే అయోధ్య నగరి నిర్మించుకోవాలని భండారీ ఆలోచన.

**దీపావళి వచ్చిదంటే కాలుష్యం పెరగిపోతోందంటూ గగ్గోలు పెట్టడం కొన్ని వర్గాలకు ఆనవాయితీగా మారింది. కాలుష్యానికి కారణం టపాకాయలేనంటూ ఏటా ఒక ప్రణాళిక ప్రకారం వీరంతా దుష్ప్రచారం మొదలు పెడతారు. పర్యావరణ సంరక్షకులుగా చెప్పుకునే వీరంతా కేవలం దేశ రాజధాని ఢిల్లీనే ప్రధానంగా తమ ప్రచారానికి ఎంచు కుంటున్నారు. కానీ కాలుష్యానికి కారణం ఒక్క దీపావళేనా? ఇతర పర్యావరణ కారణాలను ఎందుకు దాస్తున్నారు అనే పరిశీలన అవసరం. ఇక్కడ గమనించాల్సి విషయం ఏమిటంటే కాలుష్యానికి టపాకాయలు కాల్చడం అనేది ఒక కారణం మాత్రమే. కానీ అసలు సమస్య ఈ శీతాకాలంలోనే జరిగే పంట వ్యర్థాల దహనం. ఢిల్లీ పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హరియాణాలలో అక్టోబర్, నవంబర్ నెలల్లో రైతులు పంట వ్యర్థాలను దహనం చేస్తూ ఉంటారు.**




ఈ సంవత్సరం సుప్రీంకోర్టు దీపావళి సందర్భంగా గ్రీన్ క్రాకర్స్ వాడకాన్ని మాత్రమే అనుమతించింది. ఈ నకిలీ ఉదారవాదులు దీనిని అవకాశంగా తీసుకుని తమ హిందూ వ్యతిరేక ఎజెండాను ఎప్పటి లాగే అమలు చేశారు.

ఢిల్లీలో చాలా ఏళ్లుగా కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాలు ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో అక్కడ బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. ఈ కొద్ది నెలల వ్యవధిలోనే కాలుష్య నియంత్రణ కోసం అనేక చర్యలను చేపట్టింది ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రభుత్వం. ఇవేవీ ఈ విమర్శకులకు పట్టవు. ఇన్నేళ్లుగా లేని కాలుష్య సమస్య ఈ ఎనిమిది నెలల్లోనే కాలుష్యం ప్రారంభమైంది అనే రీతిలో విమర్శల దాడి జరుగుతోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి నిజాయితీగా కొన్ని విషయాలను పరిశీలించాలి.

**అంత హిందూ వ్యతిరేక ఎందుకో?**

ఉత్తరాది రాష్ట్రాల్లో దీపావళి అంటే నాలుగు రోజుల పండుగ. దీపావళి నాలుగు రోజులలో ప్రధానంగా కనిపించేది బాణసంచా. అంటే ధంతేరాస్, కాశీ చౌదాస్, లక్ష్మీపూజ, హిందూ నూతన సంవత్సరం. వీటిలో టపాకాయలను లక్ష్మీపూజ రోజునే ఎక్కువగా కాలుస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 11 గంటల మధ్య జరుగుతుంది. మిగతా రోజుల్లో కాల్పడం కొంత తక్కువే. కానీ రోజంతా టపాకాయలు కాల్చి పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారనే ఆరోపణలే ఎక్కువ.

దీపావళితో మాత్రమే ఢిల్లీ వాతావరణం అంతా కలుషితం అవుతుందనే దుష్ప్రచారం ఎందుకు? కేవలం దీపావళి రోజునే టపాకాయలు కాలుస్తున్నారా? మతాలకు అతీతంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో టపాకాయలు కాల్చడం లేదా? రాజకీయ ర్యాలీలు, విజయోత్సవాలు, ఇతర సంబరాల్లో ఉపయోగించే బాణాసంచా సంగతేంటి? ఇటీవల ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కాలుష్య నివారణ కోసం బక్రీద్ సందర్భంగా జంతువులను బలి ఇవ్వడానికి మార్గదర్శకాలను తీసుకొచ్చింది. దీంతో నకిలీ ఉదారవాదులు గగ్గోలు పెట్టేశారు. ప్రాంతం, మతం, కులం, మతంతో సంబంధం లేకుండ, అన్ని రకాల కాలుష్యాల పట్ల ఒకే విధమైన ఆందోళన ఎందుకు ఉండదు? కేవలం హిందువుల పండుగలను నిందించడానికి మాత్రమే వీరి గళాలు ఎందుకు పరిమితం అవుతున్నాయి? అంటే వీరి ఆందోళన పర్యావరణం కోసం కాదు. తమ హిందూ వ్యతిరేక తను చాటుకోవడానికి దీపావళి ఒక సందర్భంగా కనిపిస్తుంది.

వాస్తవానికి కాలుష్య నియంత్రణ కోసం అనేక చర్యలు, చట్టాలు ఉన్నాయి. ఇవన్నీ సక్రమంగా అమలవుతున్నాయా? ముఖ్యంగా కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం–1981 (గాలి), పర్యావరణ పరిరక్షణ చట్టం – 1986 (ఈపీఏ), నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం–1974 ఉన్నాయి. ఇవన్నీ సక్రమంగా అమలు చేస్తే కాలుష్యం సమస్య ఎక్కడ ఉంటుంది?

**పడిపోయిన గాలి నాణ్యత**

ఢిల్లీలో దీపావళి వేడుకల తర్వాత రోజు ఉదయం 7 గంటల సమయానికి గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 347గా నమోదైంది. దీనిని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి 'చాలా ప్రమాదకరం' (వెరీ పూర్) కేటగిరీగా వర్గీకరించింది.

దీపావళి సాయంత్రం 4 గంటలకే ఢిల్లీలో ఏక్యూఐ 345గా 'వెరీ పూర్' కేటగిరీలో నమోదైనట్లు సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్ వెల్లడించింది. పండుగకు ముందు 156.6గా ఉండే ఇప్పుడు దాని కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఉందని బోర్డు తెలిపింది. కలుషితమైన గాలిని ఎక్కువసేపు పీల్చడం వల్ల తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని సీపీసీబీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇక కాలుష్య కారక సూక్ష్మ ధూళికణాల పీఎ2.5 స్థాయిలు ఐదేళ్ల గరిష్టానికి పెరిగినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విశ్లేషణలో తేలింది. దీపావళి తర్వాత 24 గంటల్లో సగటు పీఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరింది. పండగకు ముందు ఇది 156.6 మైక్రోగ్రాములుగా ఉంది. ఢిల్లీలో 2021 నుంచి ఏటా దీపావళి ముందు, ఆ తర్వాత సగటు పీఎం2.5 స్థాయిలు పెరిగాయి. 2021లో 163.1 నుంచి 454.5కి, 2022లో 129.3 నుంచి 168కి, 2023లో 92.9 నుంచి 319.7కి, 2024లో 204 నుంచి 220కి పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

### దిద్దుబాటు చర్యలు

కాగా దీపావళికి ముందు ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కొంత ఫలితాలిచ్చాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నగరంలో కాలుష్యం సగానికి సగం తగ్గింది. గతేడాది వాతావరణంలో 'పీఎం-2.5' స్థాయి గతేడాది 778 పాయింట్లకు చేరుకోవడంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కాలుష్య నగరంగా ఢిల్లీని గుర్తించారు. ఈ పరిస్థితిపై పర్యావరణ పరిరక్షణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఢిల్లీ ప్రభుత్వం వాహనాల రాకపోకలను నియంత్రించడం, డీజిల్ వాహనాలను నిషేధించడం తదితర చర్యల వల్ల కొంతమేరకు



కాలుష్యం తగ్గింది. ప్రభుత్వం సకాలం తీసుకున్న చర్యల వల్ల వాతావరణంలో కాలుష్యం 200 పాయింట్ల స్థాయికి దిగివచ్చింది. గ్రాప్ 2 చర్యలను ఢిల్లీలో అమలులోకి తెచ్చింది. ఈ చర్యల్లో భాగంగా నిర్మాణ కార్యకలాపాలపై ఆంక్షలు అమలులోకి రానున్నాయి. డీజిల్ జనరేటర్లు, కట్టెల పొయ్యిలపై కూడా ప్రభుత్వం నిషేధం విధించింది.

నగరంలోని వాహనాల నుంచి వచ్చే పొగతో పాటు శీతాకాలంలో చలి బాగా పెరగడంతో కాలుష్యం పెరుగుదల తీవ్రమైనట్లు అధికారులు వెల్లడించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను వేగవంతం చేస్తున్నామని వివరించారు.

### తగ్గని వ్యర్థాల దహనం

హరియాణా, పంజాబ్‌లలో వ్యర్థాలను తగులపెట్టడం వల్ల ఒక్కసారిగా వాయు కాలుష్యం పెరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారిక లెక్కల ప్రకారం ప్రతిఏటా 3.50 కోట్ల టన్నుల పంట దుబ్బులను తగులబెడతారు. ఇలా తగులబెట్టడంపై 2015 సంవత్సరం నుంచే దేశవ్యాప్తంగా నిషేధం ఉన్నప్పటికీ ఈ రెండు రాష్ట్రాల రైతులు వినిపించుకోవడం లేదు. 'పంట దుబ్బులను మంటపెట్టకుండా వాటి రీసైక్లింగ్ కోసమో, మరో అవసరానికి ఉపయోగించేందుకు వాటిని మేము ఎక్కడికి తీసుకపోగలం? ఏం చేయగలం? దుబ్బును తరలించేందుకు కూడా డబ్బులు ఖర్చుగావా? అని వాదిస్తున్నారు.

ఉత్తరాది నుంచి వందల కిలోమీటర్ల దూరం నుంచి కూడా దుబ్బ తగులబెట్టిన కాలుష్యం నగరానికి వస్తోందని నాసా ఉపగ్రహం ఇటీవల తీసిన ఫొటోలు బయటపెట్టాయి.

కాగా వరదలు ,పంటల ఆలస్యం కారణంగా పంజాబ్, హరియాణాలలో పంట వ్యర్థాలను తగలబెట్టే సంఘటనలు 77.5 శాతం తగ్గినప్పటికీ.. ఢిల్లీలో గాలి నాణ్యత పేలవంగానే ఉందని ఎన్‌సీఆర్ఐ చెబుతోంది.

### గ్రీన్ క్రాకర్స్ ఫలించాయా?

ఈసారి కాలుష్యాన్ని తగ్గించేందుకు సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ, పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనిపించలేదు. పైగా గతేడాది దీపావళి మరుసటి రోజు ఉదయం నమోదైన 296 ఏక్యూఐతో పోలిస్తే ఈసారి కాలుష్యం మరింత తీవ్రంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. గ్రీన్ క్రాకర్స్‌ను అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశం కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. సాధారణ టపాసులపై పూర్తి నిషేధం విధిస్తే అక్రమ రవాణా పెరిగి, మరింత హానికరమైన వాటిని కాలుస్తారని, అందుకే తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే గ్రీన్ క్రాకర్స్‌కు అనుమతి ఇస్తున్నామని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే టపాసులు కాల్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ కాలుష్య తీవ్రత తగ్గకపోవడం గమనార్హం.

సాధారణ టపాసులతో పోలిస్తే గ్రీన్ క్రాకర్స్ 30 శాతం తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తాయి. వీటిని సీఎస్ఐఆర్-నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసింది. వీటిలో అల్యూమినియం, బేరియం వంటి హానికర రసాయనాలు తక్కువగా ఉంటాయి. అయినప్పటికీ ఢిల్లీలో కాలుష్య తీవ్రత తగ్గకపోవడం క్షేత్రస్థాయిలో నిబంధనల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### ఢిల్లీలో కృత్రిమ వర్షాలు

దేశ రాజధాని ఢిల్లీలో అతి త్వరలోనే కృత్రిమ వర్షాన్ని కురిపించే అవకాశం ఉంది. ఈ మేరకు తొలి సారిగా జరిగిన ప్రయత్నాలు విజయవంతం అయినట్లు ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. దీపావళి తర్వాత వాయు కాలుష్యాన్ని గణనీయ స్థాయిలో తగ్గించాలంటే, ప్రజలకు ఊరట కల్పించాలంటే కృత్రిమ వర్షాన్ని కురిపించాల్సిందే. గత కొన్ని దశాబ్దాల్లో ఇక్కడ అధికారంలో ప్రభుత్వాలన్నీ కృత్రిమ వర్షం ప్రతిపాదనపై చర్చించాయి. కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేకపోయాయి.

ఈ ఏడాది ఫిబ్రవరి చివరివారంలో ఢిల్లీ అధికార పీఠాన్ని బీజేపీ చేపట్టింది. పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంజీందర్ సింగ్ సిర్సా కృత్రిమ వర్షాన్ని కురిపించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఈ ఏడాది జూన్ మూడోవారంలో భారత వాతావరణ శాఖ ఈ శుభవార్త చెప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని ఐఐటీ కాన్పూర్ సహకారంతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని మంజీందర్ సింగ్ అప్పట్లో వెల్లడించారు. ఈక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి అనుమతులనూ ఆయన పొందారు.

కాగా కృత్రిమ వర్షాలతో కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. ఇందు కోసం ఉపయోగించే సిల్వర్ అయోడైడ్ వంటి రసాయనాల వల్ల పర్యావరణం, నేల, నీరు, జలచరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. వీటి వల్ల శ్వాసకోశ సమస్యలు, ఇతర ఆరోగ్య ప్రమాదాలు కలగొచ్చు.ఏదైనా ఒక ప్రాంతంలో కృత్రిమ వర్షాన్ని కురిపిస్తే చుట్టుపక్క ప్రాంతాల సహజ వర్షపాత చక్రానికి అంతరాయం కలుగుతుంది. దీని వల్ల ఇతర ప్రాంతాల్లో ఊహించని కరవులు, వరదలు సంభవించొచ్చు. వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు ప్రతికూలంగా ప్రభావితం కావచ్చు. ఈ పద్ధతి ఎల్లప్పుడూ ఆశించిన స్థాయిలో వర్షపాతాన్ని అందించదు. కొన్ని సందర్భాల్లో అధిక వర్షపాతం వరదలు రావచ్చు. ఇంకొన్ని సార్లు కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉంటుంది. ఏమైనా పర్యావరణ పరిరక్షణ ఒక రాజకీయ ఆయుధంగా కాకుండా, పూర్తిగా ప్రజోపయోగం లేదా, పర్యావరణ శ్రేయస్సునే దృష్టిలో పెట్టుకోవాలి. ఇది అందరికీ వర్తిస్తుంది. ఏ విధంగా చూసినా ఢిల్లీ పర్యావరణ కాలుష్యం గురించి మౌలిక వాస్తవాలను ఇంకాస్త పటిష్టంగా గమనించక తప్పదు.



**క్రాంతిదేవ్ మిత్ర**
సీనియర్ జర్నలిస్ట్

కథ

# మణికా అనే నేను

డా. ఎం. ప్రణతి

"ఆరు గంటలే కదా అయ్యింది, రాత్రి పది గంటల దాకా చెయ్యాల్సిన పని ఉంది. మరి ప్రమోషన్ కావాలి కదా!" (అందరి పనులు నాకే చెప్తున్నప్పుడు, మరి అందరి జీతాలు నాకే ఇవ్వాలి కదా!)

"మణికా, బయట చిన్న పడింది, మేము వెళ్లొస్తాం. అప్పటిదాక ఏదైనా పనుంటే నువ్వు చూసుకో". (ఆహా! పని దొంగలు ఎలా అవ్వాలో మిమ్మల్ని చూసి నేర్చుకోవాల్సిందే!)

"ఈ పని త్వరగా పూర్తి చేసిన మనకు మంచి గుర్తింపు తీసుకొచ్చిన నా టీంకి ఈరోజు పార్టీ ఇస్తున్నాను." (నాతో రతింబగల్లు పని చేయించుకొని, వీళ్ళు క్రెడిట్ తీసుకున్నారు. ఛీ!)

"మణికా, మేము పార్టీకి వెళ్తున్నాం. బాస్ నిన్ను ఇక్కడే ఉండి పని చూసుకున్నారు, ఇది నువ్వైతేనే సరిగ్గా చెయ్యగలవని ఆయన అన్నారు!" (మీరు నా మంచితనాన్ని చేతగానితనం చేసేసారు.)

"మేడం, అనుకోకుండా చెయ్యి తగిలింది, ఏం అనుకోకండి! బస్సులో చాలా మంది ఉన్నారు కదా, ఇరుగ్గా ఉంది." (కానీ ఇది బస్సు ఖాళీగా ఉన్నప్పుడు కూడా ప్రతిరోజూ జరిగే విషయమే).

ఇవన్నీ నేను రోజు వింటున్న మాటలు. కాదు... కాదు... ఇవి నేను రోజు ఎదుర్కొంటున్న సమస్యలు. అలాగే మౌనంతో ఆగినపోయిన సమాధానాలు. కారణం, రాష్ట్రాలు దాటుకొని వచ్చిన నాకు ఉద్యోగం చాలా అవసరం, ఒంటరినైన నాకు స్నేహితులు అవసరం, అన్నింటికన్నా ఎక్కువ గొడవలు అంటే భయం. అందరితో మంచిగా మెదులుకొని కలిసుందాం అనుకుంటే, వీళ్లు మాత్రం అలుసుగా అవసరానికి వాడుకుంటున్నారు. లోపల ఆత్మగౌరవం ఇలా ఉండటానికి ఒప్పుకోవట్లేదు. కానీ భయం దాన్ని కప్పేస్తూ వస్తుంది. నాలో నాకే రోజు సంఘర్షణ. ఇది నా అందవిహీనమై జీవిత గాథ.

మీకు నా కథ చెప్తున్నప్పుడు ఫోన్కి నోటిఫికేషన్:

"చరిత్ర & వారసత్వ మ్యూజియం – ఈరోజు ఉచిత ప్రవేశం."

అలా ఏదో తారసపడి క్లిక్ చేశాను, తర్వాత కొంత కొత్త గాలి తగులుతుందని వెళ్ళాను. మ్యూజియం హాల్లో చల్లని గాలి, నిశ్శబ్దం. గోడలపై తేలియాడే నీడలు.

అక్కడే, ఒక గాజు పీటలో మెరిసే కత్తి, చిన్న కవచం.

పక్కన శాసనం:

"రాణి లక్ష్మీబాయి – ఝాన్సీ. బ్రిటిష్ దండయాత్రలో, కుమారుడిని వెనుక





కట్టుకొని, గుర్రం మీద యుద్ధరంగంలోకి దూసుకెళ్లిన ధీరనారి.”

“ఆవిడ ఒక్కరే అంతమందిని ఎదిరించారా!” అని విస్మయంలో మనసులో మాట బయటకి అనేశాను. ఆ మాటలు విని, దగ్గర్లో నిల్చున్న మ్యూజియం గైడ్ చెప్పాడు

“అవునండి, అదే నిజం. ఆమె ధైర్యం వల్లే లక్షలాది భారతీయ హృదయాలు మేల్కొన్నాయి. బ్రిటిష్ వాళ్లు కూడా ఆమెను ‘ద బ్రావెస్ట్ ఆఫ్ ద రెబెల్స్’ అని సంబోధించారు.

గైడ్ మాటలతో పాటు పటాలలో మెరిసిన దృశ్యాలు పతి మరణం తరువాత, ఒంటరిగా మిగిలినా వెనుకడుగు వేయని రాణి.

డాక్ట్రిన్ ఆఫ్ లాప్స్ కింద రాజ్యాన్ని చేజార్చే ప్రయత్నం.

ప్రజలను తన చుట్టూ చేర్చి: “ఝాన్సీ నేను వదులుకోను” అని గర్జించిన ధైర్యవాక్యం. యుద్ధరంగంలో స్వయంగా గుర్రం మీద కత్తి పట్టి దూసుకెళ్లిన దృశ్యం.

నా చెవుల్లో ప్రతిధ్వనించింది

“నేను నా ఝాన్సీని వదులుకోను...”

నా హృదయంలో ఆ మాటలు అగ్నిని రగిల్చాయి. ఆ రాత్రి ఇంట్లో, తలుపులు మూసుకొని ముందు నిలబడ్డాను.

“నిజానికి నేను నా సొంత ఝాన్సీని వదిలేస్తున్నానేమో... నా స్వప్నాలు, నా ఆత్మగౌరవం, నా ధైర్యం అన్నీ.” ఆ నిమిషం నాతో నేను వాగ్దానం చేసుకున్నాను.

“రేపటి నుంచి మార్పు. ఇక వెనుకడుగు లేదు.”

తరువాతి రోజు నుంచి అంతా మారిపోయింది.

నేను ఎదిరించిన తీరు బాస్‌లో, నా తోటి ఉద్యోగస్తులలో మార్పు తీసు కొచ్చింది.

అలా అని రాత్రికి రాత్రే అందరూ మంచిగా మారిపోయారు అనను. నన్ను తేలికగా తీసుకోవడం మానేశారు. అందరికీ సమానంగా పనులు ఇవ్వడం మొదలుపెట్టారు.

నేను బస్సులో అందరి ముందు కొట్టిన చెంప దెబ్బ తర్వాత అతను వేరే ఎవరితో అలా ప్రవర్తించకుండా చేసింది.

ఇలా ఒక వారం గడిచింది.

సాయంత్రం నేను తిరిగి మ్యూజియంకు వెళ్లాను.

కత్తి ముందు నిలబడి పలికాను–

“రాణి, మీరు నా రక్తంలో అగ్నిని మేల్కొలిపారు. మీరు రాజ్యాన్ని రక్షించుకున్నట్లే, నేను నా గౌరవాన్ని రక్షించుకుంటాను.”

గాజులో మెరిసిన ఉక్కు, నా కళ్లల్లో ప్రతిబింబమైంది. అది కత్తి కాదు. అది ఆమె కొత్త ఆత్మస్థైర్యం.

ఇప్పుడు అద్దంలో చూసుకున్న నాకు కొత్త వ్యక్తి కనిపిస్తుంది, ఆత్మస్థైర్యంతో జీవితం విసిరే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్న మణికా... ‘మణికర్ణిక’!




# తెలుగు మహిళా క్రికెట్ దిగ్గజాలకు అరుదైన గౌరవం!

భారత మహిళా క్రికెట్ చరిత్రలో ఓ అరుదైన ఘనతను ఇద్దరు తెలుగు మహిళా క్రికెట్ దిగ్గజాలు దక్కించుకొన్నారు. విశాఖ పట్నంలోని ఆంధ్రక్రికెట్ స్టేడియంలోని ఓ గేటుకు, ఓ స్టాండ్‌కు తమ పేర్లను లిఖింపచేసుకొని తమ తమ క్రికెట్ జీవితాలను పరిపూర్ణం చేసుకొన్నారు.

ముంబైలోని విఖ్యాత వాంఖడే క్రికెట్ స్టేడియంలో మాస్టర్ సచిన్ టెండుల్కర్ నిలువెత్తు విగ్రహం కనిపిస్తుంది. అంతేకాదు.. సునీల్ గవాస్కర్, దిలీప్ వెంగ్ సర్కార్, సచిన్ టెండుల్కర్ పేర్లతో ఏర్పాటు చేసిన స్టాండ్లు కనిపిస్తాయి. న్యూఢిల్లీ అరుణ్ జైట్లీ (ఫిరోజ్ షా కోట్లా) స్టేడియంలో సైతం బిషన్ సింగ్ బేడీ, మొహిందర్ అమర్‌నాథ్, విరాట్ కోహ్లీ, గౌతం గంభీర్, వీరేంద్ర సెహ్వాగ్, అశీష్ నెహ్రా లాంటి భారత, ఢిల్లీ క్రికెట్ దిగ్గజాల పేర్లతో ఏర్పాటు చేసిన స్టాండ్లు దర్శన మిస్తాయి. విశాఖపట్నంలోని ఆంధ్రక్రికెట్ స్టేడియం ముఖద్వారం వద్ద తెలుగు తేజం, భారత క్రికెట్ తొలి కెప్టెన్ కర్నల్ కఠారికనకయ్య (సీకే) నాయుడి విగ్రహం ఠీవిగా కనిపిస్తుంది. హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సైతం శివలాల్ యాదవ్, వీవీఎస్ లక్ష్మణ్, డాక్టర్ ఎమ్మీ శ్రీధర్‌ల పేర్లతో స్టాండ్లు, గేట్లు ఏర్పాటు చేశారు.

**తొలి మహిళా క్రికెటర్ అంజుమ్ చోప్రా...**

జాతీయ, అంతర్జాతీయ క్రికెట్ కు విశిష్టసేవలు అందించిన దిగ్గజ క్రికెటర్ల పేర్లతో స్టేడియాలు నిర్మించడం, స్టేడియం గ్యాలరీలలోని స్టాండ్‌లకు పేర్లు పెట్టడం ద్వారా గౌరవించుకోడం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నదే. అయితే నరేంద్ర మోదీ స్టేడియం, అరుణ్ జైట్లీ స్టేడియం, చిన్నస్వామి స్టేడియం, చిదంబరం స్టేడియం, బింద్రా స్టేడియం, హొల్కార్ స్టేడియం, భూపేన్ హజారికా స్టేడియం... ఇలా పురుష ప్రముఖుల పేర్లు మాత్రమే కనిపిస్తాయి. అయితే జనాభాలో సగం భాగంగా ఉన్న మహిళలు సైతం ప్రస్తుత మన పురుషాధిక్య సమాజంలో తమ ఉనికిని చాటుకోడం ఈ మధ్యకాలంలోనే ప్రారంభ మయ్యింది.

మనదేశంలో పురుషుల క్రికెట్ తో పోల్చిచూస్తే మహిళా క్రికెట్‌కు లభిస్తున్న ఆదరణ అంతంత మాత్రమే. పురుషులతో సమానంగా కాంట్రాక్టులు, మ్యాచ్ ఫీజులు, విదేశీపర్యటనల అవకాశాలు కల్పిస్తున్నా భారత మహిళా క్రికెట్ పరిస్థితి రెండడుగులు ముందుకు, నాలుగడుగులు వెనక్కు అన్నచందంగా తయారైంది. భారత క్రికెట్ నియంత్రణమండలి, దానికి అనుబంధంగా ఉన్న వివిధ రాష్ట్రాల క్రికెట్ సంఘాలు సైతం మహిళా క్రికెట్ ను భారీస్థాయిలో ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. మహిళా క్రికెట్ బాగు కోసం ప్రత్యేకంగా మహిళా ఐపీఎల్ ను ఏర్పాటు చేసి ఆర్థికంగా చేయూత నిస్తున్నాయి. భారత మహిళా క్రికెట్‌కు అసమాన సేవలు అందించిన దిగ్గజ మాజీ క్రికెటర్లను తమదైన శైలిలో సత్కరిస్తూ, గౌరవిస్తూ వస్తున్నాయి.

భారత మాజీ కెప్టెన్, ప్రస్తుత విఖ్యాత కామెంటేటర్ అంజుమ్ చోప్రా విశిష్ట సేవలను గుర్తించిన ఢిల్లీ క్రికెట్ సంఘం తన స్టేడియంలోని ఓ స్టాండుకు నామకరణం చేసి మరీ ఘనంగా సత్కరించింది. భారత మహిళా క్రికెట్ చరిత్రలో ఓ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలోని స్టాండ్‌కు తన పేరును లిఖించుకొన్న తొలి మహిళగా అంజుమ్ చోప్రా నిలిచింది.

**మిథాలీరాజ్, కల్పనలకూ అదే గౌరవం...**

భారత మాజీ కెప్టెన్, ఆల్ టైమ్ గ్రేట్ క్రికెటర్ మిథాలీరాజ్, తెలుగు మహిళ, భారత మాజీ వికెట్ కీపర్ రావి కల్పన సైతం తమ తమ పేర్లతో ఓ స్టాండు, గేట్‌ను ఏర్పాటు చేసుకోగలగడం ద్వారా చరిత్ర సృష్టించారు. 2025 ఐసీసీ మహిళా వన్డే ప్రపంచకప్ పోటీల వేదికల్లో ఒకటిగా ఉన్న విశాఖలోని ఆంధ్ర క్రికెట్ స్టేడియంలో భారత మాజీ కెప్టెన్ మిథాలీరాజ్ పేరుతో ఓ స్టాండ్‌ను, భారత మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ రావి కల్పన పేరుతో ఓ గేటును ఏర్పాటు చేసి ఐసీసీ అధ్యక్షుడు జే షాతో ఆవిష్కరింప చేశారు.

భారత కెప్టెన్‌గా, టాపార్డర్ బ్యాటర్‌గా పలు ప్రపంచ రికార్డులు నెలకొల్పిన మిథాలీరాజ్ తన జీవితాన్నే క్రికెట్‌కు అంకితం చేసింది. 23 సంవత్సరాల తన క్రికెట్ జీవితంలో క్రికెట్ మూడు ఫార్మాట్లలోనూ 10వేల 868 పరుగులు సాధించడం ద్వారా భారత మహిళా క్రికెట్‌కే అంతర్జాతీయ గుర్తింపు తీసుకు వచ్చింది. ఆంధ్ర క్రికెట్ నుంచి జాతీయ క్రికెట్‌లోకి దూసుకొచ్చిన రావి కల్పన 2015–2016 మధ్యకాలంలో ఏడు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. ఈ ఇద్దరు మహిళా దిగ్గజ క్రికెటర్లకు ప్రత్యేకంగా తయారు చేసిన వెండి క్రికెట్ బంతులను ఆంధ్ర క్రికెట్ సంఘం కానుకగా ఇచ్చి సత్కరించింది. అరుదైన తన ఆటతీరు, రికార్డులతో భారత మహిళా క్రికెటర్ల పేరుతో స్టేడియం స్టాండ్‌ను ఏర్పాటు చేయడం తమకు గర్వకారణమని ఆంధ్ర క్రికెట్ సంఘం అధ్యక్షుడు శివనాథ్, ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్ అన్నారు.

మహిళా క్రికెటర్ల పేర్లతో స్టాండ్లు, గేట్లు ఏర్పాటు చేసే ఈ సాంప్రదాయాన్ని దేశంలోని మిగిలిన క్రికెట్ సంఘాలు సైతం అనుసరించాలని, పురుషులతో సమానంగా మహిళా క్రికెట్ దిగ్గజాలను గౌరవించాలని కోరుకొందాం.



**కృష్ణారావు చొప్పరపు**
**సీనియర్ జర్నలిస్ట్, 84668 64969**


VASU GROUP
VASU GROUP OF COMPANIES
AN ISO 9001 : 2015 CERTIFIED PHARMA DISTRIBUTORS
★ VASU MEDICAL & GEN. STORE
★ VASU AGENCIES DRUGS PVT LTD
★ VASU PHARMA DRUGS PVT LTD
★ VENKATA SAI AGENCIES DRUGS PVT LTD
★ VASU VACCINES & SPECIALITY DRUGS HYD PVT LTD
★ VASU ORGANICS PVT LTD
★ V.S. ASSOCIATES
★ MEDCHEM INTERNATIONAL INDIA PVT LTD
(MFG. FACTORY IMPORT & EXPORTS)
సంఘ శతాబ్ది
శుభాకాంక్షలు
RSS@
100
VASU GROUP
MIDCHEM
VASU ORGANICS
Branches : Vijayawada & Vizag
★ KALA ASSOCIATES
★ VASU AGENCIES DRUGS PVT LTD
★ VASU VACCINES & SPECIALITY DRUGS HYD PVT LTD
"VASU'S PHARMA HOUSE", 3-6-516, Street No.6, HIMAYATNAGAR, HYDERABAD -500 029. T.S.
Ph : 040-66617278, 66627278
E-mail : vasugrouphyderabad@gmail.com, webste : www.vasugroup.co.in


RSS@100
అంధకారమయ గతంలో నుంచి అద్భుతమైన వర్తమానంలోకి
అజేయ భారతదేశాన్ని నడిపించిన,
అఖండ హైందవ సనాతన ధర్మాన్ని ఆసేతు హిమాచలం పటిష్ట పరిచిన
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా
హైందవ సోదరసోదరీమణులందరికీ
సంఘ శతాబ్ది శుభాకాంక్షలు!
ఇది శతాబ్ది శంఖారావం! పరమ వైభవం నిశ్చయం!!
విజయలక్ష్మి సుబ్బారావు
ఎమ్.ఆర్.ఎస్ రాజు
డి. నాగరాజు
ఆర్. చక్రధర్
పద్మప్రసాద్
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్
100 వసంతం
పి. అజయ్‌రెడ్డి
శేషారావు (VHP)
శివప్రసాద్
శీలం కృష్ణా రెడ్డి
ఎమ్.అశోక్
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ స్వయంసేవకులు & బీజేపీ నాయకులు - హైదరాబాద్

# సంఘ శతాబ్ది, జ్యేష్ఠ స్వయంసేవకులకు సన్మానం

**రాజమండ్రి :** ప్రస్తుతం మనం సంఘ అనుకూల వాతావరణంను దర్శించుచున్నామంటే ఆనాడు స్వయంసేవకులు చేసిన త్యాగాలు, సంఘం పట్ల వారికి గల నిబద్ధతే కారణం అని సంఘశతాబ్ది సందర్భంగా జ్యేష్ఠ స్వయంసేవకులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ కార్యకారిణి సభ్యులు ఒలేటి సత్యనారాయణ అన్నారు. అప్పటితరం కార్యకర్తలు ఇపుడు మన మధ్య లేరు. వారిని స్మరించుకుంటూ నేటి కార్యకర్తలను సన్మానించుకోవడం అంటే అప్పటి తరంవారిని సన్మానించడమేనని ఆయన అన్నారు.

అక్టోబర్ 21న రాజమండ్రిలోని జిఎస్ఎల్ వైద్యకళాశాలలో ఆర్ఎస్ఎస్ వివిధ క్షేత్ర సమన్వయం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విభాగ్‌లో





ఉన్న 11 మంది ముందుతరం స్వయంసేవకుల దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సహసంఘచాలక్ సుంకవల్లి రామకృష్ణారావు, విభాగ్ సంఘచాలక్ మంతెన రామచంద్రరాజు, విభాగ్ సహసంఘచాలక్ రిమ్మలపూడి సుబ్బరాజు, ప్రాంత ప్రచారక్ విజయాదిత్య పాల్గొన్నారు.

# పోస్టుమెన్‌లకు సన్మానం



**కరీంనగర్ :** దేశ సేవలో ప్రతి వృత్తి గౌరవింప దగినదని, పోస్టుమెన్ సేవలు సమాజానికి అతి సమీపంగా ఉండే సేవలని, జాగృతి వారపత్రికను సకాలంలో చేరవేయడంలో వారు చూపిస్తున్న కర్తవ్య నిష్ఠ ప్రశంసనీయమని జాగృతి మిత్రబృందం అభిప్రాయాన్ని తెలియజేసింది. జాగృతి ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా అక్టోబర్ 21 న కరీంనగర్ ప్రధాన తపాల కార్యాలయంలో పోస్టుమెన్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

గత రెండేళ్లుగా జాగృతి తపాలసిబ్బందికి సేవా గౌరవం కొన సాగుతోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ తిరుపతి, ఆఫీసు సిబ్బంది, విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్, జిల్లా ప్రచార ప్రముఖ్ గీకూరి శ్రీనివాస్,కార్యకర్తలు, స్వయంసేవకులు పాల్గొన్నారు.

**మదనపల్లి:** అక్టోబర్ 21వ తేదీన మదన పల్లి నగరంలో జాగృతి పత్రిక ఆధ్వర్యంలో 17మంది పోస్ట్‌మెన్‌లకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ (విశ్రాంత రైల్వే ఉద్యోగి), ప్రముఖ వైద్యులు అజ్మాతుల్లా ఖాన్, అన్నమయ్య జిల్లా కార్యవాహ పర్వతాల భానుప్రకాష్, విభాగ్ వ్యవస్థా ప్రముఖ్ జగన్మోహన్, స్వయంసేవకులు పాల్గొన్నారు.



# గో సంపదను కాపాడుకోవాలి





**భాగ్యనగర్ :** భారతీయ గోసంపద చాలా విశిష్టమైనదని, భావితరాల వారు వాటిని కాపాడుకొని, సేంద్రియ వ్యవసాయ విధానంతో భారత భూమిని సస్యశ్యామలం చేయాలని దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ శ్రీరాంభరత్ అన్నారు. గో సేవా సమితి, తెలంగాణ ఆధ్వర్యంలో అక్టోబర్ 26న భాగ్యనగర్, కెఎమ్ఐటి కాలేజీలో జరిగిన కార్యక్రమంలో వీరు ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. సమితి తరపున రాష్ట్ర స్థాయి గోవిజ్ఞాన పరీక్షలకు 35 జిల్లాల నుండి మొదటి లెవెల్‌లో 1255 స్థలాల నుండి 4,11,890 మంది, జిల్లాస్థాయిలో రెండవ లెవెల్ లో 757 స్థలాల నుండి 16,240 మంది, అక్టోబర్ 26న జరిగిన రాష్ట్ర స్థాయి చివరి లెవెల్ పరీక్ష లో 35జిల్లాలనుండి 1871మందిలో 44 మంది ఇంటర్వ్యూకు ఎంపిక అయ్యారు. ఇందులో నుండి ప్రథమ స్థానము ఒక లక్ష రూపాయల నగదు తాల్లపల్లి మణి తేజ, తొమ్మిదవ తరగతి( గ్రీన్ వుడ్ స్కూల్, హనుమకొండ), ద్వితీయ స్థానము 50 వేల నగదు ను అనుగొండ సాయి లిఖిత్ రెడ్డి (భాష్యం హైస్కూల్ అత్తాపూర్ హైదరాబాద్), తృతీయ స్థానము 25 వేల నగదును తనుగోర్ వెన్నెల ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థిని (ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ సూది మల్ల, కొత్తగూడెం జిల్లా ) నుండి గెలుచుకున్నారు.

ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కేంద్ర బొగ్గుగనుల శాఖ అమాత్యులు కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ముఖ్యఅతిథులుగా నేషనల్ హెల్త్ మిషన్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, మంజునాథ్, జాయింట్ డైరెక్టర్ పాఠశాల విద్యా శాఖ మదన్మోహన్, తెలంగాణ ప్రాంత సంఘచాలక్ సుందర్‌రెడ్డి, ప్రాంత ప్రచారక్ శ్రీధర్, గోసేవ కార్యకర్తలు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పద్మాకర్ దీక్షిత్ ఇక లేరు



**భాగ్యనగర్ :** గౌలిగూడ నగర సంఘ చాలక్‌గా చాలా సంవత్సరాలు బాధ్యత నిర్వహించిన పద్మాకర్ దీక్షిత్(90) అక్టోబర్ 22న దివంగతులయ్యారు. వీరు వైఎమ్ఐఎస్, శివాజీ స్మారకసమితి వంటి అనేక సామాజిక సంస్థలలో కీలకమైన బాధ్యతలు నిర్వహించి మార్గదర్శనం చేశారు. ప్రసిద్ధికి దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక విలువలతో జీవించారు. బాల్యంలోనే కన్యా పాఠశాలలో జరిగే శ్రీరామ్‌శాఖలో బాల స్వయంసేవక్‌గా సంఘంలో ప్రవేశించారు. వీరికి గురూజీ,దేవరస్, రజ్జూభయ్యా, సుదర్శన్, మోరోపంత్ పింగళే, యాదవరావు, ఠేంగ్డీ, శ్రీరామ్‌సాఠే, హల్దేకర్ వంటి పెద్దల మార్గదర్శనం లభించింది. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు.





**భాగ్యనగర్ :** ఉప్పల్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో అక్టోబర్ 25న కొత్తగా నిర్మించిన ఆటస్థలాన్ని, డిజిటల్ తరగతులను ప్రారంభించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత–సీఎస్ఆర్‌లో భాగంగా రిలీజ్ పాయింట్ అనే సంస్థ వీటిని అందించింది. ఈ సందర్భంగా శిశుమందిర్ సంయుక్త కార్యదర్శి ఎం.అంజి రెడ్డి రిలీజ్ పాయింట్ ప్రతినిధి అపర్ణనందిరాజును ఘనంగా సన్మానించారు.

# ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో గోష్ఠి



**భాగ్యనగర్ :**కుటుంబ వ్యవస్థ నిర్మాణం ఇంటి నుంచే రావాలని, బంధాలను భౌతిక సౌకర్యాల కంటే ప్రాధాన్యంగా భావించి, పెద్దలకు గౌరవం, కుటుంబ సభ్యుల మధ్య సమష్టితో పండుగలను జరుపుకోవడం వంటి అంశాలు మళ్లీ ఆచరణలోకి రావాలని, విద్యలో విలువల ఆధారిత బోధనను చేర్చడం ద్వారా యువతలో సంస్కార చైతన్యం పెంపొందించ వచ్చని పలువురు వక్తలు తెలిపారు. అక్టోబర్ 26న భాగ్యనగర్‌లో ప్రజ్ఞాభారతి మహిళా విభాగం ఆధ్వర్యంలో భారతీయ కుటుంబ వ్యవస్థ – దిశలు, దర్శనాలు అనే అంశంలో గోష్ఠి జరిగింది. ఇందులో ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి , ప్రజ్ఞాభారతి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, అఖిల భారతీయ ప్రజ్ఞా ప్రవాహ మహిళా ఆయామ్ సహసంయోజిక విజయభారతి గోష్ఠిలో పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

భక్తాగ్రేసరులు

# భక్త జనాబాయి



జనాబాయి మహారాష్ట్రలోని పర్భాని జిల్లా గంగఖేడ్‌లో (13వ శతాబ్దంలో) జన్మించారు. ఊహ తెలియక ముందు తల్లిని, ఏడేళ్ల వయసులో తండ్రిని పోగొట్టుకొన్న ఆమెను పండరీపురంలో నామ్‌దేవ్ కుటుంబం ఆదరించింది. ఆయనను ఆధ్యాత్మిక గురువుగా భావించి, విఠలుడిని హృదయంలో నిలుపుకొని మరాఠీలో వందలాది భక్తిగీతాలు రాశారు. ఆమె రాసిన అభంగాలు కేవలం ఆధ్యాత్మికమైనవే కాక, లింగ, కులవివక్ష పట్ల విమర్శలు ఉంటాయి. మహిళలకూ వ్యక్తిత్వం, స్వతంత్ర భావాలు కనిపిస్తాయి. భక్తి గేయాల ద్వారా సమానత్వాన్ని ప్రబోధించారు. కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే భగవంతుడి అనుగ్రహం పొందవచ్చంటూ నిజమైన భక్తిని వివరించారు. నిత్యవ్యవహారాలు చక్కపెడుతున్నా పాండురంగ స్మరణ మానేది కాదట. ఆ స్వామి ఆమె నివాసానికి వచ్చి అడిగి మరీ భోజనం చేశాడని ఐతిహ్యం.

## కథ | పావురం - కోడిపుంజు



అనగనగా ఒక అడవి. ఆ అడవిలోని ఒక చెట్టు మీద పావురం ఉండేది. దానికి సమీపంలోని పొదలలో కోడిపుంజు ఉండేది. వాటి మధ్య మంచి స్నేహం ఉండేది. అవి ప్రతి సాయంత్రం కలుసుకొని సరదాగా మాట్లాడుకునేవి.

ఒక రోజు చాలా ఆకలితో ఉన్న తోడేలు ఒకటి ఆ పొదల్లోకి వచ్చింది. తినడానికి అక్కడ ఏమైనా దొరుకుతుందేమోనని వెతకసాగింది. ఇంతలో దానికి కోడిపుంజు కనిపించింది.

"ఆహా! ఈ రోజుకి చక్కని బలిసిన కోడిపుంజు ఆహారంగా దొరికింది. దీన్ని ఎలాగైనా తినాలి" అనుకుంది.

మెల్లగా వెళ్లి ఆనందంతో కోడిపుంజును పట్టుకొని తన సంచిలో వేసుకొని పారిపోసాగింది. కోడి భయంతో సంచిలో నుంచి అరవసాగింది.

చెట్టుపైనున్న పావురం జరిగినదంతా చూసింది. ఎలాగైనా తన స్నేహితుడిని కాపాడాలని అనుకుంది. వెంటనే ఒక ఉపాయం ఆలోచించింది. తోడేలు కంటే ముందే ఎగిరివెళ్లి అది వెళ్లే దారిలో పడిపోయినట్టు నటించింది.

ఆ పావురాన్ని తోడేలు చూసింది. "ఆహా! ఏమి అదృష్టం నాది! ఒక కోడి, ఒక పావురం నాకు దొరికాయి. ఇవాళ మంచి విందు భోజనం చేస్తాను" అనుకుంది.

## పద్యం

ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కా మాటలాడి యన్యుల మనముల్
నొప్పింపక తా నొప్పక
తప్పించుక తిరుగువాడె ధన్యుడు సుమతీ

**భావం :** ఏ సమయంలో ఆ మాట సరిపోతుందో ఆలోచించి, ఇతరులను బాధ పెట్టకుండా తాను బాధ పడకుండా సమయోచితంగా వ్యవహరించేవాడే వివేకవంతుడు.

## శ్లోకం

యథాచిత్తం తథావాచి
యథా వాచి స్తథాక్రియా!
చిత్తేవాచి క్రియాయాంచ
సాధూనాం ఏకరూపతా!!

**భావం :** సాధుపురుషుల మనసును బట్టి మాట, మాటను బట్టి క్రియ ఉంటుంది. అంటే మనసు, మాట, చేసేపని ఏకరీతిగా ఉంటాయి.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఆరెంజ్ | విటమిన్ D / B12 |
| క్యారెట్ | విటమిన్ C |
| కూరగాయలు | విటమిన్ B1/B9 |
| చేపలు | విటమిన్ K |
| పప్పులు | విటమిన్ A |

జవాబులు : ఆరెంజ్–విటమిన్ C, క్యారెట్–విటమిన్ A, కూరగాయలు–విటమిన్ K, చేపలు–విటమిన్ D / B12, పప్పులు–విటమిన్ B1/B9.

నిర్వహణ : నయనశ్రీ

## శాస్త్రవేత్తలు



## రఘునాథ్ అనంత్ మషెల్కర్

ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త, పరిశోధకుడు, సాంకేతిక నిపుణుడు. ఈయన ప్రధానంగా పాలిమర్స్, ప్లాస్టిక్స్, స్మార్ట్ మెటీరియల్స్, ఇండస్ట్రియల్ రీసెర్చ్, సాంకేతిక నాణ్యత రంగాల్లో పరిశోధనలు చేశారు. CSIR అధ్యక్షుడిగా పని చేస్తూ, భారత సైన్స్ – టెక్నాలజీ పాలసీలను అభివృద్ధి చేశారు. ఆయన అనేక అంతర్జాతీయ అవార్డులు, ఫెలోషిప్‌లు పొందారు. పరిశ్రమలకు ఉపయోగకరమైన సాంకేతికతలు, కొత్త పదార్థాలు, Intellectual Property Rights (IPR)లో ఆయన కృషి భారతీయ పరిశోధన ప్రతిష్టను పెంచింది.



చేతిలో ఉన్న సంచిని కిందపెట్టి పావురాన్ని చేతిలోకి తీసుకుంది. ఇదే అదును అనుకొన్న కోడి వెంటనే సంచిలో నుండి బయటికి వచ్చి, ఆ సంచిలో ఒకరాయిని పెట్టి పారిపోయింది.

ఈలోగా చేతిలోంచి పావురం తుర్రుమని ఎగిరిపోయింది!

"ఓసి! దొంగ పావురమా! ఎంత మోసం చేశావే!" అనుకుంటూ సంచిని భుజాన వేసుకుని ఇంటికి చేరింది. ఈ రోజుకు కోడి తోనే సరిపెట్టుకొందామని సంచిని తెరిచింది. అంతే! దాని గుండె గుభేలుమంది! కోడికి బదులుగా రాయి కనిపించింది.

ఎంతో ఆశగా తిందామని తెచ్చుకున్న కోడి పారిపోవడంతో ఏడుస్తూ కూర్చుండిపోయింది.

కోడి, పావురం ఒక చోట చేరి తోడేలు తెలివి తక్కువతనానికి నవ్వుకున్నాయి. ★

## జనరల్ నాలెడ్జ్

1. ఏ పండులో విటమిన్ సి అత్యధికంగా లభిస్తుంది?
2. ఈఫిల్ టవర్ ఏ నగరంలో ఉంది?
3. వన్యప్రాణుల దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?

**సమాధానాలు :** 1. కమలపండు (Orange), 2. ప్యారిస్ (ఫ్రాన్స్), 3. మార్చి 3.

## మెదడుకు మేత

మొదట చప్పన,
నడుమ పుల్లన,
కొస కమ్మన.. ఏమిటది?

**జవాబు :** పాలు, పెరుగు, నెయ్యి

## మంచిమాట

**పుస్తకాల్లో ఉన్న జ్ఞానం, ఇతరుల దగ్గర దాచిన డబ్బు రెండూ సమయానికి పనికిరావు.**




# వారఫలాలు

03-09 నవంబర్ 2025




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఆశయాలు కొన్ని నెరవేరతాయి. ఆస్తుల వ్యవహారాలలో సమస్యలు తీరి ఊరట లభిస్తుంది. కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి. తరచూ ప్రయాణాలు సంభవం. వ్యాపారులు లాభాల బాటలో పయనిస్తారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు రావచ్చు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 3,4 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువులతో వివాదాలు. శివాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. శత్రువులను సైతం ఆదరిస్తారు. యుక్తితో కొన్ని వివాదాలు పరిష్కరించుకుంటారు. విద్యార్థులు విదేశీ విద్యావకాశాలు సాధిస్తారు. వ్యాపారులు నూతన పెట్టుబడులను అందుకుంటారు. ఉద్యోగస్తులకు ప్రశంసలు అందుతాయి. రాజకీయవేత్తలు, సాంకేతిక నిపుణులు, కళాకారులకు ముఖ్య సమాచారం అందుతుంది. 8,9 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆంజనేయ దండకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. చిన్ననాటి స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సభలు, సమావేశాలకు హాజరవుతారు. దేవాలయ దర్శనాలు. ఇంటి నిర్మాణాల్లో జాప్యం తొలగుతుంది. వ్యాపారులకు ఆశించిన లాభాలు ఉద్యోగులకు విధి నిర్వహణ ప్రశాంతంగా సాగుతుంది. పారిశ్రామివేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు విస్తృత అవకాశాలు. 4,5 తేదీల్లో దుబారా ఖర్చులు. ఆరోగ్యసమస్యలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఇంటి నిర్మాణాలు కొలిక్కి వస్తాయి. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. కాంట్రాక్టర్లకు శుభ దాయకంగా ఉంటుంది. ఆకస్మిక ధనలాభాలు కలు గుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులు లాభాలదిశగా అడుగులేస్తారు. ఉద్యోగస్తులకు అనుకూల సమాచారం రాగలదు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు ఒత్తిడులు తొలగుతాయి. 7,8 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ప్రముఖ వ్యక్తులు పరిచయమవుతారు. మీ ఆలోచనలకు కార్యరూపం ఇస్తారు. ఇంటిలో శుభకార్యాల సందడి నెలకొంటుంది. వ్యాపారులు అనుకున్న విధంగా విస్తరణ పూర్తి చేస్తారు. ఉద్యోగస్తులకు మరింత అనుకూల కాలం. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులు లక్ష్యాలు సాధిస్తారు. 7,8 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. దూర ప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

గృహ నిర్మాణయత్నాలు సాను కూలం. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. విధుల్లో అవరోధాలు తొలగుతాయి. వ్యాపారులకు నూతన పెట్టుబడులు సమకూరతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు విశేష గుర్తింపు లభిస్తుంది. 6,7 తేదీల్లో వ్యయప్రయాసలు. ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో తగాదాలు. వేంకటేశ్వరస్వామిని పూజించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

పలుకుబడి పెరుగుతుంది. నూతన పరిచయాలు ఏర్పడతాయి. రావలసిన సొమ్ము సకాలంలో అందుతుంది. వ్యాపారులకు అనుకున్న లాభాలు తథ్యం. ఉద్యోగవర్గాలు నూతనోత్సాహంతో విధులు నిర్వర్తిస్తారు. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, కళాకారులకు అంచనాలు నిజమవుతాయి. 4,5 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. బంధు విరోధాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

కొత్త పరిచయాలు సంతోషం కలిగిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు. నిరుద్యోగులకు శుభవర్తమానాలు. అప్పులు కూడా తీరే సమయం. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులు విశేష గుర్తింపు. కొన్ని సమస్యలు తీరి ఉపశమనం పొందుతారు. వ్యాపారులకు లాభాలు అందుతాయి. పెట్టుబడులు లోటురాదు. 3,4 తేదీల్లో దూర ప్రయాణాలు. శివాలయంలో అభిషేకం చేయించుకుంటే మంచిది.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

అరుదైన ఆహ్వానాలు రాగలవు. శుభకార్యాలకు హాజరవుతారు. విద్యార్థులకు ఆశించిన అవకాశాలు తథ్యం. ఉద్యోగులు అనుకున్న హోదాలు దక్కించుకుంటారు. వ్యాపారులు స్వశక్తితో లాభాలబాటలో నడుస్తారు. రాజకీయవేత్తలు, రచయితలు, కళాకారులకు పట్టింది బంగారమే. 6,7 తేదీల్లో దూర ప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్య సమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఇంటి నిర్మాణయత్నాలలో కదలికలు. కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. ప్రత్యర్థులను సైతం ఆకట్టు కుంటారు. విద్యార్థులకు అనుకూల సమయం. వ్యాపారాలు ఉత్సాహంగా సాగి లాభాలు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు. 7,8 తేదీల్లో అనారోగ్యం. బంధువులతో వివాదాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ముఖ్య కార్యక్రమాలలో కొద్దిపాటి అవరోధాలు. వాహన, కుటుంబసౌఖ్యం. నిరుద్యోగులు నిరాశ చెందుతారు. రావలసిన సొమ్ము సకాలంలో అందక ఇక్కట్లు తప్పవు. ఉద్యోగులకు స్థానచలనం. వ్యాపారులకు సామాన్య లాభాలు దక్కుతాయి. కళాకారులు, పరిశోధకులు, క్రీడాకారులకు పురస్కారాలు అందుతాయి. 8,9 తేదీల్లో ఆకస్మిక ధనలాభం, యత్న కార్యసిద్ధి. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

దూరప్రాంతాల నుంచి శుభవర్తమానాలు. కొత్త కాంట్రాక్టులు పొందుతారు. దేవాలయాలు సందర్శిస్తారు. రావలసిన సొమ్ము అందుతుంది. వాహనాలు, గృహం కొనుగోలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నత హోదాలు తథ్యం. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 6,7 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. కుటుంబంలో చికాకులు. లక్ష్మీనృసింహస్తోత్రాలు పఠించండి.

# పదరసం-536

## ఆధారాలు

**అడ్డం**

1. ఆలయం (3)
3. తోడేలు... (2)
4. జాప్యం, జాగు (3)
6. శూన్యం, సున్న (2)
7. రామపత్ని (2)
8. ఇది డబ్బుకు దాసోహమట (2)
9. ప్రజలు (2)
10. బొడ్డు, కుక్షి (2)
12. అర్ధభాగం (2)
13. యంత్రం (2)
14. నిత్యసంతోషి (4)
16. వరాలు ఇచ్చేవాడు (4)
17. ఇంద్రుడి ఉద్యానవనం (3)
21. రాయలవారి రాజధాని (2)
22. చేదు శాకం (3)
23. శాశ్వతమైన (2)
25. ప్రమాదం, ముప్పు (3)
26. సమీపం, దగ్గర (2)
27. నువ్వులు (3)
28. పనసలో సత్తా (2)

**నిలువు**

1. గోదావరి జిల్లాల్లో సుందర ప్రాంతం (4)
2. ప్రయోజనం (2)
3. ఒక రాశి, తేలు (3)
4. అగ్నికి ఇది తోడైనట్లు...(2)
5. తేరు, రథం (3)
6. ప్రాచీనం (2)
8. పిసినారి (2)
9. విశ్వం, లోకం (2)
10. కలహభోజనుడని ప్రతీతి (4)
11. రాబడి (3)
12. భవనం, ఇల్లు (3)
13. అడ్డం 13ను తిరగేస్తే లక్ష్మి (2)
15. ఆలాపన, పాడడం (2)
16. దశావతారాల్లో మూడవది (3)
18. వజ్రాయుధ చేతకు వెన్నెముక దాత (3)
19. పదకొండవ తిథి (4)
20. ముందుచూపు కలవాడు (4)
24. గొడవ, అల్లరి (3)
25. భార్య, అర్ధాంగి (20)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | | ■ | 4 | | 5 |
| | ■ | | ■ | | ■ | 6 | | ■ | |
| 7 | | ■ | 8 | | ■ | | ■ | 9 | |
| | ■ | 10 | | ■ | 11 | ■ | 12 | | ■ |
| ■ | 13 | | ■ | 14 | | | | ■ | 15 |
| 16 | | | | ■ | | ■ | 17 | 18 | |
| | ■ | | ■ | 19 | ■ | 20 | ■ | | ■ |
| 21 | | ■ | ■ | 22 | | | ■ | 23 | 24 |
| ■ | ■ | 25 | | | ■ | 26 | | ■ | |
| 27 | | | ■ | | ■ | | ■ | 28 | |

## పదరసం - 535 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 వా | 2 ర | ణా | 3 సి | ■ | 4 పా | వు | 5 రం | ■ | 6 క |
| 7 న | క్క | ■ | 8 రి | 9 పు | లు | ■ | 10 పం | 11 ది | రి |
| ■ | 12 సి | 13 గ | ■ | డ | ■ | 14 బ | ■ | గు | ■ |
| 15 ధ్వ | ■ | 16 ద | 17 శ | మి | ■ | 18 స | 19 రో | వ | 20 రం |
| 21 జం | 22 కు | ■ | ల | ■ | 23 ఆ | ■ | హం | ■ | గు |
| ■ | దు | ■ | 24 భం | డ | నం | ■ | ■ | 25 త | ల |
| 26 అ | వ | 27 ధి | ■ | ■ | దం | ■ | 28 మొ | ■ | క |
| ధి | ■ | ని | ■ | 29 చు | ■ | 30 వె | న్న | ■ | ల |
| 31 కం | 32 చె | ■ | 33 అ | క్క | 34 ర | ■ | ■ | 35 దూ | ■ |
| ■ | 36 వి | ద్య | ■ | ■ | ప్ప | ■ | 37 క | త | లు |

కన్నడ కస్తూరి రశ్మిక మందణ్ణకు అక్కడకంటే తెలుగు సినిమా రంగంలోనే మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత జాతీయ స్థాయిలోనూ మంచి పేరు ప్రఖ్యాతులను సొంతం చేసుకుంటోంది. నటిగా తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న రశ్మిక ఇంతవరకూ వివిధ భాషల్లో కేవలం పాతిక చిత్రాలలో నటించింది. ఆమె నటించిన తాజా చిత్రం 'థామా' దీపావళి కానుకగా అక్టోబర్ 21న విడుదలైంది. మరో సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 6న రాబోతోంది.



# భయపెట్టబోయి భంగపడ్డ 'థామా'!

దీపావళికి వచ్చిన 'థామా' మూవీ గురించి చెప్పుకోవాలంటే... రశ్మిక మందణ్ణకు ఇది హిందీలో ఆరవ చిత్రం. మూడేళ్ల క్రితం 'గుడ్ బై' చిత్రంతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. అమితాబ్ లాంటి నటుడికి కూతురుగా అందులో కాస్తంత క్లిష్టమైన పాత్రనే చేసింది. ఆ తర్వాత నటించిన 'మిషన్ మజ్ను' యావరేజ్ అనిపించుకున్నా... అదే యేడాది విడుదలైన 'యానిమల్' హిందీలో రశ్మిక మందణ్ణకు గ్రాండ్ విక్టరీని అందించింది. ఆ తర్వాత సంవత్సరమే 'పుష్ప-2'తో జాతీయ స్థాయిలో మరోసారి ఘన విజయాన్ని నమోదు చేసుకుంది. అయితే ఈ రెండు సినిమాల కంటే కూడా నటిగా ఆమెకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టింది ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఛావా' చిత్రంతో. ఆ సినిమా మొన్నటి వరకూ ఈ యేడాది హయ్యెస్ట్ గ్రాసర్ మూవీగా నిలిచింది. అందులో శంభాజీ మహరాజ్ భార్యగా చక్కని నటన ప్రదర్శించింది ఆ తర్వాత ఆమె నటించిన 'కుబేర' సినిమా సైతం పాన్ ఇండియా మూవీగా విడుదలైంది కానీ పెద్దంత పేరు తెచ్చిపెట్టలేదు. ఆ తర్వాత వచ్చిన సల్మాన్ ఖాన్ 'సికందర్' మూవీదీ అదే పరిస్థితి.

దీపావళికి వచ్చిన 'థామా' సినిమా రశ్మికను ఓ కొత్త పంథాలోకి తీసుకెళ్లింది. ఆమె నటించిన తొలి హారర్ ఎంటం టైనర్ ఇది. అయితే చిత్ర నిర్మాణ సంస్థ మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ గత చిత్రాలతో పోల్చితే... 'థామా' ఆ స్థాయిలో లేదనే చెప్పాలి. ఆయుష్మాన్ ఖురానా హీరోగా, నవాజుద్దీన్ సిద్ధికీ విలన్‌గా నటించిన ఈ సినిమా రశ్మిక మందణ్ణ కారణంగానే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

'థామా' కథ విషయానికివస్తే... అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) టీవీ ఛానెల్ రిపోర్టర్. ఏదో ఒక సంచలనం సృష్టించి వ్యూవర్స్ అటెన్షన్‌ను తన వైపు తిప్పుకోవాలని ఆరాట పడుతుంటాడు. ఓసారి దట్టమైన అడవిలోకి షూట్ కోసం స్నేహితులతో వెళ్లి, అక్కడ ఎలుగుబంటి దాడికి గురవుతాడు. అతన్ని బేతాళురాలైన తడకా (రశ్మిక మందణ్ణ) కాపాడుతుంది.

మానవాతీత శక్తులు కలిగిన బేతాళులకు యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధికి) అధిపతి. అయితే మనుషుల రక్తం తాగకూడదనే నిబంధనను ఉల్లంఘించడంతో వందేళ్ల పాటు అతన్ని ఖైదీ చేస్తారు. తమలోని ఒకరు మనిషి రక్తం తాగితే... అతనికి విమోచన జరిగి, ఆ వ్యక్తి ఖైదీ కావాల్సి ఉంటుంది. అలోక్ మీద ప్రేమ పెంచుకున్న తడకా... అతని కోరిక మేరకు అడవిని వదిలి, నగరంలోకి అడుగు పెడుతుంది. బేతాళురాలైన తడకా... నగర జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంది? ఆమె కారణంగా బేతాళుడిగా మారిన అలోక్... ఆ జాతికి ఎలా అధిపతి అయ్యాడు? ఈ క్రమంలో 'భేడియా'కు అతనికి మధ్య పోరాటం ఎందుకు జరిగింది? అనేది మిగతా కథ.

భేతాళుల ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లడం కోసం దర్శకుడు ఆదిత్య చేసిన ప్రయత్నం పెద్దంత సఫలం కాలేదు. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకూ ఎలాంటి ఉత్సుకతను కలిగించలేదు. రెండున్నర గంటల నిడివి ఉన్న ఈ మూవీలో ఎక్కడా చెప్పుకోదగ్గ సన్నివేశాలు. తడకాను తన ఇంటికి అలోక్ తీసుకొచ్చిన సందర్భంలో అతని తల్లిదండ్రులకు సంబంధించిన సన్నివేశాలు కాస్తంత వినోదభరితంగా ఉన్నాయి. ఆయుష్మాన్ ఖురానా నటన ఏమంత గొప్పగా లేదు. రశ్మిక మందణ్ణ ను సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకూ ఓ గ్లామర్ పీస్ గానే డైరెక్టర్ చూపించాడు. ఆమెతో చేయించిన యాక్షన్ సీన్స్ కొంతమేరకు ఫర్వాలేదు. హీరో తల్లిదండ్రుల పాత్రలు పోషించిన పరేశ్ రావెల్, గీతా అగర్వాల్ పాత్రలే ప్రేక్షకులకు కాస్తంత రిలీఫ్ ఇచ్చాయి. బేతాళుల అధినేతగా నటించిన నవాజుద్దీన్ సిద్ధిఖీ నటన కృతకంగా ఉండి చికాకు తెప్పిస్తుంది. సినిమా చూస్తున్న ప్రేక్షకులలో కాస్తంత కదలిక వరుణ్ ధావన్ తెర మీద కనిపించే రెండు మూడు సీన్స్‌లో కలుగుతుంది. సత్యరాజ్ ఇందులో గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. బలమైన కథలేకుండా... ఐటమ్ సాంగ్స్ తోనూ, కాస్తంత సెంటిమెంట్ తోనూ ప్రేక్షకులను రంజింప చేయగలనని అనుకున్న దర్శకుడు ఆదిత్య ఆశలు నీరుగారిపోయాయనే చెప్పాలి.

ఈ యేడాదిలో వస్తున్న రశ్మిక మందణ్ణ మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. ఇది కూడా పాన్ ఇండియా స్థాయిలోనే విడుదల కాబోతోంది. ప్రేమలోని భావోద్వేగాల నేపథ్యంలో నటుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించిన ఈ సినిమా నవంబర్ 7న విడుదల కాబోతోంది. ఈ చిత్రంతో రశ్మిక మందణ్ణ నటిగా మళ్లీ మంచి మార్కులు పొందుతుందని అంటున్నారు. అందులో వాస్తవం ఎంత అనేది వేచి చూడాలి.

**– అరుణ,** సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.300/-




వెల : ₹.100/-




వెల : ₹.400/-




వెల : ₹.300/-




వెల : ₹.60/-




వెల : ₹.250/-




వెల : ₹.50/-




వెల : ₹.200/-




వెల : ₹.275/-




వెల : ₹.100/-




వెల : ₹.499/-




వెల:₹.499/-




వెల :₹.450/-




వెల : ₹.999/-




వెల : ₹.125/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

**సాహిత్య నికేతన్ :** కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

**సాహిత్య నికేతన్ :** వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 03




# జాగృతి TV

## చేరండి

**మిమ్మల్ని ఆలోచింపజేసే ఇంటర్వ్యూలు,**
**ఆసక్తిని రేకెత్తించే సామాజిక, సాంస్కృతిక అంశాలను**
**జాగృతి ఇప్పుడు యూట్యూబ్ ద్వారా అందిస్తోంది.**
**జాతీయ దృష్టికోణంతో వివిధ అంశాలపై**
**మంచి ఆలోచనలు మన ముందుంచుతోంది.**
**రండి, జాగృతి యూట్యూబ్ ఛానల్‌ను చూడండి, సబ్‌స్క్రైబ్ చేయండి, మీ అభిప్రాయాలు అందరితో పంచుకోండి.**

**www.youtube.com/@Jagrititv**

చెప్పండి | మెచ్చండి | పంచండి

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01